www.vaaradhionline.com

ఎవరు దొంగ?

ఇతరనాటికలు

ఆచార్య ఆత్రేయ

www.vaaradhionline.com

నవోదయ విశాలాంధ్ర
నవోదయ విశాలాంధ్ర
విజయవాడ-2

www.vaaradhionline.com

ఇందులో
నాటికలు:

ఎవరు దొంగ:

అంతార్పణ

ప్రాస్తవం

www.vaanidigitalonline.com

[తెర ఎత్తకుండానే నాటకం మొదలవుతుంది. మొట్ట మొదట నాటకం మొదలుపెడుతున్నారని ప్రేక్షకులకు తెలియడానికి — మైక్‌లో ఫలానావారు — ఫలానావారు రచించిన "ఎవరు దొంగ" అన్న ఏకాంకిక ప్రదర్శిస్తారు అని ప్రకటన చేయబడుతుంది. తరువాత బెల్ అయిన వెంటనే పోలీసు విజిల్స్ నాలుగైదు వరుసగా గోలగా ఊదబడతాయి. నలుగురైదుగురు బూట్లకాళ్ళతో పరుగెత్తుతూవున్న ధ్వని. ధ్వని రానురాను దగ్గరవుతుంది. కాస్సేపటిలో ఒకడు తెరముందునుంచి వాయువేగంతో పరుగెత్తుకొచ్చి స్టేజి దిగి ప్రేక్షకుల్లోకివెళ్ళి కూచుంటాడు. ఆ తరువాత ఒకతను పరుగెత్తుకొచ్చి ఆగి అటు ఇటు చూచి, స్టేజి దిగి, ప్రేక్షకుల దగ్గరకొచ్చి ప్రేక్షకుల నంతా కలియ చూచి, ముందువరసలో వున్న వాళ్ళను చూచి —]

అతడు: అరె. ఇలా ఒకతను పరుగెత్తుకొచ్చాడు. చూచారండి మీరు? ఇప్పుడే వచ్చాడు. అరె! ఇంతలో ఎలా వెళ్ళాడు? దొంగవెధవ. మీరెవరూ చూడలేదాండి? వాడు దొంగండీ. మనమంతా ఇక్కడున్నామని తెలిసి ఎలా వచ్చాడో వచ్చాడు హోట్లల్లోకి. మెల్లగా అటు ఇటు చూచి స్టోర్సు తాళం పగలగొట్టి. లోపల దూరాడు సార్. రాస్కెల్. నేను కనబడేటప్పటికల్లా పరారయ్యాడు. కాస్త చూడండయ్యా, చూడండి.

[ప్రేక్షకులలోంచి ఒక కుర్రాడు లేచి]

కుర్రాడు: అరె! హోట్లల్లో దొంగ. దూరాడా? ఏం పట్టు కెళ్ళాడో! ఇప్పుడే ఇలా ఎవరో పరుగెత్తుకొచ్చా రోయ్.

2వ వాడు : (తమిళంలో) ఆమా ఆమా. నాను పాతేక్. ఇప్పిదా వందాన్.

3వ వాడు : (ఇంగ్లీషులో) జస్టు ఐ సా యె ఫెలో రన్నింగ్ దిస్ వే.

4వ వాడు : ఏరా, ప్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్ కాదుగదా కొంపదీసి!

1వ వాడు : అయితే వార్డన్‌తో చెప్పావా?

అతను : వార్డన్ ఎక్కడ?

1వ వాడు : చూడు, బ్రదర్, చూడు. ఆ మేకప్‌రూంలో వుంటాడేమో, పద. పద.

[ఒకటవవాడు, అతడు స్టేజీమీదకు పరుగెత్తుతారు. ఇంతలో వార్డన్ వస్తూ]

వార్డ : ఐ సే, ఏమిటీ గోల? నాటకం జరగనీకుండా. వాట్ ఈజ్ రాంగ్ విత్ యు!

అతను: హాస్టల్ స్టోర్సులో దొంగ పడ్డాడండి.

వార్డ : దొంగ!

1వ వాడు : అవునటండి.

వార్డ : తాళం పగలగొట్టాడా?

అతను: అవునండీ!

వార్డ : మనిషిని చూశావా?

అతను: ఎవడో బెగ్గర్ వెధవండి. రేగ్స్ (చింకి పాతలు) లో ఉన్నాడు.

వార్డ : వాచ్‌మన్ అంతా ఏం చేస్తున్నారోయ్?

1వ వాడు : ఇక్కడ నాటకం చూడ్డాని కొచ్చేశారండి.

వార్డ: నాన్‌సెన్స్. ఆ వెధవలకూ వైజ్ఞానిక వారోత్సవాలు కావలసి వచ్చినాయ్? కమాన్ కమాన్. వెళ్ళి అక్కడ ఏం జరిగిందో చూద్దాం రండి. (పోబోతూ, వెనక్కు తిరిగి) మహాశయులారా! యీ అవాంతరం కలిగినందుకు విచారిస్తున్నాం. తొందరలో ఇంజనీరింగు కాలేజీవారి నాటకం మొదలెడతాం. మీరు కాస్త ప్రశాంతంగా వుండాలి. ఇప్పుడే వస్తా. (అని పోబోతుండగా ఎదురుగా పోలీస్ సబిన స్పెక్టర్, కానిస్టేబుల్ వస్తారు.)

వార్డ: పోలీస్!!!

సబినస్పెక్టర్: గుడ్ మార్నింగ్ సార్.

వార్డ: గుడ్‌మార్నింగ్. ఏం కావాలండీ?

స. ఇ: ఏం లేదండి, ఈ హోట్సల్ వార్డన్‌గా వెవరండీ?

వార్డ: నేనే, ఎందుకండీ? దొంగ దొరికాడా?

స. ఇ: దొంగ?

వార్డ: ఆఁ దొంగండి. హోట్సల్ స్టోర్సులో తాళం పగలగొట్టి దూరాడు. మనిషి కనపడేటప్పటికల్లా పత్తా లేకుండా పోయాడు.

[ఇంతలో లోపల నుంచి ఒక కుర్రాడు పరుగెత్తుకొస్తూ]

కుర్ర: సార్! సార్!

వార్డ: ఏం?

కుర్ర: మనం నాటకానికి తెచ్చిన డ్రెస్సుల మూటంతా కన పడ్డం లేదండీ.

వార్డ్: వెదకండోయ్? ఎక్కడో వుంటుంది. అన్నీ ఇప్పుడే వస్తాయి మీకు.

కుర్ర: వెదికామండి! ఎక్కడాలేదు. ఇప్పుడే తెచ్చి ఆబైట డ్రెసింగ్ రూమ్‌లో పెట్టాం; ఓ మినిట్ తరువాత చూస్తేలేదు సాక్!

వార్డ్: చూచారాండి; ఇదీ ఆదొంగే కొట్టేసుంటాడు; సందేహం లేదు.

స. ఇ: దొంగ ఎలా పారిపోయాడో ఎవరన్నా చూచారా?

అతను: ఇప్పుడే ఇలా వెళ్లాడండీ. నేను వాణ్ణి తరుముకొచ్చాను, ఇలా ఆడియన్స్‌లో దూరి వెళ్ళాడు.

స. ఇ: అరె! ఎలావుంటాడో గుర్తుందామీకు?

అతను: కాస్త మూరంనుంచి టార్చివేసి చూశానండి; మనిషి ముఖం కనబడలా! ఒక ముష్టివాడిలా ఉంటాడు. చిరిగిన చొక్కా, చింపిరితల, అయిదడుగుల రెండంగుళాలు లేక మూడంగుళాలు ఉంటాడు.

స. ఇ: లావుగా వుంటాడా, బక్కగా వుంటాడా?

అతను: మీడియం (మధ్యస్థం) గా వుంటాడండి.

స. ఇ: (కానిస్టేబిల్‌తో) ఏయ్! ఈ గుంపులో ఎక్కడన్నా ఉన్నాడేమో వెతుకు.

[కానిస్టేబుల్ స్టేజి దిగి ఆడియన్స్‌లోనుంచి మెల్లగా వెతుకుంటాడు]

స. ఇ: వాడు వెతికి పట్టుకొస్తాడులెండి; మీరు కాస్త దయచేసి స్టేషన్‌దాకా రావాలి.

వార్డ్: దొంగ దొరకందే!

స. ఇ: దొంగ వాడే దొరుకుతాడులెండి.

వార్డ్ : రేపు మార్నింగు రాగూడదూ? నా కీపంక్షనుంది.

స. ఇ: లేదండీ! వెంటనే రావాలి.

వార్డ్ : కాస్తకూచోండి వెళ్దాం? ఇప్పుడు ఇంజనీరింగ్ కాలేజీ వాళ్ళ నాటకం వుంది, చూచి పోదాం. లాస్ట్ యియర్ (నిరుడు) ఫస్టుప్రయిజ్ వచ్చింది వాళ్ళకే. ఈ సారి కూడా మంచి నాటకమే ఆడతారు; చూచి వెళ్దాం; ఏమంటారు?

స. ఇ : నో. ఎక్స్‌క్యూజ్‌మి ప్లీజ్. క్షమించండి. మాకు నాటకాలు చూచే తీరిక లేదు.

వార్డ్ : పోనీ రేపు మార్నింగువచ్చి రిపోర్టు యివ్వకూడదండీ?

స. ఇ: రిపోర్టు యిదివరకే యిచ్చేశారు. ఇక మీరివ్వాలిసింది సంజాయిషీనే!

వార్డ్ : ఏమిటీ?

స. ఇ: యు ఆర్ అండర్ అరెస్టు. (మిమ్మల్ని అరెస్టు చేశాం)

వార్డ్ : అరెస్టు మైసెల్ఫ్! వాట్? (నన్నా ఏమిటి!)

స. ఇ: యు ఆర్ అండర్ అరెస్టు.

వార్డ్ : ఓ.....

స. ఇ: రాండిసార్, రాండి!

[ఇంతలో ఒక కానిస్టేబిల్ గబగబా వస్తాడు. సబ్‌ఇన్‌స్పెక్టరుకి శాల్యూట్ కొట్టి.....]

కాని : సార్!

స. ఇ: ఏం రా?

కాని : బాపూజీ రైస్‌మిల్లుదాకా వెళ్ళిరావాలి సార్ !

స. ఇ: ఎందుకూ ?

కాని : పెద్ద గొడవ జరుగుతూందండి అక్కడ !

స. ఇ: ఏమిటా గొడవ ? బందిపోటా ?

కాని : కాదండి !

స. ఇ. కమ్యూనిస్టుల శాబాజేజా ?

కాని : కాదండి !

స. ఇ: మరేమిటి నీ తలకాయ !

కాని : వచ్చి చూడండి సార్ ?

స. ఇ: చెప్పవోయ్, ఏం పరవాలేదు.

కాని : నే సలా మిల్లుదగ్గర నిలబడున్నాను సార్ ! లైట్లున్న ట్టని పించింది. ఏమిటిరా అర్ధరాత్రిలో లైట్లేమిటని కాస్త చెవిపెట్టి విన్నాను సార్ ! ఎవరో యిద్దరు మాట్లాడు తున్నారు. ఒకతను "మూటకు అరపడి రాళ్ళు కలిపితే మీ కెంత లాభం వస్తుందయ్యా ? నువ్వు సుమారు 60 లక్షల మూటలు సప్లయి చేస్తు న్నావు. అరవై లక్షల అర్ధరూపాయలు – 30 లక్ష లొస్తుంటే మాకు పదివేలివ్వడాని కేడుస్తావూ ? సరే నీ యిష్టం" అంటున్నాడండి. ఇంకో అతను "మన సంబంధం యీ రోజుతో తీరేదాండి. ఇంకా వుందిగా! ప్రస్తుతం యీ అయిదూ తీసుకోండి మీ ముందున్న ఆఫీసరుగారుకూడా ఇంతే పుచ్చుకొనేవారు" అంటున్నా డండి. ఏమిటో గొడవ !

స. ఇ: ఊఁ. గొడవ ఏముంది! కరప్షన్ (అవినీతి) ఈలాంటి మనుషులుంటే దేశంలో తిండి ఎందుకుంటుంది? తిండి లేకుండా చస్తారంటే ఎందుకు చావరు? ఛీ...ఛీ... ఆల్‌రైట్, రాండి సార్, రాండి.

వార్డ : జస్టు ఎ మినిట్ ప్లీజ్. మహాశయులారా! ఈ నాటక కార్యక్రమం యథాప్రకారంగా సాగుతుంది. ఇంజనీరింగు కాలేజీవారు నాటకం ఆడతారు; సెలవు. (స్లైడ్ కర్టన్సులోకి చూచి) కమాన్ కమాన్, ఆరంభించండి. తెరెత్తండి, తెరెత్తండి. ఇప్పటికే చాలా ఆలస్యమయింది.

[అని అందరూ వెడతారు; తెర లేస్తుంది]

[ఒక పోలీసుస్టేషను - సబ్ ఇన్‌స్పెక్టరు వచ్చి కూచుంటాడు]

[ఒక వైపులోవున్న రిహార్సలు సెట్లులో ఒక రిద్దరు ఖైదీలున్నారు. ఖైదీలు తెరలేచేప్పటికి]

2వ ఖై: "దొంగలెవరో దొరలు ఎవరో తెలిసికొనవోయ్ బ్రహ్మయ్యా!

1వ ఖై: అన్నమైతే నేమిరా పరి సున్నమైతే నేమిరా.

2వ ఖై: అందుచేతను పాడుపొట్టకు అన్నమే వేతాములరా."

[అని పాడుతుంటారు.]

[ఇంకొక వైపుగా బియ్యపు బస్తాలున్నాయి. కుడివైపునుంచి బాబిలో పెద్ద బరువయిందేదో సేసినట్లు రెండుమూడుసార్లు కిర్రు. తరువాత కెవ్వుమని ఒక ఆడుదాని కేక. ఈ పాటికే సీటుగాంచి, లేచిన స. ఇ. గాబరాగా పరుగెడుతాడు. రిహార్సలులోవున్న ఖైదీలు ద్వారం దగ్గరకువచ్చి ఆత్రంగా చూస్తుంటారు. బయట ఏదో గోల.

ఇంతలో కానిస్టేబిల్ పరుగెత్తుకొచ్చాడు. టేబిలుమీదనున్న టార్చ్‌లైటు, మూలనున్న చేంతాడు తీసుకొని మళ్లాబయటికి పరుగెడ్తాడు. ఒక్క క్షణం నిశ్శబ్దం. స. ఇ. తొందరగా వచ్చి టేబిల్ మీదనున్న టెలిఫోను తీసుకొని, "హలో! హలో! డాక్టర్. అర్జంటు, కమ్ నూన్ ప్లీజ్" అని టెలిఫోను పెట్టేస్తాడు. గాబరాగా అటూ ఇటూ తిరిగి "మాస్తూ నిల్చుంటారేమిరా ఇడియట్స్, ఫస్టు ఎయిడ్ యివ్వండిరా!" ఇంతలో ఇంకొక కానిస్టేబిల్ వస్తాడు.]

కాని : ముగ్గురు బిడ్డలు దొరికారండి.

స. ఇ: ఓ మైగాడ్! ముగ్గురు బిడ్డలే? అందరూ చచ్చిపోయేరా?

కాని : చచ్చి ఎప్పుడో పోయారండి.

స. ఇ: ఛీ ఛీ ఛీ, నేను చూస్తున్నా! ఏమిటో యీ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ ఒకటే చావులు, ఒకటే ఆత్మహత్యలు.

కాని : ఇంగ్లీషువారుండగా చావటానికి స్వాతంత్ర్యం లేదండి.

స. ఇ: అయితే ఇప్పుడు స్వాతంత్ర్యం చావటానికి వచ్చిందంటావా?

కాని : ఆ రోజుల్లో మన కాంగ్రెస్‌వాళ్లు ఉపన్యాసాల్లో బానిసలుగా బ్రతికటంకన్నా స్వతంత్రంగా చావటమే మేలనేవారండి.

స. ఇ: కాదురా ఇడియట్! బానిసలుగా పాయసం తాగడం కన్నా స్వతంత్రులుగా గంజితాగటం మేలని.

1వ ఖై: ఇప్పుడు కాయకూరలు తింటమే మేలంటున్నారండి.

[ఇంటలో డాక్టరు వచ్చాడు]

స. ఇ: హల్లో డాక్టర్!

డాక్ట : ఏమిటండి గొడవ?

స. ఇ: ఆ ఆడమనిషి ముగ్గురు పిల్లల్ని బావిలో పడేసి తానూ పడిపోయిందండి. ఇంకో క్షణముంటే...

డాక్ట : ఏ బావిలో?

స. ఇ : మన స్టేషన్ బావిలోనండి.

డాక్ట : తప్పుచేసింది. ఏ ఎమ్. ఎల్. ఏ. ఇంటివెనకాలి బావిలోనో పడివుంటే కొంత ఫలితముండేది.

స. ఇ : ఏముండేది? తీసేవాళ్ళయినా లేకుండా చచ్చేది.

డాక్ట : మరిప్పుడామెను బ్రతికించి గొప్ప ఘనకార్యం చేశామనుకుంటున్నారా?

స. ఇ : కాదుమరీ! ఒక ప్రాణాన్ని కాపాడాం.

డాక్ట : ఎందుకూ, యీ రామరాజ్యంలో ఇంకా పదికాలాల పాటు బ్రతకమనా? రైట్ రైట్ (వెళ్తూ బస్తాలు చూచి ఆగి, బస్తాలో బియ్యం తీస్తూ) యస్ ఐ గారూ! ఈ కేసుకు కారణం ఏమిటో చెప్పమన్నారా?

స. ఇ : ఆ, ఏముంటుంది; ఏవో కొంపలో వెధవ గొడవలు.

డాక్ట : (పిడికెడు బియ్యం తీసుకొచ్చి స. ఇ. చేతిలోపోసి) నా చిన్నతనంలో అందరూ అనేవాళ్ళు – అన్నం లేకుండా ఎవ్వరూ చావరులేరా అని. కాని ఇప్పుడు నూటికి యాభై చావులు అన్నం లేకనే. దేశం మారిపోయింది.

[డాక్టరు వెళ్ళిపోతాడు. స. ఇ. బియ్యాన్ని ఒక చేతిలో నుంచి ఇంకొక చేతిలో పోసుకుంటూ, అలాగే చూస్తూ కుర్చీలో కూలబడ్డాడు. రిమాండులో వున్న ఖైదీలు.....]

ఒకడు: ఇదంతా చూస్తూవుంటే జైళ్ళల్లోనుంచి విడుదల చేస్తారంటే భయంగా వుందిరా!

రెండ: ఆఁ, విడుదలచేసినా ఎంతసేపు. మళ్ళా ఒక్క-రోజులో తిరిగి రావచ్చు.

1వ : ఎట్లా?

2వ : నీకు తెలియదేం! సులువైన దోవవుంది. ఎర్ర గుడ్డ పీలిక పట్టుకు బయలుదేరావంటే, కళ్ళుమూసి తెరిచే లోపల మళ్ళీ కటకటకాలవెనుక వుంటాం.

స. ఇ : (తిరిగిచూచి) ఆ కాలం పోయింది. ఇప్పుడు తుపాకీ పెట్టి కాల్చేస్తాం.

2వ : అది మరీ సులువుకదయ్యా-ఒకేసారి చస్తాం.

స. ఇ : చస్తాం, చస్తాం. ఏమిటీదేశం? అందరూ ఒకటే చస్తాం చస్తాం అంటారు!

1వ ఖైదీ : బతుకుతాం బతుకుతాం అనటానికి ధైర్యంలేదు గనక.

స. ఇ : ఎందుకు లేదోయ్. అనండి; ధైర్యంగా అనండి-బతుకుతామని.

2వ ఖైదీ: మీరీ వుద్యోగానికి చాలా కొత్తగా వున్నారయ్యా.

స. ఇ : ఏం?

2వ ఖైదీ: పాతబడ్డ పోలీసోళ్లెవరూ బతకమని అనలే!

[ఒక పత్రికా విలేఖరి ప్రవేశము]

ప. వి: నమస్కారమండి.

స. ఇ: నమస్కారం. రాండి. కూచోండి. ఏమిటి విశేషాలు?

ప. వి: ఏమున్నాయి, మీరే చెప్పాలి. మరి మన పోలీస్ స్టేషన్ బావిలో–

స. ఇ: అవునవును. ఒక తల్లి, ముగ్గురు పిల్లలు పడిచచ్చారు.

ప. వి: చచ్చిపోయారా!

స. ఇ: తల్లినిమాత్రం తీశాం; డాక్టర్ వచ్చాకు. బహుశా బతకొచ్చు.

ప. వి: పేపరుకు న్యూస్ పంపించమంటారా?

స. ఇ: పంపండి; ఏం? నన్నడగడ మెందుకు?

ప. వి: అలా కాదులెండి. ఈ మధ్య ఇలాంటి వార్తలు పూర్తిగా బహిష్కరిస్తున్నారుగా.

స. ఇ: ఎవరు?

ప. వి: ఎవరేమిటి? ప్రభుత్వమే. ఇదిగోచూడండి. ఈ రోజు పేపరులో ఏమంటున్నారో మనాళ్ళు– "ఆహార పరిస్థితి గురించి కొందరు విషప్రచారం చేస్తున్నారు. గోరంతలు కొండంతలు చేస్తున్నారు. నిజంలో అంత తీవ్ర పరిస్థితు ల్లేవు. చిత్తూరు బిల్లా తదితర ప్రాంతాలలో చావులకు కారణం–అన్నం లేక కాదు. ఇతరజబ్బులే. ఆహార పరిస్థితి సంతృప్తికరంగా వుందని గ్రామాలలోనుంచి బాధ్యతకల వ్యక్తులు మాకు స్వయంగా తెలియజేస్తు న్నారు" విన్నారా?

స. ఇ: నిజమే ! నేనూ యిన్నాళ్ళూ అలాగే అనుకున్నా కాని అదంతా అబద్ధమని ఈనాడు తెలుసుకున్నా !

ప. వి: ఏదంతా అబద్ధమని ?

స. ఇ: అన్నం లేనందువల్ల, ఆకలిబాధ కాగలేక మనుష్యులు చస్తున్నమాట యదార్థం.

ప. వి: యస్. ఐ. గారూ !

స. ఇ: ఎందుకలా తెల్లబోతారు?

ప. వి: మీరు గవర్న మెంటు ఉద్యోగులు !

స. ఇ: అయితే నిజం మాట్లాడకూడదంటారా ?

ప. వి: నిజం మాట్లాడ్డమే ఈ రోజుల్లో ఒక విధ్వంసక చర్యగా వుంది.

స. ఇ: నేనిప్పుడు గవర్న మెంటును పడగొట్టాలని ప్రయత్నించటం లేదు. నాకు మంత్రి పదవులమీద ఆశా, వున్న వారిమీద అసూయా – రెండూ లేవు. నేను కమ్యూనిష్టును కాను. కాని నా అభిప్రాయం గవర్న మెంటంటే మనమే. మనమే మన వాళ్ళని చంపుతున్నాం. మనలోనే వున్నారు దొంగలు. మనలోవున్న దొంగల్ని మనం పట్టుకోగలిగితే గవర్న మెంటు దానంత టదే బాగుపడుతుంది.

ప. వి : అయితే మీరు ఆహారసమస్యమీద తీవ్రంగా పని చేయదలచుకున్నారన్నమాట ?

స. ఇ : నా శక్తివంచన లేకుండా !

[డాక్టరు వస్తాడు.]

స. ఇ: డాక్టర్ ! పేషంట్ ఎలావుంది ?

డాక్ట : (తాపీగా) ఆవిడ కింక రేషన్ కార్డు అవసరం లేదు.

స. ఇ : వాట్ ?

డాక్ట : వాట్ లేదు, గీట్ లేదు. ఆహార సమస్యలను అతి సుల భంగా పరిష్కరించుకొని వెళ్ళింది.

స. ఇ : అయితే ఆకలితోనే ! అన్నం లేనందువల్లనే చచ్చిం దంటారా ?

డాక్ట : సైన్సుకు తెలిసినంతవరకు అలాగే చెప్తుంది. పత్రికల్లో స్టేట్‌మెంట్లూ, స్లోగనీరింగ్ ఉపన్యాసాలు ఎవరి నన్నా మోసం చేయవచ్చు గాని, మెడికల్ సైన్సును మోసం చేయటానికి వీల్లేదు.

ప. వి : డాక్టరుగారూ ! మా పేపరుకి ఒక స్టేటుమెంటు యిస్తారా ?

డాక్ట : నే నింకా కనీసం ఒక ఎం. ఎల్. ఏ. నయినా కాండే.

ప. వి: ఈ విషయం ప్రజలకు బాగా తెలియటం అవసరం కదండీ !

డాక్ట : చస్తున్న వాళ్ళకి చస్తున్నామని తెలియడమేమిటి ? ప్రజ లకు కాదు తెలియాలిసింది – ప్రభుత్వానికి.

స. ఇ : డాక్టరుగారూ ! అయితే నిజంగా చచ్చిపోయిం దంటారా ?

డాక్ట : చచ్చిపోలేదు కాని, ప్రాణాలుపోయినయి. (యస్. ఐ. మీదకు ఉరికి) నువ్వింకా ఆరోన్నులు కాదు, బస్తా బియ్యం ఇచ్చినా ఆమె బతకదు.

స. ఇ : (కుర్చీలో కూలబడ్డాడు) ఒకతల్లీ, ముగ్గురు బిడ్డలూ. అబ్బ! ప్రాణాలంటే ఎంత చులకనైపోయింది!

డాక్ట : (యస్. ఐ. వీపుతట్టి) నువ్వు పోలీసు ఉద్యోగంలో ఉండతగ్గవాడివి కావు. నీకేదో కాస్త హృదయం ఉన్నట్లుంది.

స. ఇ : (లేచి పిచ్చిగా తిరుగుతూ) ఇదేనా నా దేశం? ఇన్ని పొలాలు, ఇంత పంట, ఇందరు జనంవుండి ఒక్క ఆడది అన్నం లేకుండా చచ్చిందంటే మనకెందుకు సిగ్గులేదు? మనం ఎలా తలెత్తుకు తిరుగుతాం?

డాక్ట : కాలేజీ నాటకాల్లో ఎప్పుడన్నా వేషాలు వేశావా?

స. ఇ : డాక్టరుగారూ! పరిహాసాని కిదా సమయం?

డాక్ట : పరిహాసం కాదోయ్ పిచ్చివాడా! తొంభై మంచి గింజల్లో ఒక్క పుచ్చుగింజ ఎంతో, తొంభై పుచ్చుల్లో ఒక్క మంచున్నా అంతే. నువ్వొక్కడివి ఏం చేయగలవు? లంచగొండితనము, బ్లాక్ మార్కెట్, అధికారం చలాయిస్తున్న రోజుల్లో నీ ఆవేదనంతా నిరుపయోగం.

స. ఇ: అయితే నేనూ యీ ప్రవాహంలో కొట్టుకపోవలసిందేనా! ఏం చేయలేనంటారా?

డాక్ట : చేయగలవు, కాని నీకు ప్రమోషన్లు రావు. నిన్ను ఏ ఎడారికో బదిలీ చేస్తాగు. ఇంకా ఇలాంటి ఇబ్బందులెన్నో వస్తాయి.

స. ఇ: ఎన్నొచ్చినాసరే, యీ నిండు ప్రాణాలు తిండిలేకుండా మాడిపోయే దౌర్భాగ్యాన్ని ఆపాలి.

డాక్ట : సరే! ప్రయత్నించు. విష్ యు సక్సెస్; (వెళ్ళిపోతాడు)

స. ఇ: (కాస్సేపు ఆలోచించి కాలింగుబెల్ కొట్టాడు; కానిస్టేబులు వచ్చాడు) ఏయ్! ఆ వార్డన్‌ని పిలుచుకురా!

[కానిస్టేబుల్ వెళ్ళాడు]

స. ఇ: (విలేఖరితో) మీ రా గదిలో వుండండి. ఇక్కడ జరిగే ప్రతి విషయం తు. చ. తప్పకుండా రేపు పత్రికకు పంపండి: (ప. వి. వెళ్ళాడు. ఇంతలో వార్డన్ వచ్చాడు) వార్డన్‌గారూ ఇప్పుడొక స్త్రీ ముగ్గురు బిడ్డల్ని బావిలో పడేసి తానూ పడి చచ్చిపోయింది. కారణమేమిటో తెలుసా? తిండిలేక.

వార్డ : ఓ! ఈజిట్?

స. ఇ: అవును, యీ తిండిలేకపోవటానికి కారణం ఎవరో తెలుసా?

వార్డ : అదేనండి! మీ రుండమంటే ఉన్నాము కాము. ఇంజనీరింగ్ కాలేజీవాళ్ళు ఆహార సమస్యమీద మంచి నాటకం ఆడబోతారు. చూచివుంటే తెలిసేది తిండి లేకపోవటానికి కారణం ఎవరో!

స. ఇ: నాన్‌సెన్స్! నాటకాలు! నాటకాలు! ఆహారసమస్యను నాటకాలటయ్యా పరిష్కారంచేసేది మీబోటి పెద్ద మనుష్యులంతా ఇలా బస్తాల బియ్యం బ్లాకుమార్కె-

టులో కొని దాచేస్తుంటే తిండెలా వుంటుంది? మనుషులెందుకు చావరు?

వార్డ్ : ఇనంతా మా స్టూడెంట్సుకోసం కొన్నానండీ. ఇచ్చే రేషన్ చాలటంలేదు. చూడండి! స్టూడెంట్సు ఫ్యూచర్ సిటిజన్స్ (భావి పౌరులు) వాళ్ళకు మంచి సరిమ్మెంట్ వుండాలి.

స. ఇ: మీ సమర్థనలన్నీ తరువాత చెప్పుకుందురుకాని ఎక్కడ కొన్నా రీ బియ్యాన్ని?

వార్డ్ : చెప్పాలంటారా?

స. ఇ: చెప్పాలనే ఆగటం.

వార్డ్ : చూడండి, ఇది ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్.

స. ఇ: ఇదేనేమో మీరిచ్చే ఎడ్యుకేషన్! అడిగిం చానికి జవాబు చెప్పండి.

వార్డ్ : బాపూజీ రైస్‌మిల్లులో కొన్నానండి.

2వ ఖైదీ: బాపూజీ రైస్‌మిల్లే! బాపూజీ రైస్‌మిల్లే!

స. ఇ: బాపూజీ రైస్‌మిల్! సరే మీరుపోయి అక్కడ కూర్చోండి.

[వార్డన్ వెళ్ళిపోతాడు]

స. ఇ : (బెల్ కొట్టాడు. కానిస్టేబిల్ వచ్చాడు) సుబ్బయ్య చౌదరిని పట్టుకురా. (కానిస్టేబిల్ వెళ్లాడు. మూల నున్న ఒక పెద్ద పట్టాతీసి బియ్యం బస్తాలు కప్పేశాడు యస్. ఐ. ఇంతలో సుబ్బయ్య చౌదరి వచ్చాడు)

చౌదరి: నమస్కారమండీ.

స. ఇ : నమస్కారం, రాండి ? రాండి !

చౌదరి: ఏమిటో అంత తొందరగా కబురు పంపారు ?

స. ఇ : ఏంలేదు. మీ మిల్లునుంచి ఎన్ని బస్తాలు రవాణా అవుతాయ్ ?

చౌదరి: సుమారు 60 లక్షలు.

స. ఇ : ఊఁ ! ఎన్ని బస్తాల రాళ్లు సరఫరా చేస్తారు ?

చౌదరి: అబ్బే ! రాళ్ళెక్కడివండీ ?

స. ఇ : పోనీ, మట్టిముద్దలు ?

చౌదరి: ఏదైనా పొరపాటున ఒకటి రెండు వస్తే వస్తాయేమో గాని—

స. ఇ : డి. యస్. ఓ, కి ఎంత యిస్తారు ?

చౌదరి: జీతమాండి ?

స. ఇ : కాదు. అర్ధరాత్రిలో లైట్లు వేసుకొని బస్తా కరపడి రాళ్ళుకలపడానికి ఆయన అనుమతికోసం మీరిస్తారే సంభావన ?

చౌదరి: లంచమాండి ?

స. ఇ : ఛ. ఛ. పెద్దవాళ్ళు తీస్తే లంచ మెందు కవుతుందండి ?

చౌదరి: అట్లాంటివి మేమింతవరకు ఎరగమండి. రైస్‌మిల్ బాపుజీ చనిపోయిన రోజున స్థాపించామండి.

స. ఇ : బాపుజీ బ్రతికి వున్నప్పుడు స్థాపించినవే కరప్టయి పోతుంటే, చచ్చిన తరువాత స్థాపించిన దాంట్లో తప్పు లేదు లెండి.

చౌదరి: మీకేదో కానివాళ్ళ మాటలు నమ్మి—

స. ఇ: (చాలా సీరియస్‌గా లేచి) చౌదరిగారూ! (పెద్దగా అరిచాడు)

చౌదరి: (కాస్త కంగారుపడి – తెప్పరిల్లి కాస్త విసురుగా) ఏమిటండి మీ బెదరింపులు?

స. ఇ: (తాపీగా) బ్లాక్ మార్కెట్ చేసిన వాళ్ళను ఉరి తీస్తానని నెహ్రూ ఒకప్పుడు చెప్పాడు.

చౌదరి: ఆ! చెప్పాడు. ఒక్కడిని ఉరితియ్యగా ఇప్పటికి చూడలా!

స. ఇ: అదే పొరబాటు జరిగిపోయింది. తీసుంచే ఈ బస్తా లిక్కడికి వచ్చేవికావు. (బస్తాలుతీసి చూపుతాడు) ఈ బస్తా లిక్కడికి రాకుంచే ముగ్గురు బిడ్డలతల్లి చచ్చేది కాదు. న్యాయశాస్త్రం లేదుకాని, నువ్విప్పుడు నలుగురు ప్రాణాలను ఖూనీచేశావు.

చౌదరి: ఏమండి! కాస్త మర్యాదగా మాట్లాడండి.

స. ఇ: మనుషుల్ని తినేవాళ్ళకు మర్యాదా, గౌరవము, పదవులు ఇవ్వబట్టి మనలోకం యిలా తయారయింది. నేను మీ కాలాంటి మర్యాద యివ్వదల్చుకోలా. (రిమాండ్ సెల్లునైపు చూచి) గవర్నమెంటు తరపున మీకక్కడ కావలసినన్ని మర్యాదలు జరిపిస్తా. (బెల్లు కొట్టి) వార్డన్‌గారూ (వార్డన్ వచ్చాడు) యీయన్ని మీరెరుగుదురా?

చౌదరి: తెలిస్తే?

స. ఇ: ఏమీలేదు. కాస్సేపు కూర్చోండి. (యస్. ఐ. బైటికి వెళ్ళాడు.)

చౌదరి: (ఇటు అటు చూచి) చెప్పారా ఏం, కొంపతీసి?

వార్డ : మీరూ డి. యస్. ఓ. మాట్లాడుతుండగా వినొచ్చి కానిస్టేబుల్ చెప్పాడు.

చౌదరి: అయితే యీరాయి డి. యస్. ఓ. దాకా తగుల్తున్న దన్నమాట.

వార్డ : వీడెవడో కాలాంతకుడులాగా ఉన్నాడు; గట్టిపట్టు పట్టాడు.

చౌదరి: ఏం పర్వాలేదు. డి. యస్. ఓ. గారి బావగారు యం. యల్. ఏ. క్షణంలో కేసు కొట్టించేస్తాడు.

వార్డ : అయినా మనం చేసింది తప్పే.

చౌదరి: తప్పేమిటండి? తప్పు! ఈ కాలంలో ఎవడికి వాడు నాలుగు కాసులు చేసుకోవాలి.

వార్డ : గవర్నమెంటు ఇప్పుడు కాస్త తీవ్రంగా చర్య తీసుకుంటున్నట్టుంది.

చౌదరి: తీవ్రమూ లేదు, చర్యాలేదు. బాపనయ్య దగ్గర రెండు మూడు వందల పుట్లధాన్యం మూలుగుతూంది. ఆయన గడపతొక్కి పడిధాన్యం తెచ్చే ధైర్యం ఒక్క ఆఫీసరుకూ లేదు.

1వ ఖై: అవున్రా ఆఫీసర్లకి ధైర్యమంతా మనబోటాళ్ళమీదనే!

2వ ఖై: అంతేకదూ! మొనగాళ్లు గుడిసెలమీదపడి రోజుకు పెట్టుకున్న ధాన్యాన్నికూడా లాక్కు-పోతున్నారు.

1వ ఖైదీ: మా వూళ్ళో రిలీఫ్ అంగడంటూ పెట్టారు. ఊరి ముసలబు కిచ్చారు; 20 బస్తాలొస్తాయి; అందులో వారానికి అధమపక్షం 10 బస్తాలు ఆయన ఎనకేస్తాడు.

2వ ఖైదీ: ఎట్టా? లెక్క లేదూ?

1వ ఖైదీ: ఎట్టాగేంటోయ్? చుట్టుప్రక్కలున్న గ్రామాల్లో అంతా కూలీనాలీ చేసుకొనే జనం అధికం. వాళ్ళ కొక్కవారం రేషను కొనుక్కునేందుకు డబ్బు లుండవు; అంతగా కూలినాలి చేసి డబ్బులు తెచ్చు కుంటే వారం అయిపోయిందంటాను; రేషన్ కార్డు లన్నీ దగ్గరే వున్నాయి, ఆళ్ళకేం సదువా సంధా? ఇచ్చినట్లు గీట్లు గీస్తుంటాడు. అడిగే నాయా లెవడు?

2వ ఖైదీ: చెక్కింగు ఆఫీసర్లుంటారు గదంట్రా?

1వ ఖైదీ: ఆఫీసర్లంటే ఆకాశాన్నుం డూడిపడ్డారనా? ఆళ్ళూ మనుషులే; ఆశ చూపితే అందరూ లొంగుతారు.

2వ ఖైదీ: అయితే యిట్టా తెగే దంటావు?

1వ ఖైదీ: మనకుగోసే దొకటే. అందరూ జైల్లోకొచ్చి కూచుంటే సరి.

2వ ఖైదీ: మరి బువ్వో?

1 ఖైదీ: ఆఁ, గవర్న మెంటు పెట్టటంలా. అట్టాగే అందరికీ పెడ్తది.

[చాదరి, వార్డన్ పెద్దగా నవ్వారు. ఖైదీలు జవాబుగా వెకిలిగా నవ్వుతారు. చాదరి, వార్డన్ మొఖాలు చిన్నబోతుంటారు....]

చాద: (ఉన్నట్టుండి ఏదో జ్ఞాపకం వొచ్చి) ఇక్కడ ఫోనుందా?

వార్డ: ఎందుకు?

చౌద : పనుంది.

వార్డ్ : ఇక్కడెక్కడో పబ్లిక్ ఫోసుండాలి.

చౌద : రైట్ ! అయిపోయింది. ఒక్క క్షణంలో తేల్చేస్తా వీడెంత? వీడి సబ్ ఇన్‌స్పెక్టర్ పనెంత? మహామహా వాళ్ళను చూశాను. (వెళ్తాడు)

[వార్డన్ ఏమీ తోచక ఆటూ ఇటూ తిరుగుతూ వుంటాడు. ఇంతలో మొట్టమొదట ఆడిన వున్నంగోకి పుగెత్తిన దొంగ గబగబా పుగెత్తుకుంటూ, గొప్పుకుంటూ వచ్చాడు. వచ్చి ఆటూ ఇటూ చూచి వార్డన్‌తో.....]

దొంగ: అయ్యా ! అయ్యా !

వార్డ్ : ఏం?

దొం : ఇప్పుడే ఇక్కడ, ఈ బావిలో, ఓ ఆడమనిషి పడి చచ్చిపోయిందంట. మీరు చూచారా బాబూ? నిజమేనా?

వార్డ్ : అవును చచ్చిపోయిందంట. అదిచస్తే చచ్చింది, మా ప్రాణాలు తీస్తూంది. అది చావటానికి మేము కారణమట? ఎవరు దేనికి కారణం! ఎవరికర్మ వాళ్ళదిగాని.

దొం : ఇంతకూ చచ్చిపోయిందా బాబూ?

వార్డ్ : చచ్చిందంట.

దొం : మీరు మనిషిని చూశారా?

వార్డ్ : లేదు.

దొం : ఎట్టావుంది బాబూ మనిషి?

వార్డ్ : అరె! చూడలేదంటే ఎట్లావుందని అడుగుతావేం? ఆడమనిషిలాగే వుంటుంది.

దొం : పిల్లలా బాబూ? పిల్లలన్నా బతికున్నారా బాబూ? మీరు చూశారా పిల్లల్ని?

వార్డ్ : పిల్లలూ, తల్లీ అంతా క్లోస్. చెప్పకుండా పోయాయి ప్రాణాలు.

దొం : ఎందరు పిల్లలు బాబు?

వార్డ్ : నిన్ను చూస్తే వదిలేటట్టులేవే. ఎందరు పిల్లలు? ఎవరికి పుట్టారు? ఇదంతా విచారించటమా నా పని?

దొం : కాదు బాబూ! మా యింట్లోవాళ్ళం వారం రోజులుగా పచ్చి మంచినీళ్ళు తాగుతున్నాం. పిల్లా జల్లా అందరూ అట్లాగే బతికున్నాం. మేము సరే-ఆ పిల్లలు-ఆళ్ళేం చేశారు. ఆళ్ళట్టా ఎండిపోతావుంటే చూడలేక పోయా! చివరికి...

వార్డ్ : బావిలో తోశావా?

దొం : లేదు బాబూ, ఆపని చేయలేకనే బయల్దేరా దొంగతనానికి.

వార్డ్ : దొంగతనానికి! నువ్వు దొంగవా? ఎక్కడి కెళ్ళావు దొంగతనానికి?

దొం : ఆడ చదువుకుంటారే - ఆ చోట్లో - ఆస్పలంట అది-

వార్డ్ : ఓ! నువ్వేనా ఆ మహానుభావుడివి. యస్. ఐ. గారూ...ఇన్స్పెక్టరుగారూ!... (చాలా ఆశ్చర్యంగ

వెడుతూ పిలచాడు; బెల్ కొట్టాడు) దొంగ ... దొంగ...

దొం : జైల్లో ఎయ్యటానికేనా బాబూ? మీ రెయ్యకపోతే? నేనే ఎళ్ళి కూసుంటా. నేనేం లచ్చలు- వేలు దొంగతనం చేయలా! పిడికెడు కూడు బాబూ! ఆకలిగొని చస్తున్నబిడ్డల కంత కూడు. అంతే బాబూ! ఎప్పుడూ దొంగతనం ఎరగను. మావోళ్ళంతా చాలా గొప్పగా మర్యాదగా బతికినోళ్ళు. మర్యాద, గౌరవం, గొప్ప - అన్నీ చచ్చాయ్. ఆకలిగొని...దొంగిలించా...తీరా తీసుకుని ఇంటికిపోతే ఇల్లు కాళీ. ఇంతలో యీ చావు కబురు విన్నా. నా లచ్చేమోనని పరుగెత్తుకొచ్చా. చెప్పండిబాబూ - ఏడుంది? చెప్పండి బాబూ!

వార్డ : లోపలుందట! పోలీసునడుగు చూపుతాడు.

దొం : ఆఁ ఆఁ, బాబా, బాబూ! (పరుగెత్తి వెళ్ళాడు)

వార్డ : ఏయ్! పోలీస్! దొంగ! దొంగ! జాగ్రత్తగా చూడు! వాడు పచ్చిదొంగ!

[ఇంతలో యస్. ఐ. వస్తాడు]

స. ఇ : వాడుకాడు దొంగ. మీరు, మనం, మనపైన వున్న వాళ్ళు.

వార్డ : నిజంగా దొంగ వచ్చాడండి!

స. ఇ : కాని అసలుదొంగ తేలలా!

వార్డ : యస్. ఐ. గారూ! నన్ను కొన్ని తొందరగా పంపేయండి దయచేసి. ఇంజనీరింగు కాలేజీవాళ్ళ నాటకం తప్పక చూడాలి.

స. ఇ : ఈ జీవితనాటకం చూడండి సార్. చాలు...ఇదిగో కొత్తపాత్రలు వస్తున్నాయి చూడండి. ఈ పాత్రలను నాటకంలోలా నేను డ్రామటిక్‌గా ప్రవేశపెట్టి పరిచయం కలగజేయలేను. అయినా...యీయనెవరో తెలుసునా? మన డి. యస్. ఓ. ఆయన వెనకాల వున్నవాడు ఓ గ్రామమునసబు (ఇటూ అటూ చూచి) చౌదరిగా రెక్కడ?

వార్డ్ : ఫోన్ చేయాలని వెళ్ళాడండి.

స. ఇ : ఎవరికో?

వార్డ్ : ఏమోనండీ!

స. ఇ : బహుశా గవర్నమెంటు వకీలుకై ఉంటుంది. వుండనీండి. (డి. ఎస్. ఓ. తో) రాండి సార్! రాండి కూర్చోండి.

[డి. యస్. ఓ. తలవంచుకుని కూర్చున్నాడు.]

స. ఇ : (సెల్లులోవున్న ఖైదీలను చూపి) వీళ్ళెవరో తెలుసాండి?

[డి. ఎస్. ఓ. మౌనం]

స. ఇ : వీళ్లు దొంగలు.

వార్డ్ : ఏమండీ! నాటకం ఈ పాటికి సగం అయిపోయి వుంటుందండీ.

స. ఇ : ఇదుగో తొందరలో పంపేస్తా. మిమ్మల్ని ఎక్కడికి పంపాలా అనేదే ఆలోచిస్తున్నా. ఆర్డర్లకోసం ఎదురు

చూస్తున్నా. డి. ఎస్. ఓ. గారూ! ఈరోజు ఒక ఆడది మగ్గురు బిడ్డలతోసహా ఆత్మహత్య చేసుకుంది.

డి. ఎస్. ఓ. : అబద్ధం!

స. ఇ : ఇదిగో డాక్టర్ సర్టిఫికేటు!

డి. ఎస్. ఓ: ఇదేదో నాటకం!

స. ఇ : హుఁ, మీ కందరికీ నాటకంజబ్బు పట్టిందేం? ఇక్కడ కాదు. పచ్చయప్ప కాలేజీలో జరుగుతోంది. యిది యథార్థం. కావాలంటే శవాన్ని చూచిరండి.

డి. ఎస్. ఓ: నేను చూడాల్సిన అవసరం లేదు.

స. ఇ : అవును, ఓవేలు చూచిన కళ్ళతో శవాన్నెలా చూస్తారు పాపం!

డి. ఎస్. ఓ: మీకు రుజువు?

స. ఇ : రుజువులన్నీ వున్నాయి. అది కోర్టులో మాట్లాడాల్సిన మాటలు. కాని యిక్కడ మిమ్మల్ని నేను కోరే దొక్కటే. మీ గుండెలమీద చేయి వేసుకొని చూడండి, మీరు రోజు కెందరి ప్రాణాలు తీస్తున్నారో. మీ బిడ్డల్ని ఒక్కసారి బావిలో పారేస్తే...

డి. ఎస్ ఓ: యస్. ఐ. గారూ!

స. ఇ : మీ భార్య బావిలో పడితే...

వార్డ : మమ్మల్ని ఏడిపించాలనా ఇదంతా?

స. ఇ : ఏడిపించాలనికాదు. మీ కర్థంకావాలని; అంతే!

డి. ఎస్.ఓ:యస్.ఐ. గారూ! మీకు రుజులువుంటే కోర్టులో దాఖలా చేసుకోండి. మీ చేతనైనపని చేసుకోండి;

అంతేగాని ఒక గవర్నమెంటు ఆఫీసరును బాధ్యతా రహితంగా.....

స. ఇ : మీరు బాధ్యత కలిగే ప్రవర్తిస్తున్నారా ?

డి. ఎస్. ఓ: మాకు తెలిసినంతవరకు మే మెవరి ప్రాణాలు తీయలేదు.

[డి. ఎస్. ఓ. సైమాటలు చెప్తూ మెల్లగా జేబులోనుంచి నోట్ల కట్టతీసి వేస్టుపేపర్ బుట్టలో వేయబోతుంటాడు.]

స. ఇ : స్టాప్ ! నోట్లకట్ట బుట్టలో పడ్డదా తల పేల్తుంది.

[డి. ఎస్. ఓ. ఆగిపోయాడు]

స. ఇ : హాండ్సప్.

[డి. ఎస్. ఓ చేతులెత్తాడు. ఇంతలో చౌదరివచ్చి వెనక్కి తగ్గాడు]

స. ఇ : రాండి ! చౌదరిగారూ ! (చౌదరి వెనకడుగువేశాడు) ఇంకొక్క అడుగు కదలకండి. ప్రమాదం (బెల్ కొట్టాడు; కానిస్టేబిల్ వచ్చాడు) చౌదరిగారి కోటు జేబులో ఓ ఉత్తరం ఉంది తీయరా ! (కానిస్టేబిల్ చౌదరి జేబులో వుత్తరంతీశాడు) వార్డన్‌గారూ, ఉత్తరం చదవండి.

వార్డ : (ఉత్తరం తీసుకొని చదువుతాడు) చౌదరిగారికి, రేపు ప్రొద్దున్నే 60 లక్షల బస్తాలు పంపాలన్న విషయం జ్ఞాపక ముందనుకుంటా. ఇంతవరకు మన విషయం సెటిల్ చేయలేదు. నాకు కాస్త వైకం జరూరుగా వుంది. రాత్రికి కలుస్తా. మీ

ప్రసాద్

స. ఇ : ప్రసాద్ మీరేనాండి?

డి. ఎస్. ఓ: అవును.

స. ఇ : ఈ ఉత్తరం మీరు వ్రాసిందే? అవునా?

[డి. ఎస్. ఓ. మౌనం]

స. ఇ : గిద్దలూరు బాపనయ్య దగ్గర 200 పుస్లు ధాన్యం వుందని మీకు తెలీదా?

డి. ఎస్. ఓ: తెలీదు.

స. ఇ : మీకు తెలిసినట్లు చాఖలా చూపుతాను.

డి. ఎస్. ఓ: తెలిస్తే?

స. ఇ : మీరెందుకు ప్రొక్యూర్ చేయలేదు?

డి. ఎస్. ఓ: ఆయ నివ్వలేదు.

స. ఇ : మళ్ళా అబద్ధం!

1వ ఖై: ఇవ్వనంటేనే వూరుకున్నారా? మా ఇళ్ళల్లో దూరి కుండా బొచ్చా అంతా గాలించి లాక్కెళ్ళలా. అట్టా యెందుకు చేయకుండదంట?

2వ ఖై: ఎందుకంటే, ఆళ్లు లావాంటాళ్లురా?

1వ ఖై: బాపనయ్య పెద్ద మంత్రులతో సెప్పి ఏడ ఉద్యోగం వూడ బెరికిస్తాడో అని భయంరా.

స. ఇ : (ఖైదీలకు) సూ. (డి. ఎస్. ఓ. తో) బాపనయ్య బ్లాక్ మార్కెట్ వ్యాపారం చేయటం మీకు తెలీదూ?

డి. యస్. ఓ: తెలిస్తే ?

స. ఇ : మీరు, బావగారయ్యా, చెల్లెలి-మీరందరూ ఈ వ్యాపారంలో భాగస్వాములు; మీరందరూ షరీకై ఇది సాగిస్తున్నారు !

డి. ఎస్. ఓ: లేదు లేనేలేదు—

స. ఇ : అమ్మా ! గ్రామమునసబుగారూ !

డి. ఎస్. ఓ: ఏమని బెదిరించాడు మిమ్మల్ని ?

[మునసబు చెప్పటానికి జంకుతాడు.]

స. ఇ : చెప్పు ! ఫర్వాలేదు.

మున: మావూళ్ళో 200 ఇళ్ళున్నాయండి. 200 ఇళ్ళలో ఏ పది ఇరవై మందికో సరిగా రెండు పూటలా భోజనం వుంటుంది. మిగతా అందరూ వారానికి మూడురోజులు తింటే అధికం. ఈ విషయం నే నెన్నోసార్లు అయ్యగారితో మనవి చేసుకున్నాను. పండిన పంట పండినట్టే లాక్కెళ్తున్నారు. పెద్దవాళ్ళ దగ్గర్నుంచి గింజైనా కదల్చడంలేదు. మహాబాగా పండినా రైతుకు మూడు నెల్లు బత్తెరాదు. అది కాస్తా లాక్కెళ్తే వాళ్ళేం కావాలి ? ఈ విషయం పైకి రాయమని ఎన్నోసార్లు చెప్పానండి.

డి. ఎస్. ఓ: నేను రాశాను.

మున : రాశారేమోగాని, పత్రికల్లో మాత్రం మా వూళ్ళో తిండికరువేమాత్రం లేనట్టే వచ్చిందండి !

డి. యస్. ఓ : పత్రికల్లో వచ్చిందానికి నే నా కారణం ?

మున : కారణం ఎవరిక్కావాలి బాబూ? ఫలితం కావాలిగాని. ఇదిట్టా వుండగా మొన్న అయ్యగారు మా పూరొచ్చి మా పూళ్ళో ఆహార పరిస్థితి బాగుందని, తిండిలేకుండా మనుషులు చావటం నట్టి అబద్ధమని రాసివ్వమన్నారు.

స. ఇ : నువ్వేం మన్నావు?

మున : రాసివ్వ నన్నానండి.

స. ఇ : ఎందువల్ల?

మున : అదొట్టి అబద్ధం బాబు!

స. ఇ : తరువాత?

మున : అయ్యగారు నన్ను బెదిరించి బలవంతాన వ్రాయించుకు పోయారు బాబు!

డి. యస్. ఓ : అబద్ధం, పచ్చి అబద్ధం! యు స్కౌండ్రల్!

[విసురుగా వెళ్ళి కొట్టబోయాడు]

స. ఇ : (డి. ఎస్. ఓ. నాపి) ఆగు!

దొం : (సెచ్చివాడిలాగా వస్తూ) అబద్ధం! నా పెళ్ళాం చచ్చింది అబద్ధమా? నా పిల్లలను మాత్రిలో పడేసి దబ్బనమా? నేను కడుపుమాడి చావలేక, తిండికోసం దొంగతనానికి పోయిం దబ్బనమా? ఏ దబ్బనం? మనం బతుకుతున్నా మన్నది అబద్ధం. మనకు సాతంత్ర్యం వచ్చినమాట అబద్ధం. ఇది పేదోళ్ళరాజ్యం అనటం అబద్ధం.

స. ఇ : ఏయ్, ఎవరు నువ్వు?

పెద్ద : వీడేనండి మా హోటల్‌లోపట్టి దొంగ.

దొం : నువ్వు సెప్పక్కర్లా! నేనే చెప్తా; నేనే దొంగను. మీరందరూ పెద్దమనుషులు! మీకు డబ్బుంది. అధికారముంది. తిండివుంది; మీ దొంగతనాలు పెద్దతరహావి. (చంకలోవున్న అన్నంమూట తీసి చూపుతూ) ఇదిగో మీ అన్నం. దీనికోసమే నేను దొంగ నయ్యాను. దీంతో నా పెళ్ళాం బిడ్డల్ని ఒకరోజు బతికిద్దామనుకున్నాను. పిచ్చివాణ్ణి, దీంతో ఒకరోజు గడిచినా మళ్లా పస్తులేకదా అన్న విషయం మరచిపోయాను. నా పెళ్ళాం తెల్లిన్నైంది. దానికి తెలుసు యీ బాధ ఎప్పటికీ తీరదని. బాగా ఆలోచించి చచ్చింది. నాకు దారి చూపింది. తీసుకోండి మీ అన్నం. (విసిరికొట్టాడు వాచ్‌మన్‌మీద. వెంటనే యస్. ఐ. చేతిలోవున్న పిస్టల్ తీసి పేల్చుకున్నాడు.)

స. ఇ : ఆఁ ఆఁ!

దొం : (బరిగిపోతూ) ఇంకా నేను దొంగనేనా? సెప్పండి! మీ అన్నం మీకిచ్చేశాను. ఇంక నాకన్నంవద్దు... ఇక నేను దొంగనా?...దొంగనేనా?....దొంగ.... నే...నే...(పడిపోయాడు)

స. ఇ : (ఒక క్షణం అలావుండి కన్నీళ్ళతో) నువ్వు కాదు తమ్ముడూ దొంగ.....ఇదిగో వీళ్ళు....వీళ్ళందరూ దొంగలు....కోడుదొంగలు....తిండిదొంగలు. నీ ప్రాణాలూ, నీ పెళ్ళాం బిడ్డల ప్రాణాలూ తీసింది వీళ్లు. పదండి, కదలండి. (విసురుగా డి. ఎస్. ఓ దగ్గరకువెళ్ళి మెడ పట్టుకొని) మిమ్మల్ని ఉరితీసే అధికారం లేదు,

కాని—మీకు తిండిలేకుండా పోవడం అంటే ఏమిటో చూపిస్తా. (సెల్లుఫోనుపై గెంటుతాడు. వార్డన్, చౌదరీల నుద్దేశించి) ఊఁ! కదలకండి.

[మెల్లగా వాళ్ళిద్దరూ సెల్లువైపు నడుస్తూంటారు. కానిస్టేబుల్ వచ్చాడు...]

కానిస్టేబుల్: సార్! (ఒక కవరు ఇచ్చాడు. యస్. ఐ. కవరు చించి చదివి, చౌదరినైపు – అందరినైపు చూచి)

స. ఇ: చౌదరిగారూ! మీరే గెలిచారు. నేనే ఓడిపోయాను. అవి నీతిని అరికట్టాలనేది వట్టి ఉపన్యాసాలని ఇప్పుడు తెలుసుకున్నా. నన్ను ట్రాన్స్‌ఫర్ చేశారు. మీరు బ్రతికిపోయారు.

(చౌదరి, అందరూ వికటాట్టహాసం చేశారు.)

స. ఇ: (బియ్యంబస్తా క్రిందకు తోసి) తీసుకెళ్ళండి, తినండి; చచ్చేదాకా తినండి. దీన్ని ఎవరు కష్టించి పండిస్తున్నారో వాళ్ళందరూ చస్తున్నారు. వాళ్ళ కిది నిరాకరించబడింది. వాళ్ళందరూ పోయిన తరువాత మీరు బ్రతికుంటారా? బ్రతకండి.

(డి. ఎస్. ఓ., చౌదరి, వార్డన్ వికటాట్టహాసం చేస్తూ పోతారు.)

స. ఇ: (మెల్లగా గ్రామమునసబు దగ్గరకెళ్ళి) మునసబుగారూ! నా చేతనైనది చేద్దామనుకున్నా. అవినీతిని అరికట్టాలనుకున్నా. కాని అంతా నా కెదురయింది. ఇక మీరూ—గ్రామాలలోని ప్రజలు పరిష్కరించుకోవాలి యీ తిండిసమస్యను. (ఒక పిడికెడు బియ్యం తీసు

కొని దొంగ శవందగ్గర కూర్చొని) ఇదిగో తమ్ముడూ! బతికుండగా పిడికెడు బియ్యం యివ్వకపోయినా ఇప్పుడైనా ఇస్తున్నా. (నోట్లో పోస్తాడు) యీ పిడికెడు బియ్యంతో-యీ దొంగల్ని-తిండిదొంగల్ని మమ్మల్ని క్షమించు.

(తల పట్టుకుని విచారంగా వుంటాడు. ఇంతలో పత్రికా విలేఖరి వచ్చి రిపోర్టుతీసి విచారంగా చింతిస్తూటాడు.)

(తెర జాలిగా దిగుతుంది.)

www.vaaradijonline.com

అంత్యార్పణ

www.vaaradhionline.com

పా త్ర లు

భారతమ్మ

శేషయ్య

వాలంటీరు

జగన్నాధం

— ఇం కా —

ఇద్దరు మాలవాళ్లు, ముగ్గురు హరిజన స్త్రీలు వస్తారు.

★

(అదొక పూరిగుడిసె. తెర తీసేసరికి ప్రేక్షకులకు ప్రముఖంగా కనుపించేది ఎదురుగా గోడకు తగిలించివున్న కస్తూరిబా ఫొటో, దాని క్రింద ఒక చిన్న స్టూలుమీద గాంధీ శిలాప్రతిమ, దానిదగ్గరే ఓ రాట్నం, ప్రేక్షకులకు కుడిపైపున ఒక మూలగా వంటిల్లు ఏర్పాట్లు చాలా స్వల్పంగా, ఎడమవైపు వీధిలోకి వెళ్ళే ద్వారం, ఒక చిరుచాప, పీట, ఆసు పలక, దండెం, యిలాంటి చిన్న సామాన్లు. ఇప్పుడింట్లో ఎవరూలేరు. ఇల్లంతా ప్రశాంతంగా వుంది. ఒక్కక్షణం తర్వాత వీధిలోంచి "భారతమ్మా, భారతమ్మా" అని ఒక మగ గొంతుకు పిలుపు. బదులు లేనందువల్ల కాస్సేపాగి ఆ పిలిచిన వ్యక్తి లోపలికి వచ్చాడు. బాగా ముదురు మనిషి; లక్కిగా వున్నాడు. ముతక గుడ్డలు, పంచె కట్టు, నైన కండువా, పొట్టిగా కత్తిరించిన తల, భుజంమీది నుంచి అప్పుడే వస్తున్నట్లున్నాడు. లోపలికొచ్చి ఇల్లంతా ఒక్కసారి కలియ చూచాడు. తనకు కావాల్సిన వ్యక్తి కనబడనందున మళ్ళీ ఒకసారి గట్టిగా పిలుస్తూ, దొడ్లో ఉన్న దేమోనని వెళ్తూన్నాడు.....
ఇంతలో "ఎవరూ" అనుకొంటూ ఒక ముసలావిడ లోపలికి వచ్చింది. ఆయన ఆగాడు. ఆమె పండుముసలి. కానీ సళ్ళూ, వళ్ళూ గట్టిగానే వున్నాయి. ముతక ఖద్దరు కావిరంగుచీర కట్టుకుంది. తలలో నెరసిన భాగం ఎక్కువ. ఎడమ చేతిలో పుల్లలమోపు, కుడి చేతిలో కర్ర, పుల్లలమోపుమీద లోటుకూర కట్టలు వున్నాయి. జీవితంలో బాగా నలిగిన మనిషి అని ముఖం చెబుతుంది. కళ్ళుమాత్రం అతి తీక్షణంగా వున్నవి. నడకలో ఒక విధమైన హుందాతనం వుంది.

భారతమ్మ: ఎవరు? శేషయ్యా!

శేషయ్య: ఆఁ. నేనేనమ్మా! ఏంది భారతమ్మా నువ్వు! ఈ పుల్లలు, పుడకలు ఏంది? ఈ లోటుకూర ఏంది? ఈ రోజున నువ్విట్లా వున్నావేందమ్మా! అన్నాయం మరీని.

భార : ఏం నాయనా! ఏం వచ్చిం దీరోజు?

శేష : ఏంనచ్చిందీ! మెల్లగా అడుగుతావే ఇంకా? ఊళ్లోకి పోయావే, చూళ్లేదూ ఎట్టాగుందో?

భార : చూచాన్నాయనా! దారి పొడుగునా పోలీసులు నిల బడి వున్నారు. ఎందుకో ఏమో!

శేష : ఎందుకా? ఏమీ ఎరగన ట్టడుగుతుండావే!

భార : ఎరక్క-కాదులే! దొంగలొచ్చినా, దొరలొచ్చినా పోలీసు కాపలా పెడతారు. ఇప్పుడు వచ్చేది ఎవరా అని? (చాపకోసం వెళ్ళింది.)

శేష : పోవమ్మా! నీ మాటలూ నువ్వూనూ! చిన్న బ్బాయి గారు పది గంటలకంతా వస్తాంటిను. ఆయన మంత్రి అయినాక ఇదేకదమ్మా మొదటిసారి మనూరికిరావటం. అయితే భారతమ్మా, నీకు ముందుగా జాబురాయలే దంటావా!

భార : రాయకపోయినా తెలిసిందిలే!

శేష : తెలిసేనా ఇంకా ఇట్టాగున్నావు! రాయలేదని ఆయన మీద పాదింపటమ్మా! ఆయనకెన్ని పనులో ఏమో! కానీనమ్మా కానీ, కట్టవమ్మా తోరణాలు. మన సేద్రి గాణ్ణి పంపిస్తాగాని వాకిట్లో పందిరేయించు. చిన్న బ్బాయిగారు వస్తున్నారని ఊరంతా ఒకటే కోలా హలంగావుంటే-ఎన్ని పార్టీలు, ఎన్ని డిన్నర్లు-అదిపోతే పోయిందిగానీ ఇంటి నుంచి కాయగూరలు పంపిస్తా కాస్త కమ్మగా వండిపెట్టవమ్మా! ఎవరెన్ని పెట్టినా

కన్నపిల్లి నువ్వు పెట్టిగట్టుంటుందా ? (ఇటు అటు చూచి) అరే మంచంలేదూ ? ఇన్నిళ్ళూ నేలమీదే పడుకుంటున్నా వటమ్మా నువ్వు ? బలేదానివే ! ఒకమాట చెప్పుంటే ఎనిమిదికాడ పూర్కే పడుండాయే .. నవారుమంచం పంపించుడనటమ్మా ?

భార : (ఇదివరకే ఒకటి రెండుసార్లు తనసని మూచుకొంటూ అప్పట్లు చిరుసన్నంతో మూచి ది) శేషయ్యా ! (కాస్త కఠినంగా అన్నది) అదంతా ఏమీ అక్కర్లేదు కానీ నువ్వొచ్చినపని మూచుకో !

శేష : అదేంది భారతమ్మా ! నేనిక్కా దేనికొచ్చానని ?

భార : నువ్వొచ్చింది ఇందుకే అయితే వెళ్ళొచ్చు.

శేష : (దెబ్బతిన్నాడు. తమాయించుకొని) భారతమ్మా ! కోప్పడితే కోప్పడ్డావుగానీ ఇదంతా సూస్తుంటే నాకు మహా పరితాపంగా వుంది. మొదట్నుంచి యీమొండి తనమేగదా నీది. చిన బ్బాయిగారి తప్పేమో ననుకున్నానుగానీ తరవాత తెలిసింది, ఆయన ఇహా లేనట్లు అనుమ్మన్నాడంటగా, ఢిల్లీకి వచ్చి హాయిగా వుండవమ్మా అని. ఆ మాట నిజమేనా ?

భార : నిజమో, అబద్ధమో అవన్నీ ఇప్పుడెందుకులే !

శేష : అదికాదు భారతమ్మా, ఏంది చెప్పు నీకీ ఖర్మ ? నీకేం తక్కువ ? ఎంతకాలమని యిట్లా యీ పూరికొంపలో వున్న - పుడక ఏరితెచ్చుకుని పొట్టపోసుకుంటావు ? కొండంత కొడుకు అమెరికాలో ఢిల్లీలో బంగళాలో కాలుమీద

కాలేసుకుని గడిపేయక– ఏంచమ్మా ఈ అగచాట్లు! పదవమ్మా పద. నామాటవిను. ఇప్పటికి పడ్డకష్టాలు చాలుగాని ఈ వయసులోనయినా కాస్త సుఖపడవమ్మా!

భార : శేషయ్యా, అయిపోయిందా?

శేష : అంతేలే, అబ్బాయిగారి మాటే వినలేదంటే నామాట వింటావా నువ్వు? నువ్వు ఛిల్లీకిపో – యీడనే వుండు. ఏమన్నా జేసుకోగాని యీ రోజుమాత్రం నామాట కాస్త యినవమ్మా. ఇల్లూ వాకిలీ అలికి – ముగ్గులు పెట్టించి, తోరణాలు కట్టించి పచ్చగా వుంచవమ్మా ఇంటిని. ఇందరంవుండి నిన్ను యిట్టా పాడు కొంపలో వుండ నిస్తున్నామంటే ఆయన ఏమనుకుంటాడు?

భార : అదా శేషయ్యా నీ బాధ?

శేష : ఆఁ నాబాధ నీకేం తెలుస్తుందిలే; తలుచుకుంటే గుండె తరుక్కుపోతుంది ఒక్కొక్కసారి. ఎంత సంసారం? ఎంత కమామిషు? దినాణంలాంటి ఇల్లు. దేశం దేశం అని దివాళా తీసిందమ్మా! కాంగ్రెసులోనే కరిగిపోయిందే! పెద్దబ్బాయిగారు తుపాకిగుండు తగిలి బరిగి పోవటం, అచ్యగారు జైలులో వుండగానే క్షయవచ్చి పోవటం, అమ్మాయిగారికి పెళ్ళయిన ఐదోరోజుకంతా అయిదోతనం తీరటం, తినేవాళ్ళు తింటావుంటే, దోచుకునేవాళ్ళు దోచుకుంటూ వుంటే, ధర్మసత్రంలాంటి ఇల్లు హారతి కర్పూరంలాగా హరించుకు పోవటం అంతా కళ్ళకు కట్టినట్లు కనిపిస్తావుందమ్మా. ఇన్ని

కష్టాలకు ఫలితంగా చిన్నబ్బాయిగారు యీ నాటికి మంచి పదవికి వచ్చారు. దేశంఅంతా ఆయన్ను చూచి ఓయబ్బో అంటూవుంటే నువ్విట్లా మండిపోతా వేం దమ్మా నీ చాదస్తంగాని.

భార : ఇంతకీ నీవు చెప్పే దేమిటి శేషయ్యా ?

శేష : చెప్పే దేముందమ్మా ! ఈ దినమన్నా అబ్బాయిగారిని ఇంటికి పిలిపించి నీ చేత్తో యింత అన్నం పెట్టవమ్మా! ఎంతకాలం సాధిస్తావు నీ వైరం. అయినా ఆయన మీదనా నీకు వైరం. ఆయనేం చేశాడని? కమ్యూనిష్టులతో ఏమయినా కలిశాడా ? సోషలిస్టుల్లో జేరాడా? కాంగ్రెస్ కేమైనా ఎదిరేకం అయ్యాడా ? ఏ కాంగ్రెస్ కోసమైతే మీ రింకెప్పుడూ నాశనమయ్యారో ఆ కాంగ్రెస్‌లో నేడుండి దేశంకోసం పాటుబడుతున్నాడు కదా? ఇంకెందుకు చెప్పు నీకీ బాధ? అట్టాంటి ఆయన్ను కన్నందుకు యింకా గర్వించాల్సింది పోయి ఎందుకమ్మా కారాలూ మిరియాలు నూరుతావు? ఆయన లేకపోతే ఈ రోజున కాంగ్రెస్ ఏమయ్యేదని ! కులం గోత్రం లేనోళ్ళంతా ఆ కిరీటాలలో జేరి గుడ్డులాముకుని కుక్కలు చింపిన యిస్తరి చేసుకుంటుంటే యీయన నాదటమ్మా ఆళ్ళనీ యీళ్ళని అంతా పోగేసి అందరినీ ఒక త్రాటిమీద నిలబెట్టుకొచ్చింది ? ఈ నాడు మరల ఏడాంచలమైళ్ళ దూరంనుంచి యీడకు వస్తున్నాడంటే ఊరకనేనా ? మరల యీ ఓట్లన్నీ ఎట్టాగొట్టా పోగేసి కాంగ్రెసును

నిలబెట్టగలనికదూ? అసలాయనే లేకుంటే యీళ్ళు
జేసిన పనులకు ఎవడు బాధ్యుడు? యింటుండావా?

భార : (వచ్చే కోపమంతా అణచుకుని) శేషయ్యా ఎందుకు
నన్ను రెచ్చగొడతావు! నీతో వాదించటానికి నేను
సిద్ధంగాలేను, నీవు వెళ్లు.

శేష : అయితే రాకరాక అబ్బాయి వస్తానుంటే ఆయన
ముఖమయినా చూడకుండా పంపిస్తావా? యింతటికో
ఆయన్ని బదులుకుంటావటమ్మా?

భార : ఎందరినో ఎన్నడోనో, బదులుకున్నాను. అవసరమయితే
బాడిని కూడా బదులుకుంటా.

శేష : సరే నీయిష్టం. అట్టాఅన్నాక నేను చెప్పేదేముంది.
వస్తా. (పోబోతున్నాడు)

భార : శేషయ్యా!

[శేషయ్య ఆగాడు.]

భార : నువ్వొచ్చింది యీ పనిమీదేనా?

శేష : ఏందబుమ్మ అట్టం అడుగుతావ్.

భార : ఏంలేదు. ఇంత చిన్న విషయంకోసం నీ యంత పెద్ద
మనిషి యిక్కడికు రావటంలేదు...?

శేష : బాబీ! నీ దెప్పుళ్ళకోసం కని, యింత చిన్నదే యిట్టా
చెప్పొచ్చారెదే? ఇంక పెద్ద విషయాలు చెపితేమాత్రం ఏం
లాభం?

భార : ఊహు! పోనీ చెప్పరాదా-అదేదో.

శేష : ఆఁ, ఎందుగలే. అసలే నీ మనసు బాగుస్నట్లులేదు. అందులో అమ్మా – కొడుకు ఏదో అనోన్యంగా ఉన్నప్పుడు చెప్పొచ్చుగాని...

భార : ఫరవాలేదులే చెప్పుశేషయ్యా.

శేష : ఎందుకూ, నువ్వేమైనా మంచికయినా చెడ్డకయినా ఆవుసముఖమే చూడనని భీష్మించుకుని కూర్చుంటివే?

భార : మంచికయితే ఎప్పుడూ సిద్ధమే శేషయ్యా.

శేష : ఆఁ! మంచిగాక నీకో యింకేమి చెప్పుతానమ్మా! నీ సమాచారం తెలవదూ? నువ్వేమయినా అట్టా ఇట్టా మనిషివా అచ్చాదాసులు చిప్పలకాకి.

భార : ఇంతకూ ఏమిటో చెప్పరాదూ?

శేష : చెప్పమంటా?

[భారతమ్మ ఒకి చిన్నకవ్వు కవ్వుతుంది.]

శేష : ఏంలేదు భారతమ్మా. మన చెరువులో తట్టుభూమి వుంది చూశావా?

భార : ఆ. ఇరవై ముప్పై ఎకరాలు వుంటుందికదూ?

శేష : ఆఁ! అంతేమరి. ఊళ్ళో కొంచెం మహాగావుంటే పది ఎకరాలు వుంటదేమో లే.

భార : ఊఁ.

శేష : దానికి నేను అట్టే పెట్టుకున్నానమ్మా. కర్నూలుదాకా పోయి ఏదో తెంటాలుడి సరేసనించుకొచ్చా. ఈ ఎదవలు మాలోళ్ళున్నారే. వీళ్ళు పెట్టారు దానికి పెటకం. ఇప్పుడెవ్వారం కొంచెం ఎదురుతిరిగింది. ఏనా

యీ ఎదవలు ఏంజేసుకుంటారు చెప్పు ఆ భూమి తీసుకుని? తినటానికి తిండే కరువయితే సాగుబడి చేసుకోవాలంటే యిష్టనాలకు మొదలుకొని అన్నిటికీ మన దగ్గరకే రావాలనే! ఎందుకు జెప్పు యీళ్ళకు? అందుకనే నేను ఏమంటానంటే భూమి మనపేర పట్టా గాని, అమీన సాగుబడికి ఏట్టా వాళ్ళనుగాదని మనం ఇక ఎక్కడికీ పోయేది లేదుగదా? చేసుకుంటారు; బతికిపోతారు. ఏమంటా?

భార : నువ్వు అనేది అంతాఅను; తరువాత చూద్దాం.

శేష : అదిగాదు భారతమ్మా; అసలు తగాదా ఎక్కడంటే యీ కమ్యూనిష్టులున్నారు చూశా! యీళ్ళకి యింకెక్కడా గుక్కతిరక్క యీ మాలాళ్ళతో కలిశారు. ఇక దొలిచింది సురుగు వాళ్ళతలల్లో. ఇప్పుడు వాళ్ళ కూసే కూతేందో తెలుసా? ఏబయి ఎకరాల కంటే ఎక్కువ ఎవరికీ వుండగూడదట! ఇన్నాన్యాయం? పెద్దోళ్ళు ఎప్పుడో సంపాయించినదంతా వదులుకుని నెత్తిన గుడ్డవేసుకుని పోవాలట- అదీ దరువు. రాసిన పేరు చదవనురాని ఎదవలకు పట్టాలలో పేర్లు రాసుకోవటం ఎందుకు? యింటుండా! కనక నీవుజేయాల్సింది ఏమీలేదు. అబ్బాయిగారితో యిదంతా కమ్యూనిస్టుల ఆట అనీ, కాంగ్రెసును పడగొట్టటానికి ఎత్తుఅనీ, ఒక్కమాట చెపితేచాలు. చమడాలు ఒలిచేస్తాడు. ఇంకో రహస్యం చెప్పమంటా! నే నీ మధ్య వాళ్ళను కదిలించి చూశా! క్రిందటి ఎలక్షన్లో వున్న

ట్టున్నారనుకున్నా వేమో ! పూర్తిగా మారిపోయారు. ఆళ్ళ లైనంతా చూస్తావుంటే ఆ గూడెంనుంచి ఒక్క-ఓటు మన కాంగ్రెస్‌కి వచ్చేటట్టుగా లేదు. ఆఁ, అట్టాంటప్పుడు అసలు ఎందుకు యివ్వాలి వాళ్ళకు పట్టాలు; దూలబట్టా ! అదీ నా పాయింటు.

భార : (ఇంతసేపు ఓపిక పట్టింది. ఇంక భరించలేక) శేషయ్యా! నడు బయటికి ! ఈ కుళ్ళు నా యింట్లోకి తీసుకురాకు. ఈ కుట్రలు, కుయుక్తులు, రాజకీయాలలో నాయిల్లు పాడు చెయ్యకు, వెళ్ళు.

శేష : (పాక్‌తిని) భారతమ్మా !

భార : వెళ్తావా, లేదా ?

శేష : (వెళ్ళిపోతూ) నేను జెప్పలా నీ మనసు మనసులో లేదని. మళ్ళా వస్తా లే (వెళ్ళాడు)

భార : (అలాగే కాసేపు చూసింది. తిరిగి గాంధి విగ్రహం దగ్గరకువెళ్ళి మోకరిల్లింది) బాబూ ఏమిటి యీ రాజకీయాలు; నాబిడ్డ మంత్రి కావటంవల్ల వచ్చిన మహా పాపమా యిదంతా ? ఏమయిపోయింది తండ్రీ యీ దేశం ? (బైట అమ్మగారూ, అమ్మగారూ అని కొన్ని కంఠాలు.) ఎవరూ !

బయట: మేమేనమ్మా ! మాలోళ్ళం !

భార : (లేచి గబగబా వాకిలిదాకా వెళ్ళి) ఏమిట్రా ! ఏమిలా వచ్చారు ? రండి, లోపలికిరండి.

బయట: ఒద్దులే అమ్మా; యీడనే వుంటాం.

భార : ఛీ, వెధవల్లారా, రండిలోపలికి (అంటూ తను లోపలికి వచ్చింది. వెనకాల వాళ్ళూ వచ్చారు.) ఏరా గంగులూ ! ఇందరిని వెంటబెట్టుకొచ్చావు ?

వాళ్ళు : అమ్మా మీరే రచ్చించాలి. మా సిల్లా, మేకా కాపాడాలి (అంటూ అందరూ ఒక్కసారిగా ఆమె కాళ్ళమీద పడ్డారు)

భార : (కంగారుగా) ఏమిరా ! ఏమిరా యిదంతా ? ఏ మొచ్చిందిరా యిప్పుడు ? చెప్పండి.

వాళ్ళు : ఏముందమ్మా; దిక్కులేని అనాథులమై పోయాం. ఇం కీ వూరొదిలి ఏడకన్నా పోవాల్సిందే, యీడ బతకలేం తల్లీ.

భార : ఏమైంది ! తాపీగా చెప్పండిరా.

ఒకడు: సెప్పరా సిన్నోడా !

చిన్నో : ఏం లేదమ్మా, సెరువుకు ఎగువన పాతికెకరాల బీడు పడుంటే అందరం కలసి నానాతిప్పలూపడి దాన్నొక దారికి తెచ్చుకున్నాం ; ఫరవాలేదులే పైసు పెట్టుకుంటే బతికిపోతాం అని అనుకొంటూ వుండగానే అది కాస్తా ఎగరదన్నుకు పోయారు.

భార : ఎవరు ?

చిన్నో : అంతా మనోళ్ళేనమ్మా. ఆ శంకరయ్యేమో ఎప్పుడో జైలుకు పోయాడనీ, ఈ శివకామయ్యేమో సిన్నప్పుడెప్పుడో సత్తాగెహాల్లో ముప్పైరూపాయలు జరిమానా కట్టినాడనీ, అట్టా యిట్టా జెప్పి, ఆళ్ళకు

యిళ్ళకు పంచిపెట్టేశిరి. అది పోతేపోయే. ఆ పెంట దిబ్బ లవతల పాకలేసుకు పడుంటే ఆ ముండమోపి నేలంతా తనదేనని ముత్యాలయ్య అర్జీ పెడితేనో దానికే తలాడించిరి. మొన్న పొద్దునే ఆయనొచ్చి లేస్తారా, వస్తారా అని ఆగమాయించి అందరినీ చెప్పి కిందజేర్చి డామారాము. ఇంకెట్లాగమ్మా యీ వూళ్ళో బ్రతికేది ?

ఒకడు: ఒరే! యింకొకటి మరసినావు గదంటరా ?

చిన్నో: ఊఁ, చెప్పింది చాల్లే.

ఇంకో : పోరా. (ముందుకు వొంగుకొచ్చి) ఇది కొంచెం యినండమ్మా; యింతకన్నా అన్నాయం ఏమన్నా వుండేమో. తాతలకాలంనుంచి పండినా పండకున్నా, పస్తులుండయినా శిస్తులుకట్టుకుంటూ ఆకొలుభూములిల్ని నమ్ముకుని పడివున్నాం. ఇప్పుడేదో కాలవలొస్తాయని, బంగారం ముద్దలు పండుతాయవీ ఆశపడి, అడలగొట్టి ఆ కాస్తా లాక్కపోయిరి. ఎతవి అట్టాపోతే కొత్తవి యిట్టా కొట్టుకుపోతే, కొలున్నులేక కొంపలేక ఎట్టా బతకాల చెప్పండమ్మా. ఈ అన్నాయానికి అడ్డూ పడ్డూ వుంటదా? వమ్మన్నేమయినా బతకమంటారా, కట్టకట్టుకొని చావమంటారా ?

భార : ఇదంతా నాతో చెప్పితే నేనేం చెయ్యగలనురా మీకు? నామాట ఎవరు వింటారురా ?

చిన్నో : ఏమోనమ్మా, యింతూరులో యినిపించుకునే మా రాజే కరువైపోయాడు. మీరు కాదంటే మేమేం

చెయ్యం? మీ కాలంలో మమ్మల్ని కడుపులో దాచుకుని కాపాడారు. ఇప్పుడు చిన్నయ్యగారు పెద్దమంత్రి అయిపోయారంట; ఆయనకు తెలిసే యియన్నీ జరుగుతున్నయ్యంట. కటకటలాడే కరువు రోజుల్లో మాకు కూడుపెట్టి కాపాడారు. మీ కడుపునపుట్టినబిడ్డ యిట్టా చేస్తున్నాడంటే ఎట్టా నమ్మమంటారు? నమ్మలేకనే ఆమడదూరం స్టేషన్‌దాకాపోయి అర్జీ యిచ్చుకుందామంటే ఆయనదగ్గరకు జేరనీయకుండా దరిమికొట్టిరి. ఈడకొచ్చినపుడన్నా చూత్తాడనుకుని ఆ కాయితం తపాల్లో ఏసివచ్చాం. ఇయ్యాల యీడకొత్తన్నాడంట. పోగాములు చూస్తే మునసబయ్య నడిగితే "పోండిరా. ఆయనకు ఏడది తీరిక" అంటాడిస్పుడు. ఎట్టా సచ్చేది? మీరన్నా సెపుతారేమోనని మీ కాడకొచ్చాం. మీ బిడ్డకు మీరు సెప్పకపోతే మరెవరు సెపుతారమ్మా? మీరు కాదంటే మేమందరం మీకళ్ళెదటే యీడనే పడి చస్తాం, చెప్పండి ఆ మాటన్నా.

భార : గంగులూ! (అలాగే నిశ్శబ్దంగా ఉంది; 'కటకటలాడే కరువు రోజుల్లో మాకు కూడుపెట్టి కాపాడారు మీరు.' 'మీ కడుపునపుట్టిన బిడ్డ మమ్మల్ని యిట్టా జేస్తున్నారంటే ఎట్టా నమ్మమంటారు. మీ బిడ్డకు మీరుచెప్పక పోతే ఎవరు సెపుతారమ్మా!' ఈ మాటలు ఆమె చెవుల్లో ప్రతిధ్వనిస్తున్నాయ్. కళ్ళనీళ్ళు బొటబొటా రాలినయ్) గంగులూ, మీరందరూ వెళ్ళండి. నేను చెపుతా.

[భారతమ్మ కళ్ళవెంట నీళ్లుకారటం గమనించారు. ఆమె బాధ గుర్తించారు]

వాళ్ళు : వస్తామమ్మ ! (అందరూ వెళ్ళబోతున్నారు)

భార : గంగులూ !

గంగు : అమ్మా !

భార : శేషయ్య మీ దగ్గరకు వచ్చాడా యీ మధ్యన.

గంగు: వచ్చాడమ్మా.

భార : ఏం మాట్లాడాడు ?

గంగు: మాట్లాడే దేముందమ్మా. మరల ఓట్లకోసం కాకుంటే మాకాడికొచ్చేవాడా ? మా తరపున ఆయనే మాట యిచ్చాడంట కాంగ్రెస్‌కి ఓటిస్తానని. ఆ మాట సెప్పి, ఆర్డరేసి పోదామనుకున్నాడు.

[భారతమ్మ అలానే స్థాణువుగా కూలబడి వుంది. జయ జయ ధ్వనాలు, మేళాలు, బ్యాండు కోలాహలంగా దూరంగా వినిపిస్తున్నాయి. క్రమంగా దగ్గరకొస్తున్నట్లు బిగ్గరగా వినిపిస్తున్నాయి]

భార : మీరేమన్నారు ?

చినో్న : అనేదేముంది. నిముడు వేసిందానికి నెత్తిమీద సెయ్యెట్టిరి. ఇక యీ యేడే యెయ్యాల ! దేనికీ మేమింతోరకు ఏమీ అనుకోలా, అందరం కలసి ఆలోచించుకొని చెప్తామన్నాం.

భార : అంతేలేరా ! ఆలోచించాల్సిన అవసరం ఏర్పడింది. ఆలోచించే చేయండి.

గంగు: వస్తామ్మా ! (అందరూ వెళ్ళారు.)

["జై జగన్నాథంగారికి జై, గాంధీ మహాత్మాకూ జై, జవ్వారీ లాల్ నెహ్రూకు జై" అని నినాదాలు. భరింపరానంతి బిగ్గరగా దగ్గరగా యీ శబ్దాలు హెచ్చినయ్. భారతమ్మ గబగబా వాకిలి దగ్గరకు వెళ్ళి బైటకు చూసింది. ఇక మాడలేకపోయింది. దబాలున తలుపు మూసింది. వెనక్కు తిరిగి గాంధీ విగ్రహం దగ్గరకొచ్చింది. "బాపూ" అంటూ చుతకిలబడే ముఖాన్ని చేతులతో కప్పుకుంది. ఒకటి రెండు నిమిషాలు అలాగేవుంది. బుసుట తలుపుతట్టిన చప్పుడు. మెల్లిగా లేచి.....]

భార : ఎవరూ ? (వెళ్ళి తలుపు తెరిచింది) ఎవరు నాయనా ?

అతను: జగన్నాథంగారు పంపారమ్మా.

భార : (వెంటనే ఏమీ మాట్లాడక ఆవేశాన్ని చంపుకుని) ఏం ?

అతను: మిమ్మల్నొకసారి పిలుచుకు రమ్మన్నారమ్మా.

భార : నన్నా ! ఎక్కడున్నాడు ?

అతను: జోగయ్యగారి నగరిలో.

భార : నగరిలో ! నగరిలో వున్నాడా ? అంతకన్నా నరకంలో వుండలేకపోయాడూ! వెళ్లు. రాననిచెప్పు. వెళ్లు.(కాలు కాలిన పిల్లిలా ఇల్లంతా తిరుగుతూ మాట్లాడుతూంది) నా బిడ్డా వాడు! నా కడుపున పుట్టినవాడేనా ? అంద రిలోపాటు వాడూ పోయివుంటే ఎంత బాగుండేది ! నాకీ దుఃఖం వుండేదా? (గబగబా వాకిలిదాకా వెళ్ళి) నగరులో వున్నాడా ! సిగ్గులేదట్రా వాడికి. బ్లాక్ మార్కెట్‌లో వ్యాపారంచేసి, జనాన్ని పీక్కుతింటుండే ఆ జోగయ్య ఇంట్లో ఎలా అడుగు పెట్టాడురా వాడు.

మంచినీళ్ళయినా ముట్టుకోకూడదని మహా పాపిష్టికొంప కదరా అది. నెళ్ళు, రానని చెప్పు. నెళ్ళు. (లోపలికి వచ్చింది. కాస్త ఒక్కక్షణం తటపటాయించి, మళ్లా వాకిలివైపు పరుగెత్తుతూ) ఇదిగో అబ్బాయ్! యిలారా, వాడిగోచెప్పు. నేను చెప్పానని చెప్పు. వాడికి కన్నతల్లి వుందని ఏమాత్రమన్నా జ్ఞాపకంవుంటే వాణ్ణే యిక్కడికి రమ్మను. అదీ నాకోసంకాదు. వాడికోసమూ కాదు. ఎందుకయినాసరే ఒకసారి వచ్చిపొమ్మను, అంతే. (ఉద్రేకంలో బాగా అలసిపోయింది, తలుపువేసింది. మెల్లగా కాళ్ళీడ్చుకుంటూ వచ్చి చరఖా దగ్గర కూలబడింది. ఆవేశం బాగా చల్లారింది. తమాయించుకొని రాట్నం తిప్పుతూంది. బయట లౌడ్ స్పీకర్‌లో మొదట జయజయ ధ్వానాలు, తరువాత కరతాళ ధ్వనులు. లౌడుస్పీకరులో ఒక కంఠం)

ఒక కంఠం : సోదర సోదరీమణులారా! ఈనాడు మనకు పర్వదినం. ఎందుచేతనంటే మనవూళ్లో పుట్టి, మనవూళ్లో పెరిగి, మనమధ్య తిరుగుతూండిన శ్రీ జగన్నాథంగారు యీనాడు ప్రభుత్వంలో ఉన్నతపదవిలో వున్నారంటే మనమెంతో సంతోషించవలసిన విషయం. ఈయొక్క జగన్నాథంగారు వున్నారే, వీరు ఇన్నేళ్ళ తరువాత మనవూరికి, కాదు వారివూరికి వస్తున్నారంటే యీరోజు పర్వదినం కాదా? చెప్పండి. ఈయొక్క జగన్నాథంగారిని గురించి మీకు నేను ఎక్కువగా చెప్పటంవుందే అది అనవసరం. వీరి కుటుంబం స్వాతంత్ర్య

పోరాటంయొక్క దీనిలో సర్వస్వం ధారపోసింది. ఈ యొక్క సంఘటన నాకు బాగా జ్ఞాపకముంది. ఒక నాడు నేను కళ్ళారా చూశాను. వీరింటియొక్క బట్టలకొట్టులోవున్న ఎలుకలు సీమగుడ్డ లన్నింటినీ చెత్తా చెదారముగా కొట్టివేసి, ఖద్దరుబట్టలయొక్క జోలికే పోలేదు. పూర్వం కుందేలుయొక్క ధైర్యాన్ని చూచి, ఆ స్థలంయొక్క మహిమను గుర్తించారట విద్యారణ్య స్వాములవారు. అట్లాగే యీ యొక్క ఎలుకలయొక్క దేశభక్తిని చూచి, మనం వీరికుటుంబం యొక్క గొప్పతనాన్ని తెలుసుకోవచ్చు. అంతటి దేశభక్తి పూరితమైన కుటుంబములో జన్మించిన యీ యొక్క జగన్నాధంగారు నేడు ఎన్నికల ప్రచారంకోసం ఆంధ్రదేశ పర్యటన ప్రారంభించారు. వారు కమ్యూనిస్టు ప్రమాదాన్ని గురించి, మన కర్తవ్యాన్ని గురించి ఉపన్యసిస్తారు. మీరందరూ నిశ్శబ్దంగావుండి చివరి దాకా యీయొక్క ఉపన్యాసం వినాలని మాయొక్క కోరిక. (కరతాళాలు, అది సమసిన తరువాత ఒక పాడిపద్యం, తరువాత జగన్నాధంగారి కంఠం.)

జగ : సోదరీ సోదరులారా! ఈ నియోజకవర్గానికి శ్రీ శ్రీ రాజా మహేంద్ర వీరవెంకట భూపాల్ రావుబహద్దూరు గారిని కాంగ్రెసుతరఫున నిలబెట్టాం. వారికే మీవోటు యివ్వాలని ఖచ్చితంగా చెప్పటానికే యింతదూరం వచ్చాను. కొందరు ద్రోహులు ఆయన జమీందారని, జస్టిస్ పార్టీమనిషని, పోయిన ఎలక్షన్లులో కాంగ్రె

నుగో పోటీచేశాడని ప్రచారం చేస్తున్నారు. అవన్నీ నిజమే. అయినా అవి మీరు మరచిపోవాలి. ఈనాడు కమ్యూనిస్టులను ఎదుర్కోవాలంటే, ఎన్నికలలో గెలవాలంటే అంతమాత్రపు వాళ్ళైతే తట్టుకోలేరు. ఆ మాత్రంస్తోమతగలమనిషి కావాలనే నిలబెట్టాం. ఇంకో రహస్యంచెప్పాలి. ప్రఖ్యాత గాంధీజ్యోతిష్కుడికి వీరి జాతకంచూపించాం, వీరు ప్రధానమంత్రిఅయ్యేయోగం వుందని గట్టిగాచెప్పారు. అందువల్లనే వీరిని నిలబెట్టాం. వీరు జమీందారన్న ది మరిచిపోండి. వ్యక్తులను చూడకండి. కాంగ్రెసు మహాసంస్థను చూడండి; కాదంటే నన్ను చూడండి. కాంగ్రెసు మహాసంస్థ మీకు తెలియంది కాదు. బ్రిటిష్ప్రభుత్వంతో హోరాహోరిగా పోరి, శాంతి సమరం సాగించి, ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి, ఎంతో త్యాగంచేసి, స్వాతంత్ర్యం సాధించి ఈ నాటికిరామరాజ్యం స్థాపించింది కాంగ్రెసు మహాసంస్థే.

ఒకడు: అయ్యా! అదంతా మాకు తెలుసు. మిమ్మల్ని ఒక్క-విషయం అడగదలచుకున్నాం. దయచేసి జవాబు చెప్తారా.

మంత్రి: ఎవడ్రా వాడు!

ఒకడు: నేనయ్యా. పోయినసారి మీకు ఓటిచ్చి గెలిపించిన ప్రజల్లో ఒకడిని. దయచేసి ఒక్క-విషయానికి జవాబు చెప్పండి.

మంత్రి: మీరు చెప్పేది నాకు వినపడలేదు. కనుక జవాబు చెప్పే అవసరం లేదు.

అందరు: చెప్పాలి. చెప్పితీరాలి. చెప్పాలి.

కంఠం: సోదరులారా చెప్తాం. చెప్తాం. గాంధీమహాత్ముడు మనకు నేర్పిన ఆ యొక్క అహింసాసిద్ధాంతం మరచిపోకండి; ప్రశాంతంగా అడగండి.

ఒకడు: అయ్యా! కాటూరు సంఘటన అందరికీ తెలిసిందే. ఆడా మగా తేడా లేకుండా బట్టలూడదీయించి నడిబజార్లో నడిపించారు. కొరడాలతో కొట్టారు. అమాయిక ప్రాణాలను ఆహుతిచేసుకున్నారు. ఇంతటి దౌర్జన్యం ఏ దేశంలోనైనా, ఎప్పుడైనా ఏ ప్రభుత్వమైనా జరిపిందా? సామ్రాజ్య వాదులైన బ్రిటీష్ వారి పరిపాలనలోనైనా యింతటి ఘోరం జరిగిందా అని అడుగుతున్నాను.

మంత్రి: ఎవడా అల్లరిచెదవ! గెంటించండి వాడిని.

ఒకడు: అడిగితే గెంటిస్తారు. ఇంకా అడిగితే కాల్చేస్తారు. అంతేకదా మీరు చేసేది. అమాయకుడైన పిచ్చయ్యను ఏంచేశారు. ఏ పార్టీలతో రాజకీయాలతోనూ సంబంధం లేనివాడు. వ్యక్తిగతంగా మీకున్న మన స్పర్ధలతో అకారణంగా కాల్చి చంపేశారు. అతను చేసిన నేరం ఏమిటి చెప్పండి.

అందరు: అవును. అన్యాయం. దౌర్జన్యం. చెప్పండి. జవాబు చెప్పండి.

జగ : ఇలాగే అల్లరిచేశారా! మిమ్మల్ని అణిచేమార్గం మాకు తెలుసు. దేశశాంతికి, ప్రజాశాంతికి భంగం కలిగించే ఎవరినైనా సరే ప్రభుత్వం సహించదు.

జనం : ఓయబ్బో! ప్రజాశాంతట [illegible] మేమంతా ఎవరం?
ప్రజలంకామూ! ప్రజలే అడిగిమరీ [illegible] చెప్పండి?

జగ : మీరు ప్రజలుకాదు. అల్లరిమూక.

జనం : ఏయ్ ఏం కూశావ్?

జగ : దౌర్జన్యానికి దిగారా! ప్రభుత్వం నరసింహావతారం దాలుస్తుంది. ద్రోహాల్ని కాల రాచేస్తుంది. అవుసర మైతే ఆయుధబలం వినియోగించటానికి వెనుదీయం. దౌర్జన్యానికి దౌర్జన్యమే; అహింస అంటూ ప్రభుత్వం పడివుండదు. అహింస అని వూరుకునేకాలం పోయింది.

భార : (ఇంట్లో ఇదంతా విన్నది. నఖశిఖపర్యంతం వణికిపో యింది. కళ్లునిప్పులు చెరుగుతున్నాయి. పెరుగుతూన్న ఆవేశాన్ని, సభలో రేగుతున్న ఆందోళనను అను సరించి ఇక్కడ రాట్నం వేగం పెరుగుతూంది. ఇక భరించలేక చప్రుమని లేచింది. రాట్నం మాత్రం విష్ణుచక్రంలా తిరుగుతూంది. ఆమె చరాలున వాకిలి తలుపు తెరచి, వెర్రిగా అరచింది) ఆపరా దొర్భా గ్యుడా, ఆపు! నీ వెధవ కూతలు ఆపు. అహింసకు కాలం పోయిందా, ఇంకా కాలం పోలేదు. ఎప్పటికీ పోదు. (బయటగోల అణిగింది. భారతమ్మ పాతాళానికి క్రుంగిపోయింది. మనిషిలా మెల్లగా తిరిగి లోపలికి వచ్చింది. తనలోతాను గొణుక్కుంటూ వుంది.) నీడెందుకింకా బ్రతుకుతున్నాడు? నా కడుపులో యీ చిచ్చు పెట్టటానికా? ఎందుకు? ఈ క్షుద్రాన్నంతా చూడకుండా నేనైనా పోరాదూ? (కూలబడి పోతుంది)

ఒకడు: అమ్మా అమ్మా! బాబుగారు వస్తున్నారు.

[ఇంతలో ఇంకొకడు ఒక మడతకుర్చీ తీసుకువచ్చాడు. దాన్ని అక్కడ వేయబోతాడు. భారతమ్మ చూసింది.]

భార : ఎందుకురా అది?

వాడు: అయ్యగారి కమ్మా.

భార : తీసుకుపో!

వాడు: (జంకుతున్నాడు.)

భార : (గట్టిగా) పో, బైటికి. తీసుకుపో, ఊఁ.

వాడు: (కుర్చీ తీసుకుపోతాడు.)

[మొదట వచ్చినవాడు చేతులుకట్టుకుని నిలుచున్నాడు. కాసు హోరున్, చాలాసార్లు "తప్పుకోండి- తప్పుకోండి"అని కేకలు. జగన్నాథం వస్తున్నాడు. గడపదగ్గరుండగానే జగన్నాథం తుమ్మాడు. ప్రక్కన వున్నవాడు టవలు అందించాడు. జగన్నాథం మూతి తుడుచుకుంటూ వచ్చాడు. మనిషి బాగా నిమ్మ పండులాగా నిగనిగలాడుతున్నాడు. కాయకల్పం చేయించుకున్నవాడిలా వున్నాడు. క్షీర్వాణీ, ఘర్వా, ఖద్దరుటోపీ యిదీ అతని వేషం.]

జగ : ఏమమ్మా! ఎలా వున్నావు!

భార : (ఏమీ జవాబివ్వకుండా వాకిలిదాకా వెళ్ళి బైటికి అటూ ఇటూ చూసి తిరిగివస్తూ, చేతులుకట్టుకుని నిల్చున్న అతనితో) అబ్బాయ్! నువు కాస్త అవతలికి వెళ్ళు. (అతను వెళ్ళాడు.) ఆ పోలీసులెందుకురా అక్కడ?

జగ : ఏదో వుంటారులే అమ్మా. వచ్చీరాకముందే మొదలు పెట్టావూ? ఇదిగోమ్మా! నిన్నొక విషయం చివరి సారిగా అడిగిపోదామని వచ్చాను.

భార : నేనూ, నిన్నొక విషయం చివరిసారి అడుగుదామనే పిలిపించాను.

జగ : అయితే ఢిల్లీకి వస్తావా?

భార : ఢిల్లీకివచ్చి నే నేం చేసేదిరా? నన్నే దేశానికి పంపు తావు-రాయబారిగా?

జగ : సరేలేమ్మా! ఎప్పుడూ నీతో వుండేగోలే? మా ప్రభుత్వమన్నా, మేమన్నా నీకు పరిహాసమైపోయింది. అందరిలాగా నువ్వేమన్నా రాజకీయాలు తెలియని దానివా సభాయించడానికి! రాజకీయాలు నీరక్తంలో యింకిపోయాయి. నువ్వంటూనే వుంటావు, నేను పడుతూనేవుంటాను. కానీ నువ్వు బయల్దేరి వచ్చేయమ్మా! ఈ బాధలన్నీ నీ కెందుకు! నలుగురూ నన్నంటున్నారు ఇంత పెద్ద నాయకుడ్డానాడుగాని కన్నతల్లి కింతతిండి పెట్టలేదని.

భార : నన్నూ అంటున్నారురా, కన్నతల్లిగావుండి కొడుక్కి-ఆ మాత్రం మంచీ చెడ్డా చెప్పలేకుండా పోతూందని.

జగ : ఏమిటమ్మా ఆ మంచీ, చెడూ? ఎవరు నిర్ణయించేది? ఎవరు ఎవరికి చెప్పేదీ? అయినా నీతో వాదించటానికి నాకు తీరికలేదుగాని.

భార : ఏం, టీ పార్టీవుందా? డిన్నరుందా?

జగ : అమ్మా, నువ్వనవసరంగా నన్ను బాధపెడుతున్నావు. ఇదే యింకొకరంటే బాగా జవాబు చెప్పేవాడిని. నీకేదో రాజకీయాలు తెలుసుగాని, అందులోవున్న డొంకతిరుగుళ్ళన్నీ అర్థంకావు. నువ్వింకా సత్యకాలం మనిషిలా ముక్కుకు సూటిగా పోతామంటే వీల్లేదు. దేశభక్తిఅని కళ్ళుమూసుకొని నిప్పుల్లో దూకితే ఏం లాభం ?

భార : పోనీలేరా ! మీరు పూలల్లో పడుకుని, మిమ్మల్ని నమ్ముకున్న ప్రజల్ని నిప్పుల్లో దూకించండి.

జగ : సరేలేవే ! నువ్వు చచ్చేదాకా యింతే ! నువ్వు మారవు. మరి నేను వెళ్లొస్తా.

[ఇంతలో ఒకడు వచ్చాడు]

వాడు: పోగ్రాం సరిగ్గా ఆరుగంటలకని మునసబుగారు చెప్పి రమ్మన్నారయ్యా.

భార : ఏం పోగ్రాం నాయనా !

వాడు: విజయలక్ష్మీ క్లాఫీక్లబ్ ప్రారంభోత్సవం అమ్మా.

భార : ఊహుఁ ! చాల ఘనకార్యమే. (అంటూ చురుగ్గా చూచింది జగన్నాధంవైపు)

జగ : వస్తానమ్మా !

భార : బరే అయిదునిమిషాలుండు నీకో మాట్లాడాలి (ఆజ్ఞాపించింది)

జగ : (వచ్చినవాడితో) వెళ్ళి చెప్పవోయ్ వస్తున్నామని. (వాడువెళ్ళాడు) ఊఁ, చెప్పమ్మా ఏమిటో !

[అంటూ ఇటూ, అటూ యిల్లంతా కలయచూచి స్టూలుమీద వున్న విగ్రహాన్ని క్రిందికుదింపి కూర్చున్నాడు, ఆస్టూలుమీద]

[భారతమ్మ చాలా నిశితంగా చూస్తుంది.]

జగ : చెప్పవేం !

[భారమ్మ పలకలేదు; అలాగే చూస్తుంది.]

జగ : (ఆ చూపులకు మాడిపోయాడు. తను చేసినపని గుర్తించాడు. సర్దుకుంటూ లేచాడు.) కానీయమ్మా చెప్పు మరి !

భార : మనవంశం ఎట్లా వుండేదో, ఇప్పుడెట్లా అయిందో, ఎందుకిలా అయిందో నీకు జ్ఞాపకముందా ?

జగ : బాగా జ్ఞాపకముందమ్మా.

భార : ఒకసారి గాంధీమహాత్ముడు మనయింట్లో విడిదిచేశాడు. అప్పుడు నువ్వు ఆయన్ని "తాతా ఒక్క-సారి నవ్వు" అని అడిగావు. పది రూపాయలు యిస్తే నవ్వుతా నన్నాడు. చేతిలో మురుగులూసి యిచ్చేశావు. నిన్నాయన ఆశీర్వదించారు. ఏమనిఆశీర్వదించారో గుర్తుందా?

జగ : లేకేమమ్మా; ఇదంతా ఆయన ఆశీర్వాదమేగా ?

భార : హుఁ ! మీ అన్నయ్య సత్యాగ్రహంలో తుపాకికి గుండె చూపాడు. పోలీసులు కాల్చేశారు. ప్రాణాలు వదుల్తూ నీతో, నాతో ఏమిచెప్పాడో గుర్తువుందా ?

జగ : ఇప్పుడదంతా ఎందుకమ్మా.

భార : ఎందుకో కాదు. భవిష్యత్‌కు మంచి బాట వేసుకోవాలంటే, గతం జ్ఞాపక ముండాలి.

జగ : ఆ కాలాలు వేరమ్మా!

భార : కాలంలో ఏముందిరా? మతులు చెడి మనం మారాం గానీ, కాలం అలాగేవుంది. మంచికెప్పుడూ కాలం వుందిరా.

జగ : అదంతా వట్టి పిచ్చిమాటలమ్మా. అంతర్జాతీయంగా పరిస్థితులు అల్లకల్లోలమైపోతున్నాయి. ప్రపంచమంతా ఒక మహాప్రవాహంగా ఎక్కడికో కొట్టుకొనిపోతోంది. ఈ మహాప్రవాహంలో మన మెంత? మొన్న మొన్న పుట్టిన వాళ్ళం. ఆ ప్రవాహాన్ని ఎదురీదమంటే కాని పని. ఊరికే ఇక్కడ కూర్చొని కబుర్లు చెప్పినట్లు కాదు. ఒక్కొక్క సమస్య కొండలా నెత్తినపడుతూంటే తప్పించుకుని వూపిరితిప్పుకునేప్పటికి తలప్రాణం తోక కొస్తూంది. ఓర్వలేని వెధవలు...

భార : జగ్గూ, (క్షణం నిశ్శబ్దం) చేతలుమాని మాటలు నేర్చారురా మీరంతా. అందుకే, మహాత్మ్మ డానాడు స్వరాజ్యం రాగానే అన్నాడు, ఇక కాంగ్రెసును రద్దు చెయ్యండి అని. ఆయనకు బాగా తెలుసు. మనం ఆందోళన చేయటానికి అలవాటు పడ్డాంగాని పరిపాలనకు పనికిరామని...అదికాదురా, మిమ్మల్ని ప్రజలు ఎన్నుకున్నది అంతర్జాతీయ పరిస్థితుల్లోపడి కొట్టుకోటానికా! ఇప్పుడు నువ్వు ఆ జోగయ్యకొంపలో దిగటానికీ, మాలవాళ్ళు చచ్చిచెడి సాగుచేసుకున్న భూముల్ని మీలో మీరు పంచుకోటానికీ, ముత్యాలయ్యకు మీ మద్దతుయిచ్చి వాళ్ళకు నిలువ నీడలే

కుండా చేయటానికీ అంతర్జాతీయ పరిస్థితులూరా కారణం ?

జగ : ఎవరు చెప్పారు నీ కిదంతా ?

భార : ఒకరు చెప్పాలా ! నీ అంతరాత్మను అడగరా చెప్తుంది. బాపూజీ పవిత్రంగా ప్రవేశపెట్టిన యీ ఖద్దరులో దొంగలు దాక్కున్నారురా యీనాడు.

జగ : అమ్మా ! (వెళ్ళబోతున్నాడు)

భార : (అతని చేతులు పుచ్చుకుని) నా మాట వినరా. వద్దురా మనకీ క్షుద్రం. సంస్థానంలాంటి సంసారం చితికి పోతూంటే సహించాను. మన యింట్లో నౌఖరుగా వుండి పోలీసులో చేరిన వెంకడు దేవుడిలాంటి మీ నాన్నను బూటుకాల్తో తన్నుతుంటే చూస్తూ భరించాను. కాంగ్రెస్ వాడైతేగాని నా అల్లుడు కావటానికి వీల్లేదని పెద్దపెద్ద సంబంధాలను మీ నాన్న కాలదన్తూంటే గర్వించాను. చివరికి చెల్లెమ్మ విధవైంది. ఆ కష్టంలోనే అదీ కన్నుమూసింది. ఇప్పుడీగతి పట్టింది. చింతలేదు. నువ్వింత పెద్దపదవికివస్తే ఓర్వలేని తనమా నాకు ? కన్నతల్లిని నేను సంతోషించవలసిన దాన్ని కదరా ! కానీ బాధపడుతున్నాను దేవుడు నన్నెందుకింకా బతకనిచ్చాడా అని. నా బాధ నీకు తెలియదురా తండ్రీ. ఎంతమందిరా ? ఎన్నికోట్లమంది ప్రాణాలు యిచ్చి పెంచుకొచ్చారీ కాంగ్రెసును ? పోతూందిరా నాయనా, నాశనమై పోతూందిరా. (ఏడుస్తుంది)

జగ : (కరిగిపోయాడు) అమ్మా, యిప్పుడు నన్నేం చేయమంటావమ్మా? రాజీనామా యివ్వమంటావా?

భార : రాజీనామా యిస్తే చేసినపాపం ఎట్లా పోతుందిరా? వెళ్ళండి. ప్రజల దగ్గరకెళ్ళి, మీరు చేసిన పాపాల్ని ఒప్పుకుని, లెంపలు వేసుకోండి. ఈ పాపం యిట్లాగే పెరిగిందా, ప్రజలు మిమ్మల్ని క్షమించరు. మీరక్తం కళ్ల చూస్తారా వాళ్లు.

జగ : అమ్మా! మరీ అఘాయిత్యం చేస్తున్నావు. అదంతా ఏమీ పీలులేదు. ప్రజల దగ్గరకెళ్లి క్షమాపణలు కోరుకోవటం ఎన్నటికీ జరగదు. అలా జరిగితే ఏమవుతుందో తెలుసా? ప్రభుత్వం పడిపోతుంది. కాంగ్రెస్ నామరూపాల్లేకుండా పోతుంది.

భార : ఇంకా ఎక్కడుందిరా కాంగ్రెస్. కాంగ్రెస్సే కనుకవుంటే, యీ అడ్డమైనవాళ్ల కాళ్లూపట్టుకుని కలుపుకోవలసిన కర్మేమొచ్చిందిరా. నిజాయితీవున్న ఒకరిద్దరూ రాజీనామా లెందుకిస్తారా! ఇంకా సిగ్గులేక 'కాంగ్రెస్ కాంగ్రెస్' అని ఒక శవాన్ని చూపి బెదిరిస్తున్నారా, మీ బతుకు చెడ!

జగ : అమ్మా, యీ రాజకీయాల్లో నువ్వు రక్తపాశాన్ని కూడా తెగతెంచుకుంటున్నావు.

భార : అదికాదురా. నిన్నాశీర్వదించాల్సిన తల్లిని అర్థిస్తున్నాను. మన వంశంలో ఒక దేశద్రోహి పుట్టాడన్న అపకీర్తి తీసుకురాకురా. మన కీ పదవులు వద్దు: ఇట్లాగే పస్తులుండి చస్తాం కావాలంటే...వద్దురా.

జగ : అమ్మా! చివరిసారి చెప్తున్నాను. నువ్వు రాజకీయాల్లో తల దూర్చకుండా వచ్చేటట్లుంటే రా! లేకపోతే నీకూ నాకు ఏమీ సంబంధం వుండదు. నీ ముఖం చూడాల్సిన అవసరంకూడా వుండదు (వెళ్తున్నాను)

భార : (చేయిపట్టుకుని ఆపింది) ఆగు! పిచ్చయ్యను ఎందుకు చంపించావో చెప్పి వెళ్లు.

జగ : చెప్పటానికి వీల్లేదు.

భార : చెప్తావా, లేదా?

జగ : నువ్వెవరు నన్నడగటానికి?

భార : నేనా నీకన్నతల్లిని.

జగ : నువ్వు నా తల్లివీకావు, నేను నీ కొడుకునూ కాదు.

భార : ఆఁ, అంతదూరం వచ్చావా? అయితే నేను భారత దేశ ప్రజల్లో ఒకతెను. అడుగుతున్నాను. కాళ్లమీద పడి ఓప్పుకో తప్పను.

జగ : ఒప్పుకోటంగాదు. అటువంటి పిచ్చయ్యలు వెయ్యి మందినయినా చంపుతాం. ప్రభుత్వానికి ఎదురుతిరిగిన వాళ్లను ఎవరినైనా సరే సహించం, చంపుతాం.

భార : చంపుతారా? నే నెదురు తిరుగుతున్నాను. చంపరా, చంపు.

జగ : అమ్మా! నిన్నెవరు రెచ్చగొట్టారో నాకు తెలుసు. వాళ్ళనేం చేయాలోకూడా నాకు బాగా తెలుసు. సుబ్బన్నా, (సుబ్బన్న వచ్చాడు) మలబారు పోలీసుల్ని పిలిపించు. మూలగూడానికి కాపలా పెట్టించు.

సుబ్బన్న: అవన్నీ ఎప్పుడో చేసేశామయ్యా! ఈ పాటికి చాలా దూరం అయిపోయివుంటుంది.

భార: ఆఁ!

[జగన్నాథం నవ్వాడు]

[ఇంతలో వాకిటినుంచి 4, 5 గురు స్త్రీలు పిల్లల్ని చంకన వేసుకుని, కంగారుగా వగరుస్తూ, రక్తసిక్తవస్త్రాలతో "భారతమ్మా భారతమ్మా" అని అరుస్తూ వచ్చారు.]

స్త్రీలు: భారతమ్మా, భారతమ్మా! అయిపోయింది. అంతా అయిపోయిందమ్మా. మా గూడెం అంతా మసి అయిపోతా వుందమ్మా. రండమ్మా. మీరన్నా వచ్చి రచ్చించండి.

భార: ఏమిటి యీ గాయాలు? ఈ రక్తం అంతా ఏమిటే?

స్త్రీలు: పోలీసోళ్ళు వచ్చిపడ్డారు. కనబడ్డోళ్ళను కనబడ్డట్టు తల పగలగొడుతూండారమ్మా.

భార: ఆఁ!

స్త్రీలు: కన్నా మిన్నా కానకుండా పైబడుతుండారు. మొగాళ్ళను దిసమొలల్తో వూరేగింపుచేసి గాంధీ యిగ్రహం కాడ నిలబెట్టి కొడుతుండారు. ఆడోళ్ళనూ యిడిసి పెట్టట్లు లేరు. రాచ్చసుల్లాగా గుడిసెల్లోదూరి మూల నున్న ముసలమ్మల్ని కూడా లాగి బై కేస్తున్నారమ్మా. సూస్తే ఎంత కాడికన్నా ఎళ్ళేట్టుంది.

భార: వూళ్ళో అందరూ ఏమయ్యారే?

స్త్రీలు: ఒక్కడూ నోరు మెదపలా. సూస్తా నిలబడుతుండారు గానీ! రండమ్మా మీరన్నారండి. మీరొచ్చి అడ్డం నిలిస్తే ఆ ఆగం ఆగుతుందేమో రండి. రండమ్మా.

స్త్రీలు: తల్లీ! మా మానం కాపాడమ్మా.

[జగన్నాథం విరగబడి నవ్వాడు]

భార: (వణికిపోయింది కోపంతో) చండాలుడా! ముయ్ నోర్! సిగ్గులేకుండా నవ్వుతున్నావా? ప్రజా విశ్వాసం పోగొట్టుకుని చివరి కిట్టాంటి పాడుపనులకు దిగారా? ప్రజల కీనాడు ఆలోచించే శక్తి కలిగించిరా? దౌర్జన్యంతో హింసించి భయపెట్టి, ఒక్క ఓటుకూడా వేయించుకోలేరా! జాగ్రత్త!

జగ: ప్రాణాలు - తీసైనా వేయించుకుంటాం!

భార: ప్రాణాలు తీస్తారా? ఎలా తీస్తారో చూస్తాను. పదండి, నే నొస్తున్నాను. మీరు పదండి. (మూలనున్న కర్ర తీసుకుంది. వాళ్ళు కదిలారు. భారతమ్మ గబగబా వెళ్తోంది.)

జగ: (ఆమెను ఆపాడు) అమ్మా, ఎక్కడికి?

భార: మీ దౌర్జన్యానికి సమాధి కట్టటానికి?

జగ: వెళ్ళి ఏంచేస్తావ్! పోలీసులతో యుద్ధం జేస్తావా?

భార: చేస్తానురా. ధర్మయుద్ధం చేస్తాను. ఈ రక్తంలో ఇంకా నైతికబలం వుందిరా. దేశాభిమానం, ప్రజాభిమానం యింకా చావలేదురా ఈ దేహంలో. ఒకనాడు తెల్లవాళ్ళమీద యుద్ధం. ఈనాడు తెల్లటోపీలమీద యుద్ధం!

జగ : ఆఁ ! చెయ్యాల్సిందే యుద్ధం. అక్కడ బదులు చెప్పాల్సింది మాటలుకాదు-తుపాకీ గోటాలకు.

భార : దొర్భాగ్యుడా ! సత్యాగ్రహంతో జీవంపోసుకున్న మీరు తుపాకికి ఎంత విలువిస్తున్నారురా ? లే అడ్డం !

జగ : అమ్మా, నువ్వెళ్ళటానికి వీలులేదు.

భార : ఒరే, జగ్గూ !

జగ : అమ్మా ఇక్కడనుంచి కదిలావా ?

భార : ఏం చేస్తావురా ?

జగ : ఏం చేస్తానా ? (చేయెత్తుతాడు)

[భారతమ్మ అలాగే చూచింది. జగన్నాథం లాగాడు.]

భార : కొట్టలేక పోయావేం ? కొట్టరా. కొట్టు.

జగ : వెళ్ళావా ? కొట్టటంకాదు, చస్తావు.

భార : చస్తానురా ! నీలాంటి వెధవకు తల్లిగా బతికుండటం కన్నా, ప్రజలకోసం ప్రాణాలిస్తానురా. (సొబోతుంది)

[బైట గోల - కేకలు, వీధుల్లు]

జగ : అమ్మా ! (విసిరికొట్టాడు. భారతమ్మ ఒక మూలగా పోయి పడింది. అక్కడేవున్న కత్తిపీటమీద చేతులు పడ్డాయి.) నోరుమూసుకుని పడివుండు. పిచ్చిపిచ్చి వేషాలు వేశావా? ఇంతవరకు కన్నతల్లిఅన్న మర్యాద చూపించాను. ఇక అదీ వుండదు. గౌరవంకొద్దీ వూరుకుంటే మరీ నెత్తినెక్కి పోతున్నావు. ఏమిటి నీ అధికారం ? అహింసట, అహింస! ఏరీ నీ అహింసా సత్యాగ్రహులు-చూస్తాం. ఎవర్రా అక్కడ ! దీన్నితీసుకెళ్ళి తోయండిరా జైల్లో.

[పోలీసు వచ్చాడు. జగన్నాథం వెనుతిరిగి వెళ్తున్నాడు. భారతమ్మ సరుమని లేచింది. "జగ్గూ" అంటూ చేతనున్న కర్ర విసిరింది. జగ్గుతల దిమ్మెక్కింది. పోలీసు జగ్గూను పట్టుకున్నాడు. తమాయించుకొని "అరెస్టు" అని ఆజ్ఞాపించాడు. పోలీస్ భారతమ్మను సమీపించాడు. "వస్తున్నా" అని చేతితో సంజ్ఞ చేసి భారతమ్మ ఒక్కసారి బాపూజీకి నమస్కరించింది]

భార : అందరినీ అర్పించాను. మంచికే అర్పించాను. వీడొక్కడు మిగిలాడు. వీడుండటం దేశానికి శ్రేయస్కరం కాదు. కన్నతల్లిగా నా ప్రయత్నం నేను చేశాను. ఇక వీణ్ణి ప్రజల కప్పజెప్పి వెళ్తున్నాను. (ప్రజలు తన ఎదుట ఉన్నట్లే ఆవేశంలో) మళ్ళా మళ్లా మోసపోకండి. దేశాన్ని కాపాడుకోండి.

[నేపథ్యంలో ఒక కంఠం]

ధన్యవోతల్లి ! నిను కన్న ధాత్రి ధన్య
అందుకో మూడుకోట్ల జోహార్లు నీకు
దమననీతికి బలియైన త్యాగమూర్తి
నడచివత్తుము మేము నీ అడుగుజాడ !

[భారతమ్మ గంభీరంగా నడిచివెళ్ళింది. పోలీసు ఆమెవెంబడి వెళ్ళాడు. మంత్రిసత్తముడు అలాగే నిలబడివున్నాడు. ఒక్క క్షణం వ్యవధి. తరువాత బైట కొన్నికోట్ల గొంతుకల పాట.]

తరలిందీ !
తరలిందీ !
ప్రజావాహిని తరలింది !
ప్రజా ద్రోహులను తరిమింది !

గిరులను ముంచి
దరులను త్రెంచి
నురుగులు చెరుగుతు
పురికింది !
వెరపులు మాపి
వెలుగులు చూపి
విశాలాంధ్రగా
వెలిసింది !
అజేయశక్తి
అనంతదీప్తి
ఆంధ్ర ప్రజలలో
కలిగింది !
అనాదిగా యీ
జనాన్ని దోచే
అమానుషత్వం
అదిరింది !
ప్రజాశక్తియే గెలిచింది !
ప్రజారాజ్యము నిలిపింది !
నిజాయితీగా సజాతీయముగా
ధ్వజారోహణం చేసింది !

[పాట, పాటతోపాటు ప్రజా ప్రవాహం తోసుకొస్తుంటే మంత్రి వణికిపోయాడు. గబగబ గాభరాగా కాలికి బుద్ధిచెప్పాడు. తెర]

ప్రథమం

www.vaaradhionline.com

పాత్రలు

రామయ్య : — —

సుబ్బన్న : రామయ్యకు రసికుడైన కుడిభుజం.

కోటిగాడు : రామయ్యకు బాడీగార్డు.

ఆనందరావు : ఈనాటి మంత్రి.

సత్యం : — —

చెవిటివాడు : రామయ్యయింట్లో చాకిరిగాడు.

వెంకటాద్రి : — —

మోహన్ : రామయ్య చిన్నకొడుకు.

రాముడు : — —

చిన్నయ్య : — —

ఇంకా మరికొందరు ప్రవేశిస్తారు.

కాలం : ఈనాడు.

స్థలాలు : రెండు. 1 రామయ్య ఇల్లు. 2 కార్మికుల గూడెం.
1, 3. దృశ్యాలు రామయ్య ఇంట్లో. 2, 4. గూడెంలో.

★

౧

[రాసయ్య ఇల్లు : ఒక హాలు. బాగా అలంకరింపడి వుంది. హాలులో బల్లలు తుడుస్తూ ఒకడున్నాడు. వాడి పేరేమిటో ఎవ్వరికీ తెలియదు. చెనిటివాడుగనుక 'చెనిటిగా'డంటా రందరు]

చెనిటివాడు : (బల్లలు తుడుస్తూ)

అన్నమైతే నేమిరా – మరి
సున్నమైతే నేమిరా – యీ
పాడుపొట్టకు ఆకలణిగే అన్నమే వేతాముకా,
కాంగ్రస్సైతే నేమిరా – మరి
కమ్యూనిస్టయితే నేమిరా
బువ్వపెట్టి గుప్పెడు
ఎవ్వడైనా ఒకడురా,
ఎర్రపెట్టు అని యేమిరా – మరి
పసుపుపెట్టు అని యేమిరా
మాటతప్పని మంచివాడే
ఓటు ఆయన కివ్వరా ! (పాడుతున్నాడు)

[సుబ్బన్న వచ్చాడు. కళ్ళద్దాలు, చేతి కర్ర, వైసుంచ అతని ఆహ్వానించును.]

సుబ్బ : ఏమిటోయ్ ! మహా యిదిగా పాడేస్తున్నావు సంగీతం ?

చెవి : అయ్యగారాండి – వుండాము దొరా (వెళ్ళాడు)

[కోటిగాడు వచ్చాడు. కోరమీసాలు, కోరమాపులు, అతని ఆగడాలు...]

సుబ్బ : కోటిగా, మేడమీద జండా కట్టారా ?

కోటి : కట్టాం.

సుబ్బ: అయ్యగారు రేంచేస్తున్నారు ?

కోటి : ఏమోనండి.

సుబ్బ: హారాలవీ కారులో పెట్టారా ?

కోటి : ఊఁ– పెట్టాం.

సుబ్బ : ఆ సత్యాన్ని యీరోజు కాస్తా గమనిస్తున్నావా ?

కోటి : అయన్నీ, అయ్యగారిళో శెప్పాను లేండి.

సుబ్బ : ఏమిట్రా అడుగుతుంటే అంత ఇదిగా జవాబిస్తావ్ ?

కోటి : ఏం లేదు.

సుబ్బ : సరేగాని – కోటిగా !

కోటి : అదే–ఆ మాటే అనొద్దన్నాను.

సుబ్బ : ఏ మాటరా ?

కోటి : కాకుంటే కోటిగా యేంటి ? కోటయ్యా అనలేకు ? ఏమంత తీసేసున్నాము గనుక ?

సుబ్బ : ఓ – ఒరే యీ మధ్య యిదంతా చూస్తే కమ్యూనిష్టయినట్టున్నావే ?

కోటి : కాంగ్రెస్‌లో అట్టా అనమని వుందాయేం ?

చెవిటి: (వచ్చాడు) కోటిగా !

కోటి : గూబ పగల్దన్తాను. చూడు. (విసురుగా వెళ్ళాడు)

చెవిటి: అయ్యగారొస్తుండా రండి.

[వెంకట్రాజు వచ్చాడు. జన్మవల్ల బాపడు. కానీ మాట్టాని కిలా వుండడు. వయస్సు 80 ప్రాంతమే గానీ ఏ అరవైయేళ్ళ మనిషిలా వుంటాడు. సంస్కార మెరుగని జుట్టు, గడ్డం. చాకలి యిల్లు యెరుగని బట్టలు, గుండీలులేని చొక్కాలోనుంచి ఎండిపోయిన గుండెలు కనిపిస్తూ వుంటాయి. ముఖం అతి తీక్షణంగా వుంటుంది మడతలు పడి. ఇతన్ని కొంచరు పరోక్షంలో "కిల్యాడు" అంటారు. ఆ పేరు యెందుకొచ్చిందోగానీ, అతని సమక్షంలో ఆ మాటంటే ఫలితం యెలా వుంటుందో అనుభవంమీద తెలియాలి. యెప్పుడూ ఒక లావాటి పుస్తకం మోస్తూవుంటాడు. ఆపుస్తకాన్ని మోయగలడా అని పిస్తుంది చూస్తే. యింతకన్నా వివరాలు యిప్పటికి తెలియవు...]

[వెంకయ్య వచ్చి సుబ్బన్న ప్రక్కనున్న కుర్చీలాగి కొంత దూరంలో వేసుకొని కూర్చున్నాడు పలకకుండా.....]

సుబ్బ : (కాస్సేపట్లో ఆ వ్యక్తివంక చూచాడు) అయ్యగారి కోసం వచ్చారా ?

వెంక : కాదు. నా కోసమే ! (తెగ్గొట్టినట్లుంది జవాబు)

[సుబ్బన్న ఒక్కక్షణం ఏం మాట్లాడాలో తెలియక వూస్తూన్నాడు. క్షణకాలం నిశ్శబ్దం. ఆ నిశ్శబ్దతను చీల్చుకొని బూట్లచప్పుడు వినిపించింది. సుబ్బన్న పైపంచ, కిశ్శబ్దాలు కాస్త సర్దుకొని ఆదుర్దాగా అటువైపు చూస్తున్నాడు. వెంకట్రాజి ఇవేవీ పట్టించుకోలేదు.....]

[రామయ్య వచ్చాడు. గడియారం 5 కొట్టింది. రామయ్య అంత ముదురుమనిషి కాదు. 40 ప్రాంతం వుంటుంది. అంతా తెల్లటి దుస్తులు...ఖద్దరు, కారణం ఏమోగానీ ఆ దుస్తులతో నడుస్తూన్న పురుషుల్లో తడబడుతూంటాడు ఏదో కొత్తగాఉన్నట్లు...]

సుబ్బ : నమస్కారం.

[రామయ్య అంటుకొన్నాడు; వెంకయ్య తోక్క తలెత్తి చూచాడు. మరలా వంచేశాడు....]

రామ: సరీగ్గా 6 గంటలకు వస్తారంటావా ? సుబ్బన్నా !

సుబ్బ : వస్తారనే – వచ్చినా రాకున్నా మనం అక్కడ హాజరు కావాలనుకుంటా.

రామ: అవును మరి ! మన ఆనందయ్య అయినా మంత్రి అయిన తర్వాత మర్యాద వేరే అంటావు ?

సుబ్బ : అందుకే "తానబలిమికాని తనబలిమి కాదయా" అన్నాడు వేమన.

రామ: బలే ! బలేగా అన్నావు (పెద్దగా నవ్వాడు. ఎందుకు నవ్వినాడో వెంకట్రాదికిగానీ, చెవిటయ్యకిగానీ చివరికి సుబ్బన్నకు, రామయ్యక్కైనాగానీ అర్థంకాలేదు, తెలియదు. వెంకట్రాది, చెవిటయ్య తోక్క చూచారు. సుబ్బన్న చేతులునలిపి వెకిలిగా నవ్వినాడు) సుబ్బన్నా !

సుబ్బ : అయ్యా !

రామ: చూడు– అదెందుచేతనో ఆ వేమన పద్యాలు చదువు తూంటే నాకు నిజంగా అంతకంటే మించిన కవిత్వం ఇంకేముందా యీ ప్రపంచంలో అనిపిస్తుంది. చూచావూ ? అబ్బ ! మానవ ప్రకృతిలో ఎన్ని ఎగుడు దిగుళ్ళు వున్నాయో–ఎంత చక్కగా చిత్రించాడోయ్! కేవలం అచ్చు గుద్దినట్లేకదూ ? ఏమన్నా తేడా వుందంటావా ?

సుబ్బ : అబ్బే ! ఎవడంటాడండీ ? అంత ఇదిగా రాసిన కవి మరి మన తెలుగు సాహిత్యంలోనే లేడంటారు తెలిసినవాళ్ళు.

రామ: (వెంకటాద్రిని ఇప్పటికి రెండు సార్లు చూచాడు కానీ పలకరించలేదు. ఏమనుకున్నాడో) ఆఁ– అయితే వెంకటాద్రీ ! ఏమలా మూల కూచున్నావు ? ఈ రోజు మరీ హుషారుగా వుండవలసినవాడివి ?

వెంక : ఎందుకూ హుషారు ?

సుబ్బ : ఈ రోజు మీకంతా ఇదిగదాండీ ?

వెంక : ఆఁ– ఇదే !– (ముఖం త్రిప్పేసినాడు)

రామ: ఫలహారం చేశావా ?

వెంక : భోంచేయ లేదు.

రాము : అరరె ! అంత తీరిక లేని పనిమీద ఉన్నావా యేం ?

సుబ్బ : భోజనం మానుకొని ఏనా చేయాల్సిన ఇది ఏమిటంటా ?

వెంక : ఇవీ లేదు అదీ లేదు !

రామ: ఈ మధ్య మీ తండ్రిగారు చనిపోయారని విన్నాను—

వెంక : నేను జైల్లో వుండగానే పోయారు.

సుబ్బ : అవునండి. దాంతో మరీ ఇద్దైపోయినారు పాపం !

రామ: పాపం ! సుబ్బన్నా ! నువ్వెరగవుకానీ వెంకటాద్రి లాంటి వర్కర్ లేడంటే సమ్మె. అరరె ! పాపం ! సత్యాగ్రహంలో సర్వం ధారబోశాడు. త్యాగం చేశాడు. ఒకనాడు– నాకు బాగా జ్ఞాపకం. మన ఇంటి ముందు కూర్చున్నాడు – పీఠం వేసుకొని. ఇంటిమీది

జండాకట్టమని, సీమగుడ్డలు కాల్చేయాలని, సత్యాగ్రహం. ఆ రోజుల్లో కొన్ని దినాల పర్యంతం నిరశన దీక్ష పట్టేవాడు ఘట్టి శరీరం గనక. కదు వెంకట్రాదీ!

వెంక: ఈ రోజుల్లోకూడా ! ఆకలి అలవాటయిందిలేండి !

రామ: ఇంతకూ వెంకట్రాదీ! చూచావా మన ఇంటిమీద జెండా ఎలా ఎగురుతుందో !

వెంక: జెండా చూడలేదుగానీ మన ఇంటి కాంపౌండులోనే వున్న కాపలావాని గుడిసెమాత్రం చూచాను. కాస్సేపు ఆ చిరుగుల నీడలో పడుకున్నానుకూడా !

రామ: (కొద్దిగానవ్వి) కవిత్వం మాట్లాడుతావోయ్ ఎప్పుడూ వెంకట్రాదీ ! అదొక ధోరణి. ఏమంటావ్ ?

సుబ్బ : ఆ, ఇది కొందరికే జన్మతో వస్తుందండీ; వేమన వున్నాడే వేమన—

రామ: మరచా-కాస్త ఫలహారం తీసుకుంటావా మా ఇంట్లో ?

వెంక : అక్క-ర్లేదు.

రామ: ఆనందయ్యతోపాటు ఇక్కడే భోంచేద్దువులే !

వెంక: ఆయనతోపాటు కాకుంటే ఆయన కయిన తర్వాత తింటే పోయే దేముంది గనక ?

రామ: స్టేషన్‌కు రావూ ?

వెంక : నడవలేను.

రామ: కార్లో రా—

వెంక : ఎందుకులేండి — ఆయన పచ్చేవరకు నే నిక్కడే వుంటాను.

రామ: దానికేం అలాగే వుండు. అది సరేగానీ–వెంకట్రాదీ! ఆ శంకరం కమ్యూనిస్టులతో కలసి పోతున్నాడని విన్నాను. ఏ మాత్రం నిజం?

వెంక : కాంగ్రెస్ అతన్ని కొన్నదా ఏం?

రామ : నిజమేకదూ? కమ్యూనిస్టులైతే జీతాలు – బత్తాలు యిచ్చి కొనగలరు. కాంగ్రెస్‌లో అంతా స్వంత ఆముదమేగా?

వెంక : తమరు కాంగ్రెసు అభిమాను లెప్పుడయ్యారండీ?

రామ: సుబ్బన్నా! విన్నావటోయ్ వెంకట్రాది ప్రశ్న?

సుబ్బ : విన్నానండి.

రామ: నే నొకప్పుడు కాంగ్రెసు కానట్లు, ఇప్పుడేదో అయినట్లు భావిస్తున్నాడు. పాపం! వెంకట్రాదికి యీ వుక్రోషం యీ యింటిమీద ఎప్పుడూ వున్నదేలే! వెంకట్రాదీ! నేను కాంగ్రెసు నౌనో కానో నా అంతరాత్మకే తెలుసు. కాకుంటే ఏదో వ్యాపారం సాపారం చేసుకునేవాణ్ణి కనుక మీలాగు తెగించి బయట పడలేదు సరేనా? మీ ఆనందయ్యనే అడగరాదూ మొన్న ఎలెక్షన్లలో ఎంతపని చేశానో—

వెంక : నాకు తెలీదూ? ఆయన్నడగటమెందుకు? ఇదిగో – ఈ గ్రంథం చూచారూ? చిత్రగుప్తునిలెక్క. ఇందులో కాంగ్రెసు, కాంగ్రెసుకు సంబంధించిన అందరి చరిత్ర వుంది. సింహాసనా లెక్కవలసినవాడు, చీకొట్టించుకో

వలసినవాళ్ళు అందరి జాబితా వుంది. ఈ జాబితా అమలు పెట్టేకాలం మాత్రం ఇంకా రాలేదు.

రామ: అదేమిటోయ్ కాంగ్రెసు ప్రభుత్వం వచ్చికూడా కాలం రాలేదంటావు ?

వెంక : అవును, రాలేదు, ఇప్పట్లోరాదు.

రామ: సుబ్బన్నా ! ఎందుకో యీ రోజు వెంకటాద్రి వ్రతం కులో వున్నాడు.

సుబ్బ : అవునండి, మాట్లాడితే మరీ ఇదవుతున్నారు.

వెంక : మీకు క్రైమయినట్లుందే !

రామ: అవునవును, సుబ్బన్నా ! బయల్దేరుదామా ?

సుబ్బ : ఆహా ! ఆక్షేపణ లేకుండా,

వెంక : నేనిక్కడే ఉండటానికి అనుమతించినట్లేనా ?

రామ: నిరభ్యంతరంగా వుండు. దానికేం (లేచి రెండడుగులు వేశాడు. ద్వారందగ్గరకు వెళ్ళాడు. తటాలని ఆగాడు, హమ్మో, ప్రులో కనపడ్డట్లు ఒక్కక్షణం. చరచర ఇంట్లోకి వెళ్ళాడు. ఎందుకో ఎవ్వరికీ తెలియదు. సుబ్బన్నకు మాత్రం అర్థమైంది. మెల్లగా తల వంచుకొని కుర్చీ దగ్గర కొచ్చాడు.)

[సత్యం వచ్చాడు. వెంకటాద్రి ప్రక్కన కుర్చీవుంది కానీ కూర్చోలేదు]

వెంక : ఓ ! నువ్వెందుకు పడ్డావటోయ్ ! అదా సంగతి ! మరీ ఇంత పాడు శకునం అయితే పాదం ఎలా బయట పెడ తారు ! రా ! రా !

సత్యం: అయితే—నేనెమరొచ్చానని ఆయన వెనక్కు వెళ్ళారంటావు?

వెంక : అనటంలేదు. అనుకున్నా, అంతే!

సుబ్బ : (ఎక్కడో ఆలోచిస్తూన్న వాడు, తటాలని మేల్కొని) కూర్చోండి! ఏదో పనిగా వెళ్ళారు లోనికి...వస్తారు కూర్చోండి.

[సత్యం కూర్చున్నాడు]

చెవిటి: (వచ్చాడు) అయ్యగారు పిలుత్తుండారు.

[సత్యం, సుబ్బన్న, ఇద్దరూ లేచారు]

వెంక : మిమ్మల్ని కాదండి, కూర్చోండి, అంత తేలిగ్గా ప్రవేశార్హత లభిస్తుందనుకోటానికి ఎంత వెర్రివాడవు నువ్వు?

చెవి : (సుబ్బన్నతో) పిలుత్తుండారయ్యా.

(సత్యం, కూలబడ్డాడు. సుబ్బన్న పైపంచ, కళ్ళద్దాలు సర్దుకొని వెళ్లాడు. చెవిటయ్య కొంచెం ఆగి)

చెవి : దండాలండి!

[సత్యం తిరిగి నమస్కారం చేశాడు.]

చెవి : అయితే ఏమనుకున్నారండీ ఆ ఇసయం. అటోయిటో తేల్చుకుంటే పోలా — ఎన్నాళ్ళని పడిసత్తా రిట్టా కూడు లేకుండా! (ఇంకా ఏదో మాట్లాడ బోతున్నాడు)

సత్యం: శ్ ! (సైగతో "ఊర్కో" అన్నాడు.)

చెవి : ఏందోలే దొరా – ఆళ్ళు ఆళ్ళే – ఈళ్లు ఈళ్లే! (అంటూ ద్వారంవద్ద కూలబడ్డాడు. అలవాటు ప్రకారం పంకా తాడు చేతికొచ్చింది; లాగుతున్నాడు.)

వెంక : పంకాలాగి మమ్మల్నెందుకు చంపుతావురా బాబూ! వూరోర్కో!

సత్యం: లాగించుకోరాదట్రా! చల్లగా వుంటుంది.

వెంక : కడుపులోమాత్రం మండుతుంది. అవునుగానీ-ఈమధ్య వీరి కందరికీ నాయకుడైనట్లున్నావే!

సత్యం: అవునురా! వచ్చేసారన్నా మంత్రిపదవి లభిస్తుందేమోనని,

వెంక : అప్పుడు సెక్రెటరీ పదవైనా నా ముఖాన పారేస్తావా?

సత్యం: ఈసారి అయివుంటే నీకిద్దామనుకున్నాను. వచ్చేసారికి అలోచిద్దాం.

వెంక : అవే ఆ విషయం ముందుగా చెప్పివుంటే నీకు Canvass చేసే వాడినే! వచ్చేసారైనా చెప్పు.

సత్యం: వచ్చేసారిగూడా ఎలెక్షన్లు ఇంత కుప్పిగానే జరుగుతాయంటావు?

వెంక : ప్రపంచం త్వరలోనే ఏదో గొప్పగా మారుతుందని నీకేదో వెధవాశ వున్నట్లుందే!

సత్యం: మారకుండా అలాగేవుంటే ప్రాణం లేదన్న మాట లోకంలో.

వెంక : విప్లవం రాబోతూందని గట్టిగా నమ్ముతావు.

సత్యం: తప్పక.

వెంక : అందుకే నిన్ను "కమ్యూనిష్టు మిత్ర" అంటాను.

సత్యం: ఎవరు-కాంగ్రెసు గోత్రీకులా?

[కోటిగాడు వచ్చాడు]

కోటి : అయ్యగారు చాలా పొందర పనిగా వెళ్తున్నారు. మంత్రిగారొస్తారు, తర్వాత మాట్లాడొచ్చని చెప్పమన్నాను.

సత్యం: వెళ్ళారా ?

కోటి : ఆఁ.

సత్యం : ఎటు వెళ్ళారు ?

వెంక : ఓరి పిచ్చివాడా ! అంతపనికి మాలక్ష్మీ మహారాజు లిళ్ళల్లో ఇన్ని దర్వాజాలు పెట్టివుండడం. అన్ని దార్వాలే లేకుంటే నీబోటివాళ్ళనుండి, దానాలు ధర్మాలకొచ్చే వాళ్ళనుండి తప్పించుకొని వూపిరితో బైటపడగలరా చెప్పు ?

కోటి : ఏంటండీ ?

వెంక : నీకో కాదు. (కోటిగాడు ఈ మాటలకో వెళ్తాడను కున్నాడు కానీ వాడింకా వుండటంచూచి) ఆనందయ్య వచ్చేవరకు ఇక్కడే వుండటానికి అయ్యగారి వుత్తరువు తీసుకున్నాం.

[కోటిగాడు మీసంమీద చేయివేసి వెళ్ళాడు]

సత్యం : హుఁ-! ఛీ ఛీ ! డబ్బున్న మాత్రాన సరేనా ?

వెంక : అట్లా అనుకొని నువ్వూ నేనూ గర్వపడాల్సిందే !

సత్యం: నన్నుచూస్తే ఎందుకురా అలా గాబరా పడిపోతాడు ?

వెంక : గాబరా పడికాదు – నువ్వు కమ్యూనిస్టువని,

సత్యం: అయితే ?

వెంక : కమ్యూనిస్టుల గాలి సోకేంత దూరంలో వుండవద్ద న్నారు.

సత్యం: అంతమాత్రానికి ఈయన మహా కాంగ్రెసు అయి పోతా డనేనా ?

వెంక : అంతేగా ? కమ్యూనిస్టులను తిట్టిన వెంటనే కాంగ్రె సవుతారు.

సత్యం: నీ అభిప్రాయం కూడా అదే సంటావు ?

వెంక : మహాప్రభో ! నీకొక దండం ! నువ్వు నన్ను మాత్రం రాజకీయాల్లోకి లాగొద్దు. ఇంకేదైనా మాట్లాడు. నాగయ్య సంగీతాన్ని గురించి, రామయ్యర్ కాఫీని గూర్చి, కోమటమ్మ ఇడ్లీలను గురించి, ఏదన్నా మాట్లాడు. సరేనా ?

సత్యం: అదేమిట్రా నువ్వు రాచకీయాలకంత పెద్ద నమస్కారం కొడుతున్నావు ?

వెంక : నువ్వూ నమస్కారం అనేకాలం వస్తుంది. అప్పుడు కారణం నీకే తెలుస్తుందిలే, తొందరెందుకూ ?

సత్యం: డెఫీటిసమ్‌లో పడ్డావన్న మాట !

వెంక : బాబూ ! మీ ఇజాలతో చచ్చిపోతున్నాం !

సత్యం: మీరంతా పిరికి పందల్రా !

వెంక : అవును పిరికిపందలమే ! అంతే ! వూర్కో ! నువ్వూర్కో ! అరె ! వూరోకమంచె ! ఆపే !

సత్యం: అంత వుద్రేకం ఎందుకొస్తుందిరా ?

వెంక : ఎందుకొస్తుందా ? చల్లగా తిని కూర్చోలేక! (అమాంతం లేచాడు) ఈ ఎండిపోయిన గుండె నమగు చెప్తుంది ఎందుకొస్తుందో అంత ఉద్రేకం! (చొక్కా చీల్చి గుండెమీద ఒక్క-వేలితో టపటప కొట్టుకున్నాడు. ప్రేక్షకులకు వినపడ్డదో లేదోకానీ, దగ్గరవున్న ఎవ్వరికైనా ఒకవిధమైన సహింపరాని ఓటిశబ్దం వినిపించింది) నలుగుర్ని వెంటేసుకొని నాయకుడనిపించుకోటంకాదు, రాజకీయ తంత్రాలతో వాళ్ళను వీళ్ళను రెచ్చగొట్టి ప్రజాసేవ అనిపించటంకాదు! ముందుగా అన్నివేర్పాట్లు చేసుకొని పూలమాలలు వేసుకొని 'ఎ' క్లాసులోపోయి కూర్చోటం కాదు. జైళ్ళకు పోయివచ్చామనే క్వాలిఫికేషన్‌తో పదవులకు ప్రాకులాట్టంకాదు! 'ఎ' క్లాసులో హాయిగా కూర్చుంటే 'సి' క్లాసులో మురిగి చచ్చింది మేము! కలిగినవాళ్ళు జైళ్ళకుపోయినా కాపురాలు జరిగినవి! మాకు? మింగ మెతుకులేక మాడిచచ్చాం! వున్నకుండ బొచ్చెలతో సహా ఆంగ్ల సామ్రాజ్యాధిపతుల ఆగ్రహానికి ఆహుతి చేశాం! సత్యాగ్రహాలు చేశాం! లాఠీదెబ్బలు తిన్నాం! బూమ్ను కాళ్ళ తన్నులు రుచిచూచాం! క్షయవ్యాధికి బలి అయ్యాం! (కొంచెం ఆగాడు, ఊపిరిపీల్చుకున్నాడు. ఉద్రేకం కొంత అణిగింది) ఎందుకోయ్ నన్ను రెచ్చగొడతావ్! (కూర్చున్నాడు) రాజకీయాలట రాజకీయాలు! ఎవరికి రాజకీయాలు! మాకు కాదు. మంత్రులు కావాలనుకున్నవారికి (తనలో తాను గొణుక్కున్నాడు)

సత్యం: వెంకటాద్రీ! ఇదంతా కేవలం ఓర్వలేని తనంవల్ల వుడుకుమోతు తనంతో అనటం తప్ప వేరేమీ కాదు.

వెంక : ఏమన్నావ్! (తఫీమని సత్యంలెంప మ్రోగింది. మాట ముందో దెబ్బ ముందో చెప్పలేం)

[సత్యం అలాగే నిల్చున్నాడు శిలాప్రతిమలాగు. కళ్ళు వెంట నీళ్ళు జారినవి. కానీ దెబ్బకు కాదు. వెంకయ్య ఒక్కక్షణం తలవంచాడు; కూలబడ్డాడు. వొక్కసారి సత్యం వంక తలెత్తిచూచాడు...]

సత్యం: క్షమించు వెంకటాద్రీ!

వెంక : (వెంటనే లేచి సత్యం చేతు లందుకున్నాడు.) కాదు నన్నే క్షమించు, పొందర పడ్డాను: (గద్గదం మాత్రం వుంది, కళ్ళనీళ్ళు రాలేదు) ఈ కళ్ళల్లో తడికూడా లేదు నా పశ్చాత్తాపాన్ని ప్రదర్శించటానికి, క్షమిస్తావా? నేను.....

సత్యం: నువ్వు కాదు నన్ను కొట్టింది. దేశస్వాతంత్ర్య సమరంలో ప్రాణాలర్పించిన కోటానుకోట్ల త్యాగమూర్తుల అంతరాత్మలు నన్ను కొట్టినవి. కాంగ్రెస్ మహా సంస్థయొక్క మహోత్తర ఆదర్శం, నన్ను నిద్రనుండి లేపటాని కీలెంప పెట్టించింది; నువ్వు కాదు. కాని — వెంకటాద్రీ!

వెంక : నన్ను వెళ్ళనీ-(ముఖం తిప్పేసినాడు)

సత్యం: ఎందుకూ? నేను నీతో చాలా మాట్లాడాలి, కూర్చో.

వెంక : నేను మాట్లాడలేను.

సత్యం: పోట్లాడగలవటోయ్! ఛీ! నువ్వేమీ తప్పుచేయలేదు. కూర్చో.

వెంక : అదికాదు.....నువ్వు.....

సత్యం: నేను? ఏం? అడుగూ?

వెంక : కమ్యూనిష్టువు కావూ?

సత్యం: ఎందుకు?

వెంక : అదికాదు. ఏదో అహింసాజ్యోతి నా పీక నొక్కేస్తూంది. నీ ముఖం చూడలేకున్నాను. ఆ ఒక్క క్షణం-ఆ దెబ్బకొట్టిన తర్వాత, నిన్ను చూచాను...గాంధీ మహాత్ముడు నీలో అగుపడ్డాడు.

సత్యం: కవిత్వం మాట్లాడుతావే నువ్వు? పౌరాణిక నాటకాల ప్రభావం తెస్తున్నావేం?

వెంక : కాదోయ్! ఇది హృదయానికి సంబంధించినది. నన్ను నువ్వు సరిగా అర్థం చేసుకోలేదు. ఇంత సహనం ఎలా వచ్చిందోయ్ నీకు!

సత్యం: కమ్యూనిష్టులకు సహనం వుండకూడదేం! ఇంతకూ నేను కమ్యూనిష్టని ఎవరు చెప్పారు?

వెంక : వూళ్ళో అంటున్నారు.

సత్యం: సరే అనసీ! మెల్లగా అదీ అర్థమవుతుంది నీకు.

[మోహన్ వచ్చాడు చిన్న కాయితం బొంయ్ అనుకుంటూ. ఏ కాయితం అయితేనేమో, వెంకట్రాని చూచి ఆగాడు]

మోహ: నాన్నగారింట్లో లేరు.

సత్యం: ఈలారా బాబూ!

[మోహన్ కాయుతిగి వచ్చాడు]

సత్యం: నీ పేరేంటి ?

మోహ: మోహన్.

సత్యం: ఎక్కడ కొన్నావీ కాయ ?

మోహ: మెడ్రాసులో.

సత్యం: ఎంత ?

మోహ: ఇన్ని రూపాయలు (చేతులుచూపాడు)

సత్యం: ఏం చదువుతున్నావు ?

మోహ: నాలుగోక్లాసు, నాకు పద్యాలుకూడావచ్చు.

సత్యం: ఆఁ హాఁ ! ఏదీ ఒకటిచెప్పు మూద్దాం.

[మోహన్ కాస్త ఆలోచించి]

అధరము కదలియు కదలక
మధురములగు మాట లుడిగి మౌనవ్రతుడౌ
అధికార రోగపూరిత
బధిరాంధక శవము జూడ పాపము సుమతీ ॥

[సాధారణమైన బడిపిల్లల కప్పగింత రాగంలో చదివినాడు.
వాకిట్లో కాయహారన్ శబ్దం, కొన్ని కాళ్ళు నడిచినచప్పుడు]

మోహ: నాన్నొచ్చాడు. (అంటూ పరుగెత్తు కెళ్లాడు.)

వెంక : మనమూవెళ్దాం. మొట్టమొదటే ఎదురుపడటం దేనికి.

సత్యం: ఏం ? మంత్రిగారు కూడా గాభరా పడతారంటావా ?

వెంక : కాదు. సుమతిశతక పద్యం విన్నాంగదా? పాపమేమో నని ! (వెళ్లారు)

[ఆనందయ్య, రామయ్య, సుబ్బన్న మోహన్‌ని ఎత్తుకొని వచ్చారు. ఆనందయ్య పేరకుతగ్గట్టు వున్నాడు]

ఆనం : (మోహన్ బుగ్గతాకి) ఆఁహా ! పద్యాలు కూడా వచ్చన్నమాట ! (కూర్చున్నాడు) ఏదీ ! ఒకటి చెప్పు చూద్దాం. (అందరూ నిలబడి వున్నారు. కారు డ్రైవరు కాబోలు పూలమాలలు ఒక మోపు తెచ్చి టేబుల్ మీద పెట్టివెళ్ళాడు.)

[మోహన్ సుబ్బన్న వాహనం చూసి దిగి ఆనందయ్య దగ్గర నిలుచుడి]

దగ్గఱి కొండము జెప్పెడి
ప్రెగ్గడ పలుకులకురాజు ప్రియుడై మతి తా
నెగ్గుప్రజ కాచరించుట
బొగ్గులకై కల్పతరువు బొందుట సుమతీ ॥

[ఈ పద్యం చెప్పుంటే ఎవరిముఖాలూ అంత బాగాలేవు. ఆనందయ్య లేనివ్వును తెచ్చుకొని "భేష్" అన్నాడు.]

సుబ్బ : "మంత్రిగలవాని రాజ్యము" పద్యం చెప్పు బాబు !

మోహ: అదినాకు రాలేదు.

రామ : సోనీలే ! నెల్ల ఆడుకోబాబూ ! ఒరే ! తీసుకెళ్ళి !

[ఈ పాటికి కోటిగాడు, చెవిటయ్య రెండు వైపుల ఆజ్ఞల కోసం ఎదురుచూస్తూ నిలబడి వున్నారు. కోటిగాడు చిన్నబాబును కారులో కూర్చోబెడదామని దగ్గరకెళ్ళాడు. చిన్నబాబు కేవ్వుమన్నాడు]

మోహ: అమ్మ ! నేనురాను ! నాకు భయం ! కోటిగాడొద్దు !

[ఆంగ్లం]

రామ : నీ మొహాలుచూస్తే జడుసుకోడమూ మరి !

[ఇంతలో చెవిటయ్యకు అర్థమైంది. చిన్నబాబును తీసుకెళ్ళాడు]

రామ: కాళ్ళు చేతులు కడుక్కోండి. కాస్త కాఫీ తీసుకొని విశ్రాంతి తీసుకుందురు.

[ఆనందయ్య మైమరచుకొని ఒక్కసారి ఫస్ట్‌క్లాసులో ప్రయాణంచేసిన బడలికంతా విదుల్చుకొని లేచాడు..... ..]

రామ: కోటిగా ! బాత్‌రూమ్‌కు – (తానూ ఆనందయ్యతో పాటు ద్వారంవరకు వెళ్ళి తిరిగి వచ్చాడు.)

సుబ్బ : ఇక్కడ ప్రోగ్రాం ఎంతవరకండీ?

రామ: వుంటాడులేవోయ్ రెండు రోజులపాటు.

సుబ్బ : మరి – ఆ విషయం—

రామ: ఏ విషయం ?

సుబ్బ : అదే ! ఆ వుద్యోగం.

రామ: చెప్తాలే ! తొందరపడకు !

సుబ్బ : ఆనందయ్యకు తమ మాటంటే ఇదేనండీ !

రామ: ఇదిగాక మరేమవుతుందోయ్ ? ఎలక్షన్ రోజుల్లో పెట్రోలుకు, కార్లకు మనం లేకుంటే ఏమయ్యేవాళ్ళు? అసలంతకు పూర్వం మాత్రం వీళ్ళంతా మన ల్యాశ్రయించుకొని బ్రతుకుతున్న వాళ్ళేకదూ ? మొన్న ఎలక్షన్లలో మాత్రం వీళ్ళు ప్రజాబలంమీదే గెలిచారంటావా ? తనంతట తానువచ్చి ఓటువేసిన వెధవ ఒక్కడులేడు. ఏదో మన పలుకుబడి, మన అధికారం

ఉపయోగించుకొని వుట్టెక్కారు. ఇప్పుడు కాదని పోతారా ?

సుబ్బ : అంతేకదండీ – మరి మన బ్లాక్ మార్కెట్ – మన బ్లాక్ మార్కెట్ కేసు విషయంకూడా—

రామ: సరేలే ! అరుస్తావేం ? బుద్ధిలేదూ ?

సుబ్బ : చిత్తం !

రామ: సుబ్బన్నా !

సుబ్బ : అయ్యా !

రామ: ఈ కూలీల, వైతుల గొడవుందే దీన్నికూడా ఇప్పుడే—

సుబ్బ : అవునండి, ఏదో తేల్చేయాలండి.

రామ: తేల్చేదేముంది వాళ్ళతాడు.

సుబ్బ : అంతేనండి, ఊరికే తుపాకులు పెట్టి పేల్చేయాలండి.

రామ: చివరి కంతేలే ! చూస్తారుగా వెధవలు ! నీలుగు తున్నాను మహా !

సుబ్బ : నీలిగితే నీలిగినట్టే అవుతారు. మనతోనా ఆటలు !

రామ: సుబ్బన్నా !

సుబ్బ : అయ్యా !

రామ: మనల అనుకున్నామే—

సుబ్బ : అవునండి !

రామ: ఆ సత్యం విషయం – ఏమంటావ్ ?

[సుబ్బన్నకు ఆ విషయం తెలియదు. అందుకని ఏమనాలో తెలియక ఆలస్య పడుతున్నాడు...]

రామ: ఏమంటావురా !

సుబ్బ : ఏ విషయమండీ !

రామ: (తిరిగిచూచి) అరె ! నువ్వా ! కోటిగాడెక్కడ ?

సుబ్బ : ఆనందయ్యతోబాటు వెళ్ళాడండి.

రామ: నే నిప్పుడే మన్నాను ?

సుబ్బ : ఆ సత్యం విషయం—

రామ: ఏమీ లేదు సుబ్బన్నా ! ఏమీ లేదులే !

సుబ : సరేనండి !

[ఇంతలో కోటిగాడు కాఫీ ఫలహారం తెచ్చిపెట్టాడు. ఆనందయ్య ఖద్దరుటవల్‌తో చేతులు తుడుచుకుంటూవచ్చి]

ఆనం : ఇంట్లో అంతా ఖద్దరే వాడుతున్నారే !

రామ: ఆఁ ఏదో వుడుతాభక్తి ! ఆడవాళ్లు మాత్రం ఖద్దరు కట్టాలంటే కష్టపడతారు, అసలు—

ఆనం : బయట అప్పుడే గుంపుచేరినట్లున్నారు ?

[బయట జనసందడి]

రామ: సుబ్బన్నా ! అటుచూడు !

ఆనం : (ఫలహారం తీసుకొంటున్నాడు, రామయ్య కూడా కూర్చున్నాడు) ఊఁ ! ఏమిటి విశేషాలు వూళ్ళో !

రామ: ఆఁ ఏముంది విశేషాలకు ! అంతా బాగానేవుంది !... మొన్నంమీద నాకు శోచేదేమిటంటే మానవ ప్రకృతే మారిపోయిందండి ! అబ్బ ! ఎంతమోసం, ఎంతకుళ్ళు ! అసలు మోసం చేయకుండా వుండాలనుకున్నా కాలం అలా బతకనివ్వదే ! గాంధీగారు ..... (సుబ్బన్న వచ్చాడు) ఏమిటి సుబ్బన్నా !

సుబ్బ : ఆఁ, ఎవరో అలబరిజనం !

రామ: ఏమిటి ?

సుబ్బ : ఆఁ, వాళ్ళబ్బాంద !

ఆనం : ఏదో అడిగి రారాదూ ?

సుబ్బ : చిత్తం ! తిండి చాలటంలేదట. మనవిచేసుకోటానికి...

ఆనం : (అప్పుడే నోట్లోకూరిన స్వీటును సర్దుతూ) అయితే ఏం చేయమంటారని ?

రామ: ఆఁ, చేసేదేముంది ? మీరేం బిచ్యుంమాటలు వేసుకొచ్చారు గనుకనా నెంట ! ఈ కాలంలో ఎవరికి మాత్రం చాలుతూందని ! అందరూ అన్నకడుపే తింటున్నారు ! మాబోంటివాళ్ళకు మరి.....

[అంటూ పళ్ళాల్లో గోల]

రామ: ఏమిటా గోల ? వెధవలు ! వూకోక్కమను, వెధవ్వ— చెప్పవయ్యా ! నీతి పాఠాలేని వెధవలు ! సమయం సందర్భం లేదూ ? ఇప్పుడే రైలు దిగి వచ్చేరో లేదో ఇంతలో వీళ్ళపోరా ! కాస్త విశ్రాంతి అయినా తీసుకోనివ్వరే ! మీరేమన్నా అనండి ! అసలు ఈ డెమోక్రసీలో వచ్చే పేచీనే యిదండి ! మన మంత్రి, మనవాడు, మనం పంపామని ప్రతి వెధవా ఆఁ వూఁ అంటే మంత్రి దగ్గరకు పరుగెత్తడమే ! అదే ఆ యింగ్లీషువాడుండగా ఒక్కడిక్కైనా దమ్ములుండినవా దగ్గరకు రానటానికి ?

[సుబ్బన్న అసహ్యంతో కస్సుమాసుకొని వచ్చాడు]

సుబ్బ : ఛీ ! ఛీ ! పాడుమూక !

రామ: ఏమిటి సుబ్బన్నా !

సుబ్బ : ఆడవాళ్ళంతా ఆల్మోస్టు దిగంబరంగా నిలబడివున్నారు. వెధవమూక ! సిగ్గులేదు—బిడియం లేదు !

ఆనం : అదేమిటి ?

సుబ్బ : గుడ్డలు లేవట. చూపించుకోటానికి వచ్చారు.

ఆనం : అలాగా ! (లేచాడు; లేచి జారిన పైపంచ పైనవేసుకున్నాడు.)

రామ: మీ రెలా వెళ్తారు ? కూర్చోండి !

ఆనం : మరి వాళ్ళలా వాకిట్లో గోలపెడుతూంటే !

రామ: నేను పంపించేస్తాగా వాళ్ళను.....ఇదిగో చూచారా! సత్రంవద్ద 8 గంటలకు వుపన్యాసం ఏర్పాటుచేశాం. నోటీసులుకూడా వేయించాం...ఏలాగుంది ? మీటింగులో అన్ని సందేహాలు, కష్టాలు చెప్పుకోవచ్చుగా!

ఆనం : అవును, మంచిపనే చేశారు.

రామ : సుబ్బన్నా ! ఈ నోటీసులు వాళ్ళకిచ్చిరా ! మొగ్గితే చాలు యీ మొరటు ప్రజకు ! నెత్తినెక్కి స్వారి చేస్తారు. అలాగని నేను ప్రజా వ్యతిరేకిననుకోకండేం ? దేనికిగానీ హద్దూ సమయం వుండాలి. మన ప్రభుత్వం వచ్చిందికదా అని నిల్చున్న పాటునే ఏలాకుదుపుతుందీ?

సుబ్బ : (మండిపడుతూ వచ్చాడు) పొగరుబోతు ముండా వాళ్లు ! కాళ్ళు విరగ్గొట్టే వాళ్ళు లేక !—

రామ: ఏమిటి సుబ్బన్నా ?

సుబ్బ : వాళ్ళ ప్రాణం ! చెప్పను చెప్పను తలకెక్కుతున్నారు! నోటీసులిస్తే "మాకు సదుపాయం వచ్చుబాబూ ! ఇవి యిస్తే మేమేం చేసుకోను" అన్నారు. మీటింగుందని, అక్కడికి రమ్మని చెప్పాను. మాకు మీటింగులు వుపన్యాసాలు అక్కర్లేదు. తిండి-గుడ్డ కావాలనిగోల. వెధవ మాకాక ! ఎప్పుడూ తిండి-గుడ్డే !

ఆనం : సుబ్బన్నా ! నా మాటవిను.

సుబ్బ : వింటూనండి.

ఆనం : ఆడవాళ్ళ సంగతినీ అటు వెళ్ళమను. వాళ్లుండగా నేను రాసుడు బాగుండదని నచ్చచెప్పు, నేను ఆ మేడ మీదికొస్తాను. మిగిలిన మగజనంతో మాట్లాడుతాను.

రామ: అది మంచిదని !

సుబ్బ : చిత్తం (వెళ్ళాడు)

ఆనం : ఏదో నాలుగు ముక్కలు చెప్పిపంపేయాలి. విజ్ఞానంలేని మాకేను విచిలించి ప్రయోజనం లేదు.

సుబ్బ : (వచ్చాడు) వెళ్లాండీ ఆడవాళ్లు !

సుబ్బ : ఇళ్ళకు వెళ్లారా !

సుబ్బ : ప్రక్కకు తోలిగి వున్నారు.

ఆనం : సరే-రాండి పోదాం !

[ఇద్దరూ మేడమీదికి వెళ్తున్నారు.]

రామ: ఆ సత్యం కమ్యూనిస్టయి యిదంతా చేయిస్తున్నాడు.

ఆనం : (ఒక్క క్షణంఆగి, తల పంకించి) అలాగా !-(వెళ్ళారు)

[సుబ్బన్న వాకిట్లోకి వెళ్తున్నాడు]

వెంక : } (ఎదురుగా వచ్చాడు) ఎప్పుడూ తిండీ-గుడ్డ! వెధవ
సత్యం: } మూక !

[సుబ్బన్న వెళ్లాడు]

వెంక : నాటకం జరుగుతూంది.

సత్యం: చూస్తున్నాగా !

వెంక : ఈ నాటకం చూస్తేగాని నీకు మనుష్యుల తత్వం తెలిసి రాదు.

సత్యం: ఈలాంటి నాటకాలెన్నో చూచానులే !

వెంక : వాటికీ దీనికీ ఏతేడా అనిపించటంలేదూ ?

సత్యం: ఊఁ హుఁ !

వెంక : చివరిదాకా చూడు. తెలుస్తుంది. (బయటినుండి) మహాప్రభో ! ఆలి ! మూడిసల్తుండాం ! పిల్లా జల్లా మల మల మాడుతుండారు ! (లోపల)

వెంక : అదిగో మొదలు పెట్టింది ! (బయట) దయసూడండి బాబయ్యా ! మీరూ పిల్లలుగలోళ్ళు ! సూడండి బాబయ్యా యీ అనాదల్ని ! (లోపల)

సత్యం: మంత్రిగారి మాటలు మనకు వినిపించవు !

వెంక : అవును. ఆయనిప్పుడు ప్రైవేటెక్కినాడుగా !

సత్యం: ఇంకా కొద్దికాలానికైనా దిగిరావాలిగా ! (బయట)

1. మాకు కావాల్సింది తిండీ గుడ్డ !
2. దొంగ మార్కెట్టు అంతరించాలి !
3. ఎలెక్షనులో ఎన్ని మాటలు చెప్పారు ? మరిచి పోయారా ? (లోపల)

సత్యం: అసలు వీళ్ళెందుకు మాట్లాడాలి ?

వెంక : ఎవరు ? కమ్యూనిష్టులా ?

సత్యం: కాదు. కడుపు మాడినవాడికోసం కష్టపడేవాడు.

(బయట)

మానం కాచుకోటానికి గుడ్డపాత లేదుదొరా ! అర్ధ కడుపంబలి దొరకటంలేదు దొరా ! డబ్బున్నా గింజల క్కరువైంది పెబో ! మా మురికిగూటిలోకసారి సూసి పోండి. తెలుస్తది ! (వెంకు నిముసాలు మాటలే వినబడవు.)

వెంక : మంత్రిగారు మాట్లాడుతున్నారు కాబోలు ! (అకస్మాత్తుగా బయట)

ఇయన్నీ మాకక్కర్లేదు. కబుర్లతో కడుపు నిండదు. రాండశే రాండి ! సూపిత్తాం ! మీ పెల్లాంబిడ్డల్ని !

[అని ఒకటే గోల లోపల]

వెంక : భ్రుతి మించింది !

సత్యం. కడుపు రగిలింది !

వెంక : ఇంకా ఆనందయ్య గుంపులు సగలకున్నాయా ?

సుబ్బ : (విసుగుగా వచ్చాడు) ఛీ ! ఛీ ! ఛీ ! మరీ తెగబడి వచ్చారు. విప్పేసి పీథులనడే వచ్చారు. పాడుజనం !

[ఆనందయ్య, రామయ్య చూడగవచ్చారు, ఆనందయ్య సత్యాన్ని చూచి వుగ్రుడయ్యాడు. సత్యం నవ్వి అన్నాడు.....]

ఆనం : నువ్వు ! నువ్వే యీ అరాచకానికి కారణం ! (అని కళ్లురిమి పెద్దగా అరిచాడు) (తెర జారుతుంది.)

౨

[కష్టజీవుల చిరుగు గుడిసెలుండే ప్రదేశం. ఊరి వెలుపల. దగ్గరనే స్మశానం, మురికి కాలువలు, వూరిలోని చెత్తంతా తెచ్చి పోగుచేసిన కుప్ప, ఒకచిన్న ముళ్ళకిగుంట వున్నవి. ఒకచోట ప్రకృతి వీర్వరించిన రచ్చలాంటి రాతి తిన్నె వుంది. దాని దగ్గర నుసులిచెట్లు అంతరాపోయి ఎముకలు మాత్రం వున్న దరిద్రునిలా నిలబడివుంది. కొద్ది దూరంలో నరికిన తాటిచెట్టుమొదలు, పడిపోయిన కొబ్బరిచెట్లు వున్నవి. ఒక బొడ్డులేనిబావి. బావిచుట్టూ ముళ్ళకిగుంట. అక్కడక్కడ బక్కచిక్కిన కుక్కలు తిరుగుతున్నవి. మాడిగ యింట్లకి వుపయోగపడే సరుకులు రెండు పడివున్నవి ప్రాణావశిష్టంగా. ఇదీ ఆ సుందరప్రకృతి దృశ్యం! తిన్నెమీద ఒంటరిగా వెంకటాద్రి కూర్చున్నాడు, తెపసున్న చేస్తున్నట్లు. సమయం రాత్రి. చీకటి, దూరంలో స్మశానంలో నక్కల కూతలు, అక్కడినుంచే నాల్కలు చాచుకొన్న కాటిచితి మంటలు కొద్దిగా ఆగుపిస్తున్నవి. అప్పుడప్పుడు తంబుర మీటిన శబ్దం నక్కల ఆరపులను తిప్పించుకొని వినిపిస్తుంది. అలా కొన్ని క్షణాలు మెల్లగా పాట వినిపిస్తుంది. వెంకటాద్రి మాత్రం చలించడేమి, పాటకు.]

["చిలక" పాట పాడుతున్నాడెక్కడో]

వెంక : (పాట పైస్థాయి అందుకున్నప్పుడు వినుగ్గా) కడుపు మాడి చస్తూండే వేదవలకు సంగీతం ఎందుకో! ((ప్రక్క వున్న ఒక చిన్న రాయితీసి ఆ కోపంలో విసిరికొట్టాడు. అది ఒక కుక్కకు తగిలింది. అరవలేక అరుస్తూ కుంటుకొంటూ పరుగెత్తింది. ఆ అరుపువిని గుడిసెలో నుంచి రాముడు వచ్చాడు. వెంకటాద్రిని సమీపించి)

రాము: ఎవరయ్యా ఆడ కూర్చున్నది ?

[వెంకయ్య పలకలేదు]

రాము: అడగతుంటే అట్టా కూసున్నావేమయ్యా ! నిన్నే కదూ ?

వెంక : సరేలే నీదారిని నువ్వు పో !

రాము: ఏందయ్యో ! చీకటిలో ముసుగెట్టుకొని కూకొని అడగతుంటే మా బిసుగా జవాబిస్తాండావే ?

వెంక : సరేలేవోయ్ ! నేనేం దొంగనుకాను దొరనూకాను. ఏం భయంలేదు. వెళ్ళు !

రాము: అయితే ఓరికోసం నచ్చినట్టని ?

వెంక : నా కోసమే !

రాము: పిచ్చి బాగా ఎగదట్టినట్టుంది పాపం ! (వెళ్తూన్నాడు)

వెంక : అవునులే ! ఈలారా, నీపేరేమిటి ?

రాము: రాముడు.

వెంక : గూడెంలో ఎవరూ లేరూ ?

రాము: లేరయ్యా ! అందరూ బైటికెళ్ళారు.

వెంక : ఎక్కడికెళ్లారు ?

రాము: మంతిరయ్యగారు మీటింగు శేస్తారంట. ఇనటానికెళ్లారు !

వెంక : నువ్వుమాత్రం వున్నావేం ?

రాము: కాపలా వుండానండి గూడానికి. ఎట్టుండి ఎట్టాస్తదో అని !

వెంక : అంత భయమెందుకూ? మీ గుడిసెలలో ఏమున్నాయి దోచుకోటానికి !

రాము: దొంగల బయం కాదండి – దొరలబయమే. కూలి రవంతా పెంచండని అడుగుతుండామని దొరలు, కలోళ్లు మండిసుడి పోతుండారు. ఆళ్ళనుకుంటే ఎంతసనన్నా శేయిస్తారు! సకుర్కా-సులో పాకలు కాల్పించేసారు గదండీ!

వెంక: దొరాభ్యుల్లు!– ఆ పాసుతూన్న దొరాభగ్యుడెనడు. వాడికి కిడుపు సిండిపోగుండే!

రాము: లేదండి! చుప్పుబుతప్పుల్లో ఆడిపెళ్ళాం మంచంమీద పడుకుండాది. మందూ మాకూ లేదు. ఇంకాస్నేపట్లో సస్తాదేమో తెత్వాలు ఇనిపిత్తండాడు దానికి!

వెంక: పాపం చచ్చాయినా స్వర్గానిక పోతుందేనోనని నెదవాశెకదూ వాసిక! కళ్ళనీళ్ళు కారుస్తూ పాడుతున్నాడ్లు!

రాము: ఇంతెకూ తెమురెవరుబాబూ! సోములోర్లా!

వెంక: అన్నను. సత్యం భక్కడికొస్తాడా ఇస్పదు?

రాము: సస్తాడి! అయితే తెమును సత్యం గా రెన్నెగుదు రాడిపస్తుందంది!

వెంక: సత్యం రాత్రుళ్ళు భక్కడే పడుకుంటాడా?

రాము: అన్నుండీ. ఆయనకేరే పాకుంది. అదిగో శిన్నదీపం ససిత్తండాదే అదేనండి. తెమురెల్లి ఆడ కూకోవచ్చండి ఆయనొచ్చేబాకం! రాడిబాబు సూపిత్తాం!

వెంక: అక్కర్లేదులే! ఆ పత్యాల్ని మీరిక్కడెందుకు చుండ సిస్తున్నాను?

రాము: ఏదో మాకోభాటుత్తిని, మాకోవాకుగా వుంటుండా రండి. మా కోసం అట్టా అయ్యారంకి, లేకుంటే హాయిగా—

వెంక : మీరు వట్టి తెలివిమాలినవాళ్ళు ! మీ కందరికీ చెవుడూ గుడ్డి !

రాము: ఏంటుంకి ?

వెంక : మీకో లక్ష్మి అనే పడుచుపిల్ల వుందా ?

రాము: ఆఁ వుందంకి-వుంటే !

వెంక : వట్టి మూర్ఖులు ! లోకం ఏమనుకుంటుందో వినలేసంత చెవుడు మీకు.

రాము: ఏమిటుంకి !

వెంక : సత్యం మాంసం తింటాడు.

రాము: ఓరూ శెప్పిందీ ?

వెంక : సత్యానికి మీరు తలా పావలా ఇస్తారు నెలకు !

రాము: పావలాకాదు పాతికిస్తాం.

వెంక : సత్యానికి పెళ్ళాం బిడ్డలులేరు తెలుసా ?

రాము: అవును. మా కోసమే పెళ్ళి మానుకున్నాడు.

వెంక : మీ కోసంకాదు, మీ లక్ష్మి కోసం ! (తీక్షణంగా అన్నాడు.)

రాము: ఆఁ (కర్రపైకెత్తాడు)

[వెంకయ్య పెద్దగా నవ్వాడు]

రాము: (కర్ర దించేసి) సాములోరన్నావుగనక బతికిపోయావు. లేకుంటే యీ పాటికి తల పగి లుండేది !

వెంక : మీ సత్యం తలే పగుల్తుందేమో ! తొందరపడకు ! పిచ్చివాడా ! ఇలా దగ్గరకురా ! (అంటూ తనే అతన్ని సమీపించి భుజంమీద చేయివేసి) నెర్రివాడా ! మీ సత్యాన్ని గురించి మీరనుకునేంత గొప్పగా లోకం అనుకోవటంలేదు. లోకం ఎన్నెన్నో అంటూంది. నే నన్న వన్నీ లోకం అనేవే! తెలిసిందా?

రాము : ఓరండీ అనేది? ఇట్టారమ్మను శెప్తా ఎముకలు పొడి శేసి చూపిస్తా !

వెంక : తొందర పడకు ! సత్యాన్ని మాటలనుండి కాదు ఇంకా గొప్ప ఆపద్దనుండి కాపాడాల్సిన సమయం వస్తుంది.

రాము: ఏంటండీ ! సెప్పండిబాబు ! పాణాలైనా యిత్తాం !

వెంక : చెప్తా ! సత్యాన్నికూడా రాసి ! - తొందర లేదులే !- ఆ కనపడే సెట్టు రేమిటి ?

రాము: మనోళ్ళేసామీ ! వత్తండాకు సత్తేంగాకు !

వెంక : రాముడూ ! నేనన్న వేవీ సత్యంతో నువ్వనవన్నీ ! నేనే సమయం వచ్చినప్పుడు అడుగుతాను వాణ్ణి ! ఏం ?

రాము: అలాగేనండి !

వెంక : లక్ష్మిగోరికూడా అనొద్దు. సరేనా? లక్ష్మిని నా కొకసారి చూపిస్తావా ?

రాము: అట్టాగేనండి ! నా కూతురేనండి లచ్చి.

వెంక : అయితే అక్కర్లేదు. లక్ష్మి మీద నా సందేహాలన్నీ పోయినవి. నువ్వాలాంటి కూతుర్ని కనవు...కన్నా చూస్తా...

రాము: బతకనివ్వను.

[చీకట్లో కొన్ని నీడలు గుడిసెలలో చూసినవి. వీళ్ళ మాట్లాడుకొంటూ ఒక చిన్నలాంతరుతో సత్యం, ఇంకా ఒకరిద్దరు దగ్గరికి వచ్చారు]

సత్యం: ఎవరక్కడ? రాముడూ?

రాము: అయ్యా!

సత్యం: ఆ రెండో మనిషి?

రాము: ఎవరో స్వాములోరంట! తమకోసం వచ్చారు!

సత్యం: నా కోసం స్వాములవారా? (దీపంపెట్టి చూసి) ఓ నువ్వటోయ్!

వెంక : అవునుగానీ...ఆ కర్రేమిటి తలకు? నెత్తురు కూడా! నేననుకున్నది అప్పుడే జరిగిపోయిందా ఏం?

సత్యం: నువ్వనుకొన్న దేమిటి?

రాము: ఏదో ఆపద తమకొస్తుందని అప్పటినుంచీ శెప్పుతుండా రండి!

సత్యం: నీ కెలా తెలిసింది వెంకట్రాదీ?

వెంక : రామయ్య ఇంటివేపునుండి వాసన కొట్టింది.

సత్యం: అవును. ఆ కోడిగూడు, నా మీద కర్ర విసిరాడు. కొంచెంలో తప్పింది. ఎంతకు పాల్పడ్డాడోయ్ రామయ్య!

వెంక : విచిత్రమేముంది. మంత్రి నన్ను పెట్టుకొని ఎన్నో ఆటలు ఆడినాడు. ఆడబోతాడు. చివరికి ప్రాణస్నేహితుడైన సుబ్బన్నకూడా టోపీ వేశాడు.

సత్యం: అదేమిటి ?

వెంక : ఏదో వుద్యోగం వాడి తమ్ముని కిప్పిస్తానని చెప్పి మంత్రి గారికి సమర్పించాల్సిన కానుక అంటూ వెయ్యిదాకా కాజేసాడు.

సత్యం: మంత్రిగారే చేతులు సట్టలేదుకదా ?

వెంక : అంతదాకా రాలేదు. అయినా లోకాపవాదమాత్రం మంత్రిమీదుగా కాంగ్రెస్ మహాసంస్థకే తగులుతుంది.

సత్యం: ఈ చీకటిలో ఎందు కొచ్చావు ?

వెంక : ఈ ఆపద విషయం నీకు ముందుగా చెప్పి తప్పిద్దామని. కానీ ఆ అవసరం లేకపోయింది.

సత్యం: వెంకటాద్రీ ! — నేను కమ్యూనిస్టుని కదా ! నామీద నీ కెందుకీ అభిమానం ?

వెంక : నేను కాంగ్రెసు గనక ! కాంగ్రెసు పేరిట బురకా వాలాలు చేస్తున్న దౌర్జన్యాలను అరికట్టడం నా పని. నా కాంగ్రెసుకు కళంకం రానీయకూడదు. అసలు గాంధీ గారు మాకు నేర్పిందే దౌర్జన్యరాహిత్యతత్వం.

సత్యం: ఈ బలహీనదేహంలో ఎంతటి సత్యబలాన్ని ఇమిడ్చి కొన్నావోయ్? (కూర్చున్నాడు) కూర్చో! చిన్నయ్యా! కాసిని మంచినీళ్ళు పట్రా !...మీ రందరూ వెళ్ళండి.

పడుకోండి. వెంకట్రాజీ ! నీతో చాలా చాలా మాట్లా డాలనివుంది కానీ--

వెంక : కానీ మాట్లాడలేకున్నావు అంతేనా ?

సత్యం: అవును. నేను ఒంటరిగాడిసని నువ్వెరుగుదువుగా!

వెంక : అంటే పెళ్ళాం బిడ్డలు లేరనా ?

సత్యం: ఆ చింతి లేదులే !

వెంక : అనునుమరి లక్ష్మి వుందిగా !

సత్యం: ఏమన్నావు ? లక్ష్మి, ఎవరాలక్ష్మి ?

వెంక : రాముడి కూతురు.

సత్యం: వుందా ?

వెంక : పెళ్ళాంచింత ఎందుకూ ?

సత్యం: వెంకట్రాజీ ! అదాసంగతి ! పోనీలే! ఆ అర్థంలో కాదు నే నొంటరిగాడి నన్నది.

వెంక : లక్ష్మివిషయం బయపుకుంటావా ?

సత్యం: అది నీ అభిప్రాయమేనా ? అయితే కొంత నచ్చచెప్పటానికి ప్రయత్నిస్తాను. లేక లోకాపవాదంగావుంటే మరిచిపోతాను.

వెంక : నీ సహాసంలో చంపేస్తున్నావు సత్యం ! కేవలం లోకాపవాదమే !

[చిన్నయ్య ముంతతో నీళ్ళుతెచ్చి పెట్టాడు]

[వెంకయ్య ఒక్కసారి ముంత ఎత్తి మూచాడు]

సత్యం: మట్టిముంత అని చూస్తున్నావా !... రెండుపళ్ళు తీసుకో...

వెంక : భోంచేయవూ ?

సత్యం: రాత్రిళ్ళు ఇదే భోజనం. అదిసోనీ-వెంకట్రాదీ ! నే నొంటరిగాణ్ణి. ఈ అమాయకులు నన్ను సమ్మకున్నారు పరిస్థితులుచూస్తే ఏక్షణాన ఏమస్తుందో చెప్పలేం ! ఈ సమయంలో నీ బోటివాడు.....

వెంక: సత్యం ! ఎవరో ఇటువస్తున్నారు !

సత్యం: ఎక్కడ ?

వెంక : అదిగో టార్చిలైటు !

సత్యం: అవును, ఎవరది ?

(టార్చిలైటుమనిషి దగ్గరకొచ్చాడు)

సత్యం: ఓ మీరా ! ఏం ఈలా వచ్చారు ?

సబ్ : You are under arrest !

సత్యం: అరెస్ట్ ! ఎందుకూ ?

సబ్ : కొత్త ఆర్డినెన్సు ప్రకారం కారణం చెప్పాల్సిన అవసరం లేదు.

వెంక: విచారణ అసలే అనవసరం !

సబ్ : అవును. ప్రజాశాంతికి భంగంకలిగించే ఎవర్నైనా ఎప్పుడైనా అరెస్టుచేయవచ్చు.

సత్యం: బ్రిటిష్‌వారిదగ్గర నేర్చుకున్న పాఠాలు కాంగ్రెసు మరలా వప్పజెప్తుంది.

వెంక: అప్పుడు కాంగ్రెసును చేసిన ప్రతిఘటనే మనకూ వర్తిస్తుందిగా!

సబ్ : మరి కదలండి!

సత్యం: ఈ అరటిపళ్ళతొట్టిని నీళ్ళొత్తాగి వస్తాను.

సబ్ : అలాగే కానీండి.

[చిన్నయ్య వెళ్ళి చెప్పాడేమో కొన్ని నీడలు మనుష్యుల్లోచ్చి గుంపులు చేసినవి]

సత్యం: వెంకట్రాదీ! నేను వెళ్తున్నాను, ఎప్పుడొస్తానో నాకు తెలీదు, ఈ అనాథుల్ని నీకు అప్పజెప్పి పోవచ్చా?

వెంక : (కొంచెం తటపటాయించి) అభ్యంతరం లేదు కానీ... వాళ్ళింతా కమ్యూనిష్టులుగా తయ్యారయ్యారేమో!

సత్యం: కమ్యూనిష్టులంతో కలిసి పనిచేయలేవా?

వెంక : కాంగ్రెసును వదులుకోలేను.

సత్యం: కాంగ్రెసు ఇంత ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమైనప్పటికి కూడా?

వెంక : అవును.

సత్యం: అది కేవలం మూఢత్వం!

వెంక : మూఢత్వంకాదు. నా జీవిత కాలంలో ప్రతి అణువూ ఆ సంస్థకు ధారబోసాను. నాలాగు లోటానుకోట్ల త్యాగమూర్తులు తమ రక్తంతో దాన్ని పెంచారు. పెద్దచేసారు. ఎన్నో బంగారు కలలు కంటూ ఎందరో చచ్చారు. ఎంతో పవిత్రంగా, పుణ్యప్రదంగా పెంచుకొచ్చిన సంస్థను, చేతులారా యీ నాడు కూలదోయ

లేం ! కుళ్ళువుంటే కడుగుకొంటాం ! కుళ్ళిన భాగాన్ని కొయ్యైనా పారేస్తాం. అంతే !

సత్యం: కమ్యూనిష్టులు దేశభక్తులు కారంటావా ?

వెంక: అనటానికి సాహసించను, కానీ వాళ్ళు మాత్ర దేశం కంటే రష్యా పట్ల అధికంగా ఆరాధిస్తారు. వాళ్ళ కది వేరు భూమి.

సత్యం: పోనీ—నీ మతాన్నే సచ్చజెప్పి వాళ్ళను నీవైపు తిప్పరాదా.

వెంక : అది నా యిష్టం. నా కనవసరమనిపిస్తే చేస్తా.

సత్యం: పోనీ వెంకటాద్రీ ! వాదమెందుకు ? ఎవరికోసం ఈ రాజకీయాలు, సత్యాగ్రహాలు, పార్టీలు వచ్చాయో ఆ ప్రజే నీ కళ్ళెదట వుండగా కమ్యూనిష్టు కాంగ్రెసు లనే వాదనెందుకు ? వెంకటాద్రీ ! నిన్ను నేను కోరే దేమీలేదు. ఈ పురిగుడిసెలలో గాంధీ మహాత్ముని నిర్మాణకార్యక్రమం కొనసాగించు. అక్షరజ్ఞానంలేని యీ సోదరులకు చదువు, శుచి నేర్పించు. వీళ్ళను మానవులను చేయి. అంతేచాలు ! దానికీ పార్టీవిభేదా లడ్డుపడతాయా ? చెప్పు ? ఏం ?

వెంక : .....

సత్యం: పోనీ ! నీకు కాంగ్రెసు అంటే భక్తవుందా ?

వెంక : లేదు.

సత్యం: కాంగ్రెసు జెండాకు తలవంచుతావా ?

వెంక : లేదు.

సత్యం: కాంగ్రెసుజెండా నీడలో పనిచేస్తావా?

వెంక : తప్పక.

సత్యం: ప్రమాణం చేస్తావా?

వెంక : చేస్తాను.

సత్యం: అయితే కాస్త ఆగు! (సబ్‌ఇన్‌స్పెక్టరు) కాస్త మీ టార్చి లైటు యిలా యివ్వండి. (తీసుకొని) వెంకట్రాడ్రీ! అదిగో చూడు...(చెట్టుచివరకు టార్చి వేసి చూపుతూ) ఏ పతాకానికి నీవు నీ జీవన స్కంధావారభోజనాలకో, ఏపతాక ఈ దీనులపాలిటి కల్పతరువుతుందని కలకన్నావో, ఏ పతాకకు తల ఒగ్గుతానన్నావో, ఆ కాంగ్రెసు పతాకం! అదిగో చూడు-నీ ప్రమాణాన్ని కోరుతూంది. నిన్ను కార్యరంగంలోకి పురికమంటూంది. అది యీనాడు నోరేది పదవు లలంకరించగల పెద్దలను కాదు. ప్రజా సేవకులను.

వెంక : (నిర్విణ్ణుడయ్యాడు) సత్యం! (మెల్లగా సత్యాన్ని సమీపించి చేతులు పట్టుకొని) సత్యం! క్షమిస్తావా?

సత్యం: పిచ్చివాడా! ఎందుకు...ఇదిగో— ఈ బక్క-చిక్కిన నిరు పేదలను నీచేతులో పెట్టి పోతున్నాను. నీయిష్టం, నువ్వూ ఒకనాటికి నాలాగు ఈ సంకెళ్ళ ఆతిథ్యం అందుకోవా లేమో! సిద్ధంగా వుండు. కాంగ్రెసును కాంగ్రెస్సే అణిచేకాలం వచ్చింది. ఆర్డినెన్సు అంత విశాలంగా అవతరించింది. రాముడూ! చిన్నయ్యా! నేను జైలుకు వెళ్తున్నాను. మీకేం భయంలేదు.

వెంకటాద్రి వున్నాడు నాకుబదులు. నా పూరిపాక అతని కివ్వండి. ఏం? వెంకటాద్రీ వుంటావా?

వెంక : నేను కాంగ్రెసున్నై తే వుంటాను.

సత్యం: ఈ మట్టిముంత నా ఆస్తి. తీసుకో – (సబ్‌తో) నేను సిద్ధంగా వున్నాను.

సబ్ : (సంకెళ్లు వేశాడు)

(అందరూ ఒక్కసారిగా వాళ్ళకే తెలియక "అన్నాయం, అన్నాయం" అన్నారు...)

వెంక : దార్ఢ్యం!

1. మంత్రిగారొచ్చి చేసిం దంటయ్యా మనకు?
2. ఈమాత్రానికి మన మంత్రులనుకోవటం దేనికంటా?
3. ఇంగ్లీసోడికన్నా ఏం తక్కువ జేసారని?

సత్యం: ఊరుకోండి. అరిచి లాభం లేదు. ఉద్రేకంమీద దేనికంటే దానికి తెగబడకండి. అందువల్ల ప్రయోజనం లేదు. నేను త్వరలోనే తిరిగి వస్తాను.

[సబ్ సత్యాన్ని తీసుకెళ్తూ టార్చిలైటు ఒక్కొక్కసారి ముఖాన వేస్తున్నాడు. ఎందుకో ప్రేక్షకులకా వెల్తురులో వాళ్ళ ముఖాలలోని దైన్యం బాగా అగుపిస్తూంది. చివరకువెళ్ళి వెంకటాద్రిమీద వేశాడు. అతని కళ్ళవెంట నీరు కారుతూంది. దూరంగా నక్కల అరుపు. భగ్గుమని గాలికి ఒక్కసిసురు విసిరింది శ్మశానంలోని మంట)

[తంబురవాడు వచ్చాడు.....]

వెంక : తత్వాలు పాడి వినిపించట మయిందా పెళ్ళానికి? (కఠినంగా అన్నాడు.)

తంబు: చచ్చిపోయిం దండి!

వెంక : ఆ తంబుర నిలా యీ చెప్తా! (తీక్షణంగా)

తంబు: ఎందుకు బాబూ!

వెంక : సగలేస్తాను ఇక తత్వాలు పాడకుండా. (కోపంగా అన్నాడు.)

సత్యం: (దూరంనుంచే) వెంకట్రాదీ? అతనికి తత్వాలేకావు వుడికించే పాటలుకూడావచ్చు! పాడు! గోపీ! పాడు!

[గోపీ తంబురమీద పాడుతున్నాడు. అందరు కలిపారు గొంతులు నక్కల అరుపులు శ్రుతి కలిపినవి. మంట పెద్దయిదంది.]

(తెర జారుతుంది.)

3

[రామయ్య ఇల్లు. మొదటిరంగంలోని హాలు. రామయ్య వున్నాడు కోటిగాడు ఒక ప్రక్కగా నిలబడివున్నాడు.]

[మోహన్ కుర్చీమీద కూర్చొని చదువుతున్నాడు.]

బలవంతుడ నా కేమని
పలువురతో నిగ్రహించి పలుకుట మేలా ?
బలవంతమైన సర్పము
చలిచీమలచేతజిక్కి చావదె సుమతీ !

తలనుండు విషముఫణికిని
వెలయంగా శోకనుండు వృశ్చికమునకున్
తలతోకయనక యుండును.
ఖలునకు నిలువెల్ల విషము గదరా సుమతీ ?

రామ : బాబూ ! వెళ్ళు ! లోపలికి వెళ్ళి చదువుకో !

మో : నాన్నా ! నాన్నా ! ఈ పద్యానికి అర్థంచెప్పు నాన్నా ?

రామ : ఏమిటి బాబూ అది ?

మో : వేసరపు బాతికానీ
వీసము దాజేయనట్టి వెంగలిగానీ
దాసి కొడుకైన గానీ
కాసులు గలవాడెరాజు గదరా సుమతీ !

అంటే ఏమిటి నాన్నా ! చెప్పవూ ?

[రాము అర్థంచెప్పాడు]

మోహన్ : అయితే ఎవరైనా డబ్బుంటే రాజేనా నాన్నా ?

రామ : అంతేగా ! నీతినియమం లేనివాళ్ళందరూ డబ్బున్నంత మాత్రాన పెద్దవాళ్ళయి అందరిచేత గౌరవింపబడుతూంటారు. అదే రాజు కావటం అంటే !

మోహన్ : మరి మీరెందుకు రాజు కాలేదు నాన్నా ! ఇంతి డబ్బుందికదా ?

రామ : వెధవ్వ లోపలికి (లోపలికి వెళ్ళాడు)

[మోహనంతో మీడుస్తూ వెళ్ళాడు]

రామ : ఊఁ...కోటిగా !

కోటి : పొరబాటయిపోయిందండి.

రామ: ఆనందయ్య వుండగానే ఆ సంగతి చూస్తా జరిగిపోయివుంటే ఎంతో బాగుండేది. ఆ రాముడి నెత్తిన నెట్టేసి వుండొచ్చు! పోనీలే ఎక్కడికి పోతాడు తప్పించుకొని.

కోటి : జైలుకు వెళ్ళాడు కదండీ ?

రాము: అదీ కొంతసేపే–కొంతకాలమైనా వాడిసోకు తప్పుతుంది. సరేగానీ – కోటిగా – వాడి మనుష్యులు నిన్ను గుర్తుపట్టలేదుగదా ?

కోటి : ఆళ్ళబొంద. ఆళ్ళకేం తెల్వదండి ఎదవలు ? తెలిసినా ఏం చేయగలుగుతారులేండి ! అట్టాంటి బయం ఏమీలేదు ఈడికి.

రామ: కోటిగా ? ఈరోజు తప్పక ఏదో అల్లరి జరిగితీరుతుంది. నువ్వు జాగ్రత్తగా వుండాలి. వాళ్ళను తయారుచేసి వుంచావా ? ఎప్పుడేం చేయాల్సిందీ చెప్పావా !

కోటి : అన్నీ రెడీచేసి వుంచానండి. ఆళ్ళఖర్చుకు డబ్బు—

రామ: ఇదిగో తీసుకో – నూరు రూపాయలకు పోయించు... ఇదిగో కోటిగా ! ఇంకో విషయం. ఇప్పుడు మన వూళ్ళో ప్రొహిబిషన్ వుంది, తెలుసా ?

కోటి : అవునండి.

రామ: అది మరీ కలిసొస్తుంది మనకు...దొంగతనంగా ఆ గూడెంలో కల్లు తయారు చేస్తున్నారని పోలీసులకు వాసన పట్టిస్తేచాలు...కావాలంటే ఇదిగో ఇంకా కొంచెం కల్లు ఆ దగ్గరే ఎక్కడన్నా పూడ్చిపెట్టు ! ఏం ?

కోటి : భేషుగ్గా వుందండి ఎత్తు. దీంతో గూడెం ఖాళీ అవుతుందండి.

రామ: మళ్లా ఒక్కసారి చెప్పు – ఎవరిమీద రాళ్ళు కొట్టాల్సింది ?

కోటి : పోలీసోళ్ళ మీదండి.

రామ: ఎక్కడినుంచి ?

కోటి : ఆళ్ళతోపాటుండి కొట్టాలండి.

రామ: భేష్ ! లాఠీచార్జి చేస్తే—

కోటి : అందాకా వుంటామండీ ? ఎన్నడో వురికిరామూ ?

రామ: తుపాకులు పేలిస్తే ?

కోటి : అందాకా వస్తుందాండీ ?

రామ: ఏమో ఎవరు చూచారు !

కోటి : అప్పటికేదో సూత్తాంలెండి !

రామ: సరే జాగ్రత్త! వెళ్ళిరా! ఏం! మళ్లా ఎప్పుడగుపిస్తావు?

కోటి: ఎప్పటికప్పుడు అంచెలంచెలుగా సమాచారం తెస్తుంటాగా!

సుబ్బ: (వచ్చాడు) అబ్బ! ఎండలు మరీ ఇదిగా వున్నాయండీ అప్పుడే మండిపోతున్నాయి!

రామ: అవును సుబ్బన్నా! కాలం మారిపోయింది. నా చిన్న తనంలో ఈ నెలలో ఈపాటికి యింత మిడిమేలపు ఎండలు ఎరగను. ప్రపంచంలో ఎప్పుడు అన్యాయం, అక్రమం, అధర్మం అధికమై పోయిందో, అప్పుడే అన్నీ తలక్రిందులవుతాయి. మానవ ప్రకృతి ఎప్పుడు మారిందో, దానితోపాటు మిగతా సంగతి అంతా కూడా మారిపోతుంది.

సుబ్బ: అంతేకదండీ! నిన్నటికాలం కాకుల్లేకు సుమండీ, మన పూర్వీకులు ఎప్పుడన్నా ఎరుగుదురా బంద్-బంద్లు, రిక్షాబంద్లు Strike చేయటం! ఒక్క-బంటి దొరకలేదు. కదండీ మరీ ఇదిగా వుంది. అంతిదూరం వాళ్ళీప్పచ్చి కొచ్చాను.

రామ: ఎందుకూ Strike?

సుబ్బ: ఆ సత్యాన్నేమో అరెస్టుచేశారట!

రామ: అదెప్పుడూ?

సుబ్బ: రాత్రి విగాటింగైన తర్వాతట. వాడు వీళ్ళికందరికీ పాకీ వాళ్ళకు సహా నాయకుడయ్యాడుగా!

రామ : ఇంత అకస్మాత్తుగా ఎట్లా జరిగింది అరెస్టు ?

సుబ్బ : రాత్రి మీటింగులో గలభా రెచ్చగొట్టాడని అన్నాకు. మనకేం తెలుసు ?

రామ: అంతేలే ! కోటిగా వెళ్ళు ! ఆ పని త్వరగా ముగించుకురా ! వెళ్ళు.

సుబ్బ : ఆయనింకా నిద్రలేవ లేదాండీ ?

రాము: రాత్రంతా పాపం వ్రాయటం, చదవటం, వచ్చిన వాళ్ళతో మాట్లాడ్డంతో సరిపోయింది. తెల్లవారు జామున కళ్ళుమూశాడు. పాపం !

సుబ్బ : ఆ ఇది హెచ్చరించారా ?

రామ : చెప్పాను లేవోయ్ ! నీకెందుకు ?...ఆఁ...ఆ మిగతా సొమ్ము !

సుబ్బ : చిత్తం. ఇప్పుడు తెచ్చాను. (నోట్లు లెక్కపెట్టి ఇస్తూ) అయిదువందలు, చూచుకోండి.

రామ : ఆఁ నేను చూచుకొనేదేమిటి. ఇచ్చిందిచ్చినట్లే ఆయనకు వప్పగించటానికి. ఇదుగో బయట పొక్కనిచ్చేవు సుమా ! నీ విషయం నా విషయంకాదు ! పెద్దమనుష్యులతో వ్యాపారం ! సరేనా ?

సుబ్బ : అమ్మా ! ఆ మాత్రం తెలీదాండి ! తమరింత ఇదిగా చెప్పాలా ?

[చెవిటమ్మ వచ్చాడు]

చెవి : అయ్యగోరు నిద్దర లేశారండి.

సుబ్బ : మా కెవరికీ చెప్పుడు లేదులేవోయ్ అంత ఇదిగా అరవటానికి !

చెవి : ముకం కడుక్కుంటున్నారండి.

రాము : వెధవ చెవిటి ముండమోపి ! (అంటూ లోనికి వెళ్ళాడు)

చెవి : (రామయ్య యింటిలోపలికి వెళ్లాడో లేదో చూచి సుబ్బన్నను సమీపించి) సోమీ !

సుబ్బ : ఆఁ—

చెవి : అయితే సత్తెంగారిని జైల్లో వేశారంట నిజమేనా ?

సుబ్బ : ఆఁ—

చెవి : ఎందుకండి ? అర్ధరాత్రి ఏళ ఎల్లి పట్టుకొచ్చారంటనే- ఏం చేశారని ?

సుబ్బ : ఎమో ! నాకేం తెలుసు ?

చెవి : ఏందో అన్నాయకాలం! అన్నీ అగసాట్లు మా మీదు గనే నడిచి పోతున్నాయి !

సుబ్బ : ఒరే ! మీ వాళ్ళంతా ఇదిచేశారా సమ్మె !

చెవి : అట్టాగా సోమీ ! మా వాడు నాతో శెప్పనన్నా శెప్పలేదే ?

సుబ్బ : నువ్వూ – నువ్వూ చేస్తానట్రా ?

చెవి : నలుగురి తోపాటు నారాయణకద సోమీ !

సుబ్బ : ఆఁ హఁ ! ముసలి వీనుగనుకూడా వుసికొట్టి పెట్టారే !

[వెంకట్రాడ్రి వచ్చాడు]

సుబ్బ : ఓ ! సమస్కారం. రాండి, కూర్చోండి !

వెంక : మంత్రిగా వున్నారా ?

సుబ్బ : ఇప్పుడే లేచారు. వస్తారు కూచోండి.

[వెంకటాద్రి కూర్చున్నాడు. రామయ్య వచ్చాడు.]

రామ : ఏం ? వెంకటాద్రీ ! రాత్రి కనుపించలేదే ?

వెంక : పనేముంది గనక ?

రామ : భోజనానికిరాడా రాలేదు ?

వెంక : అస్వస్థత లేదనుకొని రా లేదులెండి ! ఆనందయ్యగారు వున్నారా ?

రామ : ఉండ కెక్కడ కెళ్తారు ?

వెంక : ఊరి వెళ్తారని విన్నాను.

రామ : రేపు. నీ కెవరు చెప్పారు ?

వెంక : ఆఁ ఏదో విజయనగరం మహారాణీవారి అతిథులుగా వేసవి కాలయాపనకు వెళ్తారనివార్త !

రామ : అవును. మహారాణీవారు స్వయంగా ఆహ్వానించారు.

వెంక : వీరుకూడా స్వయంగానే వెళ్తున్నారుగా !

రామ : ఎండ లిప్పటికే మండిపోతున్నాయి వెంకటాద్రీ ! ఏమంటావ్ ?

రామ : సత్యం ! సత్యం పలికావు ! ఇంతకుముందే నేనూ సుబ్బన్నతో అదే అన్నాను. కలికాలం భారతంలో—

సుబ్బ : తిక్కన భారతంలో—

రామ : అవును. ఆ మహానుభావులు ముందుగానే తెలుసు కున్నారిదంతా – అన్నా కుగదా—

ఆనం : (వస్తూ) ఏం వెంకటాద్రీ ! పిల్ల కనుసించలేదే !

వెంక : ఇప్పుడు కనిపిస్తున్నాగా !

ఆనం : ఆఁ – ఏం విశేషం ?

వెంక : తమతో మాట్లాడాలని వచ్చాను.

ఆనం : ఏం ? ప్రైవేటా ?

వెంక : కాంగ్రెస్‌లో చేరిన మొగుడికోజీ Private అన్నది మాయమయింది.

ఆనం : అవునులే అసలు విషయం ఏంటి ?

వెంక : సత్యాన్ని ఎందుకు అరెస్టుచేశారో తెలుసుకోవచ్చా !

ఆనం : ఆహా ! అరెస్టుచేసిన పోలీసువాళ్ళనడిగి తెలుసుకో వచ్చు !

వెంక : చేయించినవాళ్ళ నడిగితేకదండా తెలుస్తుంది.

ఆనం : వెంకటాద్రీ, తెలిసీ తెలియకుండా మాట్లాడకు.

రామ : ఎప్పుడూ వెంకటాద్రిని తొందరపడ్డాము.

వెంక : నాకు తెలుసు. తమరు చెప్పాల్సిన దనవసరం.

ఆనం : వెంకటాద్రీ! గౌరవం ఇచ్చి తీసుకోవాలి. తెలిసిందా?

రామ : వెంకటాద్రికి తెలియం దేముంది లేండి !

వెంక : అవును. నాకు చాలా చాలా తెలుసు. తెలిసినవన్నీ వెల్లడిచేసేకాలం ఇంకా రాలేదు. వస్తుంది త్వరలో వస్తుంది.

ఆనం : వెంకటాద్రీ ! నేనే సత్యాన్ని అరెస్టు చేయించానను కున్నా కారణం చెప్పాల్సిన అగత్యం లేదు.

వెంక : ఎందుకుంటుంది. కొత్త ఆర్డినెన్సు మీ కాలాంటి అధికారం ఇచ్చింది. కానీ మీరు ఆర్డినెన్సుల బలంమీద కాదు ఇంతకాలం బతికింది. ప్రజాబలంమీద. ఆ ప్రజ ఇంకా ప్రపంచంలోవున్నారన్నది మరచిపోకండి.

ఆనం : మేము మరచినా అప్పుడప్పుడు జ్ఞాపకం చేయటానికి నిన్ను నియమించుకొంటాంలే !

వెంక : అక్కర్లేదు. తలతగిల్తే మీకే తెలిసొస్తుంది.

ఆనం : ఇంతకూ నువ్వనే దేమిటి ?

వెంక : సత్యాన్ని విడుదలచేయాలి ?

ఆనం : చేస్తాం.

రామ : చెయ్యక ఎన్నాళ్ళని వుంచుకుంటారు ? గవర్నమెంటు కేం ఇబ్బందికరమా సత్యం ?

వెంక : వెంటనే విడుదలచేయండి !

ఆనం : చేయకుంటే ?

వెంక : అనుభవిస్తారు పర్యవసానం !

ఆనం : శపిస్తున్నావా ? బెదిరిస్తున్నావా ? వెంకటాద్రీ ! ప్రజా శాంతికి భంగం కలిగించే ఎవరినైనాసరే క్షమించం. శిక్షించటానికి వెనుదీయం. ప్రజాప్రభుత్వం వచ్చింది కదా అని అనవసరంగా అరాచకాన్ని రెచ్చగొట్టటానికి ప్రయత్నించే కౌడీమూకను అణిచివేస్తాం,

తప్పదు నువ్వనవసరంగా జోక్యం కలుగజేసుకున్నావా విచారించాల్సి వస్తుంది.

వెంక : ఆహాహా ! ఎంతటి ప్రజాశాంతిరక్షణదీక్ష !

ఆసం : వెంకట్రాడీ ! Shut up !

వెంక : సరే ! వెళ్ళొస్తాను. రాజకీయాలకేనాడో సమస్కారం అన్నాను. కానీ కాంగ్రెసు కుళ్ళునుచూచి సహించలేక మరల కార్యరంగంలోకి రావాల్సివస్తుంది.

ఆసం : తమ 'శౌర్యసారథ్యం' లేదని కాంగ్రెసు కన్నీరు కార్చడం లేదు.

వెంక : ఏమన్నావ్ ? (చంకనున్న పుస్తకం విసురుగా బల్లమీద కొట్టాడు.) శౌర్యసారథ్యం ! ఆపును. చూస్తాపులే శౌర్యసారథ్యం ! నేను శౌర్యుడిని. ఈ శౌర్యరూపం ఎందుకొచ్చిందో తెలుసా ? మీరిస్పుడు హాయిగా కూర్చొని మొసగాళ్ళలా మీసాలు త్రిప్పుతున్నారే ఆ పదవులకు రక్తమాంసాలర్పించి యిలా శౌర్యశిఖ సయ్యాను. తెలిసిందా ? ఆనందయ్యా ! నిన్ను మోసం చేయలేవు. నాకు తెలుసు. నువ్వెప్పుడు కాంగ్రెస్‌లో చేరావో, ఎందుకు చేరావో, ఎలా పైకొచ్చావో సర్వం నాకు తెలుసు, పదవుల మత్తులో కళ్లు నెత్తికి పోయి మరచిపోయావేమో నువ్వు ! మహారాజుల, మహారాణీల పరిచయ భాగ్యాలకోసం బుజాలెగరేస్తూ పరిగెత్తే రకంకాదు నేను. జాగ్రత్త ! ఏనాటికో ఒక నాటికి తెలిసొస్తుంది. రామయ్యా ! నువ్వూ జాగ్ర

త్తగావుండు. నీ గుట్టు రచ్చకెక్కించక మానను. అప్పుడే ఆనందయ్య కళ్లు తెరుస్తాడు.....

ఆనం : వెంకట్రాదీ ! (బలగుద్ది లేచి "Get out" అన్నట్లు వాకిలివైపు చేయిచూపించాడు)

[వెంకట్రాదికి ఉద్రేకం తగ్గిపోయింది. ప్రశాంతంగా వెళ్ళాడు.]

రామ : ఒట్టి నోటిదురుసు నెచ్చన !

ఆనం : పైకి వెళ్ళిస్తాను. (వెళ్లాడు)

సుబ్బ : చనువీను యీను మరీ ఇవ్వరాదండీ !

రామ : సుబ్బన్నా !

సుబ్బ : అయ్యా !

రామ : ఎదిరింట్లో –

సుబ్బ : చిత్తం.....

రామ : ఆ అమ్మాయిని... తెలుసుకదూ ?

సుబ్బ : మనకు తెలియకేమండీ.

రామ : ఆనందయ్య కన్నుపడ్డదోయ్ ! అందుకే ఎప్పుడూ ఆ నేడమీది వరండాలోనే పురమాయిస్తాడు. ఆ అమ్మాయి కూడా అదేపనిగా...ఏమంటావ్ ?

సుబ్బ : అదెంత ఇదండీ ? మనం తలుచుకుంటే...నీళ్ళు తెలిసిందేగా !

రామ : నేనవతల పోతాను. సమయంచూచి కదిలించు... ఏం ?

సుబ్బ : చిత్తం ! తమరుమాత్రం ఆ ఇది !

రామ : చెప్తానులే !...

[ఆనందమ్మ వచ్చింది]

రామ : రాండి ! కూర్చోండి ! ఏరు దారిసుపోయే కుక్క అన్నట్టు మీరంటుంగా local లాగక్కర్లేదు. అతని స్వభావమే అంత ! మీకు భేటీయం దేముంది ?

[ఆనందమ్మ మాట్లాడకుండా కూర్చుంది]

రామ : సుబ్బన్నను గురించి మీకెందుకో విషయం చెప్పాలని వుంది.

ఆనం : ఆఁ – ఏమిటది ?

రామ : సుబ్బన్న కేసు మీరు వాదించటం–మీకాయన తెలిసుండే గా !

ఆనం : ఆఁ...

రామ : ఇన్నాళ్ళూ గుర్తు రాలేదు. మీరు బుచ్చిబాబుగారి పేరుద్వారా ఎందుకో గుర్తుకొచ్చారు. సుబ్బన్న కేసు వాదించటం. సుబ్బన్న పేరు వినగానే మీరు తెలిసిపోయారు ! ఇంత సన్నిహితులని మీరు చెప్పలేదు ! ఎట్లాగయితేనేం ఎవరో ఒకరు చెప్పి ఎలాగో శ్రమపెట్టి ఆ పేపరును మీరు చూడటం ఈ వాదనకు నిలబెట్టగలిగాగాం. కుర్రవాడు చూశాక తీసుకుపోయి పేస్తే బాగుంటుందని నేనే చెప్పవలసి వచ్చింది సుబ్బన్నకు. ఆ విషయమ్మీద ఏదో అడగబోయి కొన్ని నిమిషాలయింది—

ఆనం : అలాగే చూస్తాను.

రామ: సుబ్బన్నా ! చిక్కేం లేదుకదా బాగా పెట్టగలవా ?

సుబ్బ : పెట్టగలనండి !

రామ: సరే! త్వరలో అయిపోతుంచిలే ... ఇప్పుడే వస్తా. (వెళ్ళాడు)

[ఒక క్షణం అంతరా మౌనం]

ఆనం : సుబ్బన్నా !

సుబ్బ : చిత్తం.

ఆనం : ఎదిరింట్లో ఎవరో యీ ఉండటం ?

సుబ్బ : మనకు తెలిసినవాళ్ళేనండి.

ఆనం : ఒక అమ్మాయివుంది!

సుబ్బ : వుందండి.

ఆనం : వచ్చినప్పటినుంచీ చూస్తున్నా.

సుబ్బ : చిత్తం.

ఆనం : ఏలాంటి దంటావు ?

సుబ్బ : ఆ దానికేమండి ? కావలిస్తే యీ రాత్రికే—

ఆనం : Shut up !

సుబ్బ : చిత్తం ! చిత్తం!

ఆనం : ఇదేనా నీ పెద్దమనిషితరహా! Scondral ! నీ తాత్పుడు గుణం నాదగ్గరా చూపెడుతున్నావూ ? వెధవముండా !

[సుబ్బన్న : మీతోచక దెబ్బతిని నిలబడ్డాడు
రామయ్య యీ కేకలు విని వచ్చాడు]

రామ: ఏమిటండీ ? ఏమిటండీ ?

ఆనం : ఏమో పెద్దవనిషి అనుకున్నా, తాత్పుడు గాడనుకోలేదు.

రామ: ఏంటి సుబ్బన్నా అది ?

సుబ్బ : (కొంచెం తటపటాయించి గుటకలు మింగి) అయ్యగారు...

ఆనం : ఆఁ అయ్యగారు ?

సుబ్బ : ఎదిరింటి అమ్మాయి విషయం అడిగారు...

ఆనం : ఎవరా ఆ అమ్మాయి అని అడిగితే తార్కాణమని అర్థమా ? అదికాదండీ ... నేను వచ్చినప్పటి నుంచి చూస్తున్నా – ఆ ఎదురింటి అమ్మాయి అదేపనిగా కిటికీ తెరుచుకొని నావంకే చూస్తూండటం. ఎవరా ఏమిటా అని అడిగాను. ఆ మాత్రానికే నిజగుణంలో బైటపడ్డాడు.

రామ: పోరబాటులేండి. సుబ్బన్న అలాంటివాడు కాడు. ఇంక నీతో ఏమీ చెప్పలేక అలా అనివుంటాడు. అంతే ! సుబ్బన్నా ! మంచిపని చేశావోయ్ ! ఆ మధ్య స్నీక రెవకో ఆడోళ్ళు ఇద్దరిని వెంటేసుకొని బీచ్‌కిపోయి తన్నులు తిన్నాడట, ఆ గతి పట్టించాలనుకొన్నావేం ఆనందయ్యకూ ?

ఆనం : ఎవరో నీచుడు మొగ్గితే అందరూ అంటేనా ?

సుబ్బ : క్షమించండి ! బుద్ధి గడ్డితిన్నది ! మన్నించండి !

ఆనం : సరేలే వెళ్ళు !

[సుబ్బన్న లోపలికి బైటపడ్డాడా అనివెళ్ళాడు. చెవిటయ్య వచ్చి ఒక ప్రక్క నిల్చున్నాడు. రామయ్య 'ఏమిటని' సైగతో అడిగాడు.]

చెవి : మనమండీ !

[రామయ్య పక్కన ఆలోచిస్తూ ఉన్నాడు.]

చెవి : ఈ రోజు నెలకరికి రాలేనండి.

రామ: ఏం ? ఏమొచ్చేసిందిరా ? బాగున్నావే ?

చెవి : ఏమీ రాలేదుగాని రా ఇంకా ! బాగానేవున్నా !

రామ: మరింకేం ?

చెవి : మా యాళ్ళందరూ సమ్మె చేస్తున్నారండి.

రామ: ఆఁ—

చెవి : సమ్మె చేస్తున్నారండి.

రామ: అయితే ఏమంటావు ?

చెవి : నలుగురితోపాటు నారాయణగాడి నానుకుండా !

రామ: నువ్వూ సమ్మె చేస్తావట్రా ?

చెవి : మరి సంగం కట్టబాటు కదండీ?

ఆనం : ఎందుకురా సమ్మె !

చెవి : సత్యంగోరిని అన్నాయంగా శెరలో ఏసారండీ ! అందుకని !

ఆనం : సత్యంను వేస్తే మీకేమిరా ?

చెవి : అయ్యోబాబూ ! అట్టా వూర్కోగలమా ? మా కోసం ఆయన తిండి తిప్పల్లేక, ఎండావాననక పనిచేత్తుండారే! మా కోసం ఇల్లూ వాకిలి వదిలొచ్చి మాతోబాటు వూరిపాకల్లో పడుండాడే మారాజు ! దేవుడుగదండీ సత్యంగారు ! ఇదేం విపరీత రాజ్జెమో ఇట్టావచ్చింది ! ఇంగిలీసోడేల్తుండాడేంబాబూ ఇంకా! మనోళ్ళొచ్చారు.

మనోళ్ళు మంతురులయ్యారంటూనే వట్టిదేనాండి! మనోళ్లే మనల్నిట్టా శేత్తారంటారా? సత్తెంగారు ఏం జేశారని? వేదోళ్ళకి మాకు తిండిసున్నా ఇమ్మన్నాడనా బాబూ! మాకు నాలుగచ్చరాలు శెప్పించాడే! తాగుకు మాన్పించాడే మారాజు! ఆయన్నిట్టా, ఆ దేవుణ్ణిట్టా శెనకలో బెట్టినోళ్ళు ఏం సల్లగుంటారు?

రామ: సరేలేవోయ్ మళ్లా నువ్వీయింట్లో అడుగు పెట్టటానికి వీల్లేదు, సరేనా?

చెవి : తమరిష్టమండి!

రామ: బాగా ఆలోచించావా?

చెవి : శిష్టసుండి.

రామ: సరే – మూటాముల్లెలో కనులు...వెళ్ళు... వెళ్ళవోయ్!

చెవి : శిష్టం...

రామ: మళ్ళా సత్యం మెతుకుపెట్టలేదు.

చెవి : ఎనకూ ముత్తిసే పెట్టారండీ శెనుటోడిత్తేనే! (వెళ్ళాడు)

[రామయ్య బయటకు వడాయు చేస్తున్నాడు.]

రామ: బుర్ర లేనిమూక! గొర్రెలమంద!

(బయట కలకలం; మొదట సన్నగా ... రాను రాను గట్టిగా పాట వినిపిస్తుంది.)

పదవుల మత్తులో ప్రపంచమంతా
మరచిపోయిన మంత్రుల్లారా!

కాంగ్రెసు కుళ్ళిన కంపు పుట్టినది
కన్నులు తెరచి గమనించండీ !

[మధ్య మధ్య నినాదాలు]

రామ: ఈ రోజింపు బయల్దేరినట్టున్నారు.

ఆనం : .....

సత్యాగ్రహపు సమరమునాటి
శపథాలన్నీ మరచారా ?
ఎన్నికలప్పటి వాగ్దానాలు
ఇంతలోనే మరచారా ?

రామ: వీళ్ళతాము ! ఏడవలేకపోయారూ వెధవలు ! వీళ్ళకు తగ్గట్టు కవులుకుండా చేసుతారు పాటలు వ్రాసివ్వటానికి.

కుళ్ళినచోటు కోసేత్తేనే
ముందుబతుకు మీకుంటుంది !
నిర్లక్ష్యంగా నిద్దురపోతే
సంఘము సుత్తి పెట్టొస్తుంది !

రాము: ఏమిటి అంత తీక్షణంగా ఆలోచిస్తున్నారు ఈ చిన్న విషయాన్ని గురించి ?

ఆనం : ఏమీ లేదు !

రామ: ఏమిటో కలికాలం ! అంతా తలక్రిందులైంది. అన్యాయం పెరిగిపోతూంది. తిన్నయింటికి వాసాలెంచే తత్వం అధికమవుతూంది. పెట్టి పోషించేవాడికే గుంట తవ్వడం మొదలెట్టారు. చూచారుగా? వచ్చింది...ఆ శాస్త్రిల్లో

చెప్పారే ఆ ప్రళయం – అంతా వినాశనంచేసే ప్రళయం – అది దాపురించింది...భగవద్గీతలో అన్నట్లు – "యదాయదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారతా। అభ్యుత్థానమధర్మస్య తదాత్మానం సృజామ్యహం" అని...భగవంతుడు ఎక్కడో ఎప్పుడో అవతరించాడు అధర్మాన్ని నిర్మూలించటానికి! తప్పదు! (రాళ్ళ కిటికీలకు తగిలినశబ్దం) కోటిగా! సుబ్బన్న! చూడండీ! రాళ్ళు విసురుతున్నట్టనాన్నరు! చూడండిరా! (మళ్ళా అదే శబ్దం)

ఆనం: నేనిక్కడ వున్నంతసేపు ఇదంతా...నేనే వెళ్తాను.

రామ: ఆఁ – ఆఁ – ఆఁ – ఆక్కర్లేదు. మీరు వెళ్ళటం దేనికి...పోలీసులు లేరటండీ! ఇవంతా ఆ కమ్యూనిస్టుల గ్యాంగే!

ఆనం: – – హో – – లీ – – సు – – లు – –

[మోహన్ కెవ్వుమని కేక వేశాడు]

రామ: కోటిగా! కోటిగా!

సుబ్బ: (పరుగెత్తి కొచ్చాడు) అయ్యా! అయ్యా! చిన బాబు!...

రామ: ఏమిరా? ఏమిటి సుబ్బన్న!

సుబ్బ: రాయితగిలి పడిపోయారండీ!

రామ: ఆఁ
ఆనం: ఆఁ } (రెండడుగులు ముందుకు వేశారు.)

[కోటిగాడు మోహన్‌ను చేతులమీద తెచ్చాడు]

రామ: మోహన్ ! బాబూ ! ... దొర్కాగ్యుడా ! వెళ్ళు ! డాక్టరును తీసుకు రారా ! వెళ్ళు ! ఇటువెళ్ళు దొడ్డిదారిని ! (మోహన్‌ను Table మీద పడుకోబెట్టాడు) చూశారా ! ఈ రౌడీమూక దౌర్జన్యం !...పసిబిడ్డను కొట్టటానికి ఎట్లా చేతులాడాయో!

ఆనం : రామయ్యగారూ ! Circle కు కబురు చేయండి.

రామ: సుబ్బన్నా ! వెళ్ళి Circle తో ఆనందయ్య రమ్మంటున్నారనిచెప్పు. వెళ్ళు...త్వరగా ఇటు దొడ్డిదారిని ! (మోహన్‌ను లోపలికి తీసుకెళ్ళాడు)

ఆనం : .....(ఇటూ అటూ పచారు చేస్తున్నాడు)

రామ: (మళ్ళా వచ్చాడు) నా బిడ్డకు దెబ్బతగిలిందని మీరు వాళ్ళమీద నీచయస్ కేస్ తీసుకోండి. ఏదో అల్లరినులు. వాళ్ళపాపాన వాళ్ళుపోతారు. అయితే ! పోలీసులతోకూడా ఏదో మంచిమాటలతో గుంపును వెళ్ళగొట్టమని చెప్పండి. వాళ్ళమీదకు లాఠీచార్జీచేసినా, తుపాకులుపెట్టి కాల్చినా పర్వాలేదండి, పోనీ మూర్ఖులు !

ఆనం : మోహన్ ఎక్కడ పుట్టాడు ?

రామ: లోపలే పుట్టినా డండి. ఎప్పుడు వెళ్ళినా వెళ్ళినా బయట ఏదో వ్యూహరచన జరుగుతూందని. నాకు మాత్రం ఏంతెలుసు, ఇంత జరుగుతుందని, వాణ్ణి జాగ్రత్త పెట్టటానికి ?

ఆనం : .....

కోటి : (వచ్చాడు) డాక్టరుగా రొచ్చారండి.

సుబ్బ : (వచ్చాడు) సర్కిల్ వచ్చారండి.

ఆనం : మేడమీద వుండమను వస్తున్నా.

[రామయ్య, ఆనందయ్య, కోటిగాడు, సుబ్బన్న వెళ్ళారు. ఒక్క క్షణంలో సుబ్బన్న వచ్చాడు. ఇటుటు పచారు చేస్తున్నాడు. వాకిట్లో కాబోలు విచ్చగాడు "నమ్మినవారిని మోసము చేయుట న్యాయముకాదురా సుబ్బనాధా!" అని పాడుతున్నాడు. రామయ్య, ఆనందయ్య వచ్చారు.]

ఆనం : ఫర్వాలేదులేండి. డాక్టరును ఇక్కడే వుండమన్నాంగా! నేను సర్కిల్ తో మాట్లాడి వస్తాను.

రామ: మీరేం తొందర పడకండి. వాళ్ళ పాపాన వాళ్ళే పోతారు.

ఆనం : .....(వెళ్ళాడు)

సుబ్బ : వీధులంతా ఒకటే గోలండి. ఒక్కరినీ పోనివ్వటం లేదు. అందరూ పోలీస్ స్టేషన్‌కు చేసుకున్నారు.

రామ: ఊఁ – (పచారు చేస్తున్నాడు)

సుబ్బ : మరి నా ఇది!

రామ: ఏంటయ్యా! ఒకవైపు తగులబడి పోతూంటే చుట్ట ముట్టించుకోవాలనే వాడివిగా వున్నావే? ఏంటి నీ ఇది?

సుబ్బ : అదేనండీ ఆ ఉద్యోగం!

రామ: చెప్పానుగదయ్యా! వెంటనే నీ చేతుల్లో ఆగ్గరు పెట్టలేదనేనా నీ ఏడ్పు?

కోటి : (వచ్చాడు) చిన్న బాబుగారికి జ్వరం వచ్చిందండి.

రామ: ఆఁ - (వెళ్ళాడు)

[మళ్ళీ బిచ్చగానిపాట]

సుబ్బ : వెళ్ళవోయ్ ! వెళ్ళు ! ఎవరికి నీ హితబోధ ! నమ్మిన వారిని మోసం చేయకపోతే మేడలెట్లా కడతాం ! (పచారు)

[రామయ్య వచ్చాడు]

సుబ్బ : అది కాదండీ ?

రామ: అబ్బబ్బ ! నాతాడు తెంచుతున్నావే ! ఏది కాదు ?

సుబ్బ : అడిగితే అంత ఇదయితే ఎట్టాగండీ !

రామ: అడగటానికి సమయం సందర్భం లేదూ ?

సుబ్బ : సమయం దాటిపోయిందండి !

కోటి : చినబాబుగారు పిచ్చిపిచ్చిగా కలవరిస్తున్నారండి.

రామ: ఏమని ?

కోటి : సదువుకున్న పద్యాలండి !

[రామయ్య కూలపడ్డాడు.]

సుబ్బ : ఆ వుద్యోగం -

రామ: ఆఁ -

సుబ్బ : అయిపోయిందండీ !

రామ: అయిపోతే ఆ బంగాళాఖాతంలోపడు. ఆ సెక్రటరేట్ గోడకేసి తల పగులగొట్టుకో !

సుబ్బ : అంతేనాండీ ?

రామ: అంతగాక నన్నేం చావమంటావా ? ఎవరికయింది ? ఎవరు చెప్పారు ?

సుబ్బ : సర్కిల్ కొడుక్కి అయిందటండీ. డ్యూటీలోకూడా చేరాడట. ఇప్పుడే చెప్పారు.

రామ: నీ కర్మకు ఏడు కూర్చుని.

సుబ్బ: వెయ్యి రూపాయలూ జేబులోవేసుకొని ఆయన నవ్వుతుంటారు కదండీ !

రామ: అవునండి !

సుబ్బ : ఏంటీ యీ దౌర్జన్యం-యీ మోసం!

రామ: ఎవరిది ! ఎవరిదంటా ?

సుబ్బ : ఎవరైతే ఏమండీ ! వెయ్యి రూపాయలకు వెయ్యీ క్షవరంచేసి, వుద్యోగానికి వుద్యోగం మున్న జుట్టి అడిగితే ఇదాండి జవాబు !

రామ: మరి చేతులు కట్టుకొని జవాబు చెప్పా లంటావు ?

సుబ్బ : చేతులు మూపుకొంటూనే చెప్పండి. ఏం పర్వాలేదు.

రామ: జవాబు చెప్పాలా నీకు. ఎందుకూ ?

సుబ్బ : వెయ్యిరూపాయలు గుటకాయస్వాహా చేసినందుకు. అట్టా చేయలేని ఆయన ముందుగానే చెప్పేస్తేపోలా ? ఎందుకూ యీ వెధవ కక్కుర్తి ! కాంగ్రెసువాళ్లే ఇట్టా లంచాలకు కక్కుర్తిపడితే ఇంకే ముందండి ! మంత్రిగారుకదా మనవాడుకదా అని నమ్మినందుకేనా ఫలితం.

కోటి : చినబాబుగారు మంచంమీద నిలవటం లేదండీ. పూర్తే ఏడుస్తున్నారు.

రామ: ఆఁ—

సుబ్బ : ఆ వెయ్యీ కక్కిస్తారా కక్కించండి. లేదా మంత్రి అయితే తర్వాతచూద్దాం ముందు నడివీధిలో మానం కడిగేస్తాను. లంచాలుతినే కాంగ్రెసు మంత్రులున్నారని ప్రపంచానికంతా చాటేస్తా. ఏమనుకున్నారో! రౌడీకి రౌడిని – మంచికి మంచి! అంతే!

రామ: లంచం తీసుకున్న ఆనందయ్యనే అడగవోయ్! (పెద్దగా అరిచి పోబోయాడు. ఆనందయ్య ఎదురొచ్చాడు. రామయ్య ముఖంలో నెత్తురుచుక్క లేదు. ఆనందయ్య గమనించాడు. తలవంచుకొని వెళ్లాడు)

[తెరజారింది]

—...—

[కొండవ రంగంలోని దృశ్యమే. వెంకటాద్రి రాతి తిన్నె మీద కూర్చున్నాడు. చేతిలో ఒక గుడ్డుకర్ర పట్టుకొని రాముడు ప్రక్కన్నే నేలమీద కూర్చున్నాడు దీనంగా. తెర తీసిన కొంతసేపు నిశ్శబ్దం. వెంకటాద్రి రాముడి ముఖంవైపు చూచాడు. రాముడు కళ్ళనీళ్ళు తుడుచుకొంటున్నాడు.]

వెంక : (గమనించి) రాముడూ !

రాము: అయ్యా !

వెంక : ఎందుకు ఏడుస్తున్నావు !

రాము: ఏం లేదులెండి !

వెంక : చెప్పు ! ఫర్వాలేదులే చెప్పు. నాతో చెప్పటానికేముండా జంకా !

రాము: మన్నించండయ్యా ! మణు నేదో మాదిరవు తుండాది సత్తెంగారిని తల్సుకుంటే !

వెంక : సత్యాన్నిగురించి అంత చింతించాల్సిన పనిలేదు. వాడికేం భయంలేదు, మనం చేయాల్సిన ప్రయత్నం చేస్తున్నాం. త్వరలోనే విడుదలై వస్తాడు.

రాము: అదికాదండి. తమరేమీ అనుకోకుంటే శెప్తానండి.

వెంక : చెప్పు రాముడూ ! ఎందుకూ భయం !

రాము: సత్తెంగారి కాడకూడా మే మిట్టాగే అనుకున్న దనుకున్నట్లు శెప్పేశే వోళ్ళం. ఆయనెన్నడూ కోప్పడి ఎరగడు ! తప్పుంటే నవ్వుతా శెప్పేవారుమాకు బుద్ధి. మంచిదైతే ఒప్పుకొనేవోరు.

వెంక : నేను మాత్రం సత్యంలాంటి వాడినికానూ ? నాకూ సత్యానికీ చాలా తేడా అగుపిస్తుందా మీకు ?

రాము: అవునండి. ఏదో ఇనంగా అనుకోకండి. సత్యంగారైతే యీ పాటి కిట్టా ఇక్కడ వుకుండేవాడా ! అన్నెం పున్నెం ఎరగని మమ్మల్నట్టా నడియాదుల్లో వదిలేసి చెట్టుకింద కూకునేవాడా ? నాకు బాగా గవనం. మా బోటా టానాడాయన తిరగటం, పోలీసుల్రావటం లాఠీవిసరటం – ఆయనందరికన్నా ముందెల్లటం–తల్సుకుంటే గుండెలు నీరైపోతుండాయి. కళ్ళుమూసి తెరిశాం... నెత్తురుకాకుతూ సడుండారు ! ఆ ఛనంలో కూడా "మీమాటని నూడండిరా ! నాకోసం వెనక్కురాకండి" అన్నారా మూరాజు ఏడుండారో ! ఎట్టుండారో ! (అంత సెద్దవాడు వెక్కివెక్కి ఏడవటం మొదలెట్టాడు. వెంకటాద్రికి కళ్ళనీళ్ళు వచ్చినవి. తుడుచుకొని రాముడిని తడుతూ)

వెంక : రాముడూ ! ఈలా చూడు ! నా మాటవిను. నేను వాళ్ళనంతా అక్కడ పోలీసుల దౌర్జన్యాలకు గురిగా వదిలేసి ఇక్కడ చల్లగా ప్రాణభీతితో, హాయిగా తప్పించుకొని కూర్చున్నానని కదూ నువ్వనటం ! రాముడూ ! వెంకటాద్రిని తెలుసుకోవటం అంత సులభం కాదోయ్ పిచ్చివాడా !

[సుబ్బన్న వెనక్కు, ఇటూ అటూ తిరిగి చూచుకొంటూ జంకుతూ వచ్చాడు.]

వెంక : (దూరంనుంచే గమనించి) ఓ! పత్రికాధిపతులా! రాండి! రాండి! ఏ మిలా దయచేశారు యీ పాప కూపంలోకి?

సుబ్బ : (కొంచెం చివుక్కుమన్నది కానీ లేనివ్వు తెచ్చుకొని) స్వర్గానికి స్మశానంనుండే పోవాలి అంటారు గదండీ! అదీ తమబోటివారున్నప్పుడు ఇది పాపకూపం ఎలా అవుతుంది?

వెంక : ఇది రామయ్య భవంతి కాదండీ! రంగుమార్చుకున్నారేమో! ఆఁ – ఇంతకూ వూరకరారు మహాత్ములు – కదా? ఏం విశేషం?

సుబ్బ : ఏమున్నాయి? మీకు తెలియందీ? చూస్తున్నారుగా జగుగుతూన్న నాటకమంతా?

వెంక : సూత్రధారుడెవరో కనపడలేదే?

సుబ్బ : అదే! ఆ ఇదే తమతో మనవి చేసుకుందామని వచ్చాను. చూచారూ? ప్రపంచంలో సత్యం చెప్పే వారు చాలా తక్కువ. ఏ ఒకరిద్దరు సత్యం చెప్పాలనుకున్నా విని నమ్మేవాళ్ళు అసలే ఇదండి! ఏమంటారు?

వెంక : రామయ్యదగ్గర నేర్చుకున్న నీతిపాఠాలు నాదగ్గర రెందుకు వప్పజెప్పుతారు? కానీండి!

సుబ్బ : మంత్రి వచ్చినప్పటినుండి చాలాచాలా అన్యాయాలు మహా ఇదిగా జరిగినవండి...(ఇటూ అటూ చూచి)

లంచాలకు ఒడిగట్టడంకూడా జరిగిందంటే! అన్నిటికీ నా దగ్గర వివరాలున్నవి...అది కాస్త మనబోటి వాళ్ళమైనా బైట పెట్టకపోతే – ఇది?

వెంక : అవునుమరి, అన్యాయాన్ని అరికట్టాల్సినవారు పత్రికాధిపతులు.

సుబ్బ : అదెంతపనండీ. పేపర్లో ఇదిచెయ్యాలంటే చేయవచ్చు. ముందుగా మీబోటి పెద్దమనుష్యుల ఎదుట పెట్టుకొని ముఖంమీద అడిగేస్తే ఇదిగా వుంటుందని.

వెంక : ఓహో! అందుకోసం దయచేశారా?

సుబ్బ : చిత్తం! తమరొకసారి దయచేస్తే —

వెంక : (చేతికర్రతీసి తిన్నెమీద బాదినాడు. ఆ శబ్దానికి సుబ్బన్న అదిరిపడ్డాడు. వెంకటాద్రిలేచి నుంచున్నాడు. సుబ్బన్న విస్తుపోయి అలా చూస్తున్నాడు. అప్పుడు వెంకటాద్రిని చూస్తే సగం వామనావతారం సగం నరసింహావతారం అనిపిస్తుంది) పాతాళానికి అణిచేస్తాను. జాగ్రత్త! మూతులునాకే కుక్కా-! నా దగ్గరకు పరుగెత్తావూ ఇప్పుడు? అక్కడ పాకం చెడేటప్పటికి ఆ వెయ్యి రూపాయలూ రాబట్టుకోటానికి యీ ఎత్తు వేశావూ? పో – వెళ్ళు – యీ పొలిమేరల్లోకి రాకు ఎముకలు విరగబాదుస్తాను పో!

సుబ్బ : ...అదికాదండీ...యదార్థం వెల్లడిచేయాలి గదండీ!

వెంక : పోవోయ్ డాఫర్! యదార్థం నీబోటి శుంఠలవల్లవు తుందా వెల్లడిచేయటానికి? యదార్థం తనంతట అదే

బయటపడుతుంది ! నీ స్వార్థానికి, నీ వెయ్యి రూపాయలకోసం బయటపెడతావూ ? ఒరే ! వీడు వెంకట్రాది ! వీడి వెంట్రుకనుకూడా మోసం చేయలేవు. వెళ్లు ప్రాణాలతో బతికి పో – పో ! – – –

(సుబ్బన్న లేచి కొంతదూరంలో నిలబడినున్నాడు)

వెంక : (ఒక పెద్ద రాయితీసి) పోతావా ? లేదా ?

(సుబ్బన్న పరుగెత్తాడు)

వెంక : (ఆ రాయి దగ్గరే పారేస్తూ) డాఫర్ వెధవ ! నాకు టోపీ వేద్దామని వచ్చాడు...చూశావా ! రాముడూ!

రాము: వెపంచకం మరీ విపరీతమవ్వతుండాదంకి !

[చిన్నయ్య రొజుకుంటూ పరుగెత్తుకొచ్చాడు.]

వెంక : చిన్నయ్యా ! ఏమిటగే ?

చిన్న : పోలీసోళ్ళొచ్చారండి.

వెంక : రిజర్వేనా ?

చిన్న : అవునండి.

వెంక : వాళ్ళమీద రాళ్లుపడ్డాయి అవునా ?

చిన్న : అవునండి. మనోళ్ళెనకు కారండి కొట్టింది.

వెంక : నాకు తెలుసు. తర్వాత లాఠీచార్జీ మొదలెట్టారు అంతేనా ?

చిన్న : అవునండి.

వెంక : మనవాళ్ళేం చేస్తున్నారు ?

చిన్న : నిలబడి ఉన్నారండి.

రాము: నిలబడి వుండాను, తలలుపగిలి సత్తాను. పిల్లాజల్లా పల పల రాలిపోతారు. మీరిక్కడే కూకోండి. సల్లగా శెట్టుకింద కూకోండి. సత్తాను నాయాళ్ళు (కడుపు మంటతో అన్నాడు.)

వెంక : రాముడూ !...(వీపుమీద తడుతూ) రాముడూ !... (చేతిక్రర రెండుమూడుసార్లు రాతితిన్నె మీదకొట్టాడు) ఊఁ – సరే వెళ్తాను. రాముడూ నీ సందేహాన్ని తీర్చే అవకాశం వస్తుందో రాదో ! నేను స్వయంగా నీకు నచ్చచెప్పే కాలం రాకపోవచ్చు. కానీ వెంకట్రాది ఆలోచన, వూహ, సరిగ్గా జరిగితే ఇంతవరకు జరుగుతున్నట్లు జరిగితే త్వరలో నీకే అర్థమవుతుంది యీ వెంకట్రాది ఎందుకక్కడ వుండినది. సరేనా?...వస్తా! జాగ్రత్త ! ఏమైనాసరే ! చావనుమాత్రం కోరితెచ్చుకోవద్దు! అలాగని పిరికిపంద కావద్దు! రా! చిన్నయ్యా!

[చిన్నయ్య, వెంకట్రాది పరుగుమీద వెళ్ళాగు. రాముడు వాళ్ళు కనుమరుగైనవరకు అలా చూస్తున్నాడు. ఒకటి రెండు నిముషాలు అటూ ఇటూ పచారుచేశాడు; తిన్నెమీద కూర్చోబోతున్నాడు.]

సబ్ : (వచ్చి) ఎవర్రా అది ?

రాము: (ఉలిక్కిపడి) నేనే !

సబ్ : నే నంటే ? నీ పేరు ?

రాము: రాముడంటారు ?

సబ్ : గూడెంలో ఇంకా ఎవరున్నారు ?

రాము: ఓరులేరండి.

సబ్ : ఆడవాళ్ళు ?

రాము: లేరండి.

సబ్ : ఎక్కడి కెళ్ళారు ?

రాము: అదేమోనండి !

సబ్ : ఊఁ – ఇట్టా చెప్తావా నువ్వు, ఇచ్చేదిస్తే చెప్తావు !

రాము: ఆడోళ్ళతో మీ కేంపనండి.

సబ్ : మీ కేంపనో మాకూ అదే !

రాము: మర్యాదగా మాట్లాడండి. మీకూ ఆడోళ్లుండారు.

సబ్ : ఆఁ – (కర్రఎత్తి) ఇప్పుడు కాదులే ! మీ గూడెంలో కల్లు పూడ్చిపెట్టి వున్నారు ఎక్కడ ? చూపించు!

రాము: మా గూడెంలో కల్లాండి ?

సబ్ : అవును తెలుగు అన్నం కావటంలేదేం ? చూపించవోయ్ !

రాము: నాకు తెలీదండీ ! అస లిక్కడ వుంటే కదండీ చూపటానికి ?

సబ్ : లేదూ !

రాము: లేదు.

సబ్ : లేదూ ?

రాము: లేదనికదండీ శెప్పటం ?

సబ్ : లేదూ ? (చెంపమీద దెబ్బవేశాడు)

[రాముడు కర్రఎత్తాడు; సబ్‌ఇన్‌స్పెక్టర్ పిస్టల్‌తీశాడు. రాముడు కర్ర దింపేశాడు. కళ్ళనీళ్ళు వస్తున్నవి.]

సబ్ : ఏడవస్తున్నావటోయ్ మొనగాడా ?

రాము: మొనగాడు కాకకాదు ఏడవటం. ఈ జనమలో ఇంత అగుమానం ఓర్చుకోలా ! నీ పిస్తోలు చూచికాదు కర్ర దింపింది. నత్తెంగారు శెప్పినమాటే ఎంకటాద్రయ్య శెప్పివెళ్ళాడు "సావును కోరి తెచ్చుకోవద్దని ఆళ్ళకు జవాబు శెప్పాల ! నీ అంత తేలిగ్గా నేను సావటానికి వీల్లేదు. తెలిసిందా ! లేకుంటే ఈ పాటికి నీ పెద్దోళ్ళను శేరుకునే వోడివి !

సబ్ : సదవోయ్ ! సద !...ఊఁ – (మెడబట్టి గెంటుతాడు. కొంతదూరం అట్లా నెట్టుకొనిపోయి ఒక్కసారి ఆగి) ఆ కట్టిగో యీ మన్నును మెల్లగా తీసే ! ఊఁ—— (రాముడు అట్లా చేశాడు) ఆ కుండలు పైకిలాగు. ఊఁ – లాగవోయ్ ! చూస్తావేం ? లేదట లేదు. ఏమి టిది ? కల్లుకాదూ ! దొంగ వెధవలు !–

రాము: మోసం !

సబ్ : ఆఁ హూఁ – మోసమేనా ?

రాము: అన్యాయం !

సబ్ : అంతేనా ?

రాము: అవును అంతే !

సబ్ : ఇంకో చెంప మిగిలుంది తెలుసునా !

రాము: నా కింకో చెంప ! మీది తలే మిగిలుంది.

సబ్ : ఆఁ – (ఒక దెబ్బకొట్టాడు) తీసుకోవోయ్ ఆ కల్లు ! నెత్తిన పెట్టుకో – నడు——

రాము: ఏడికి ?

సబ్ : అత్తగారింటికి ! ఊఁ – (ఇద్దరూ నడుస్తున్నారు. ఒక కుక్క వూర్కే మొరుగుతూంది. మొరిగి మొరిగి అలిసిపోయి పడుకొని వుంది.)

[ఒక్క-క్షణం మళ్ళీ మొరుగుతూంది; చిన్నయ్య "రాముడూ రాముడూ" అంటూ పరుగెత్తుకొచ్చాడు. గూడెమంతా నిదుకుతున్నాడు అరుస్తూ. అతని పిలుపుకు కుక్క మొరుగుతూ బయలిస్తుంది. ఆ భాష వాడికర్థం కాలేదు.]

చిన్న : (చివరిసారి) రాముడూ ! తుపాకులు కాలుస్తుండార్రా! లచ్మి—రాముడూ — లచ్మి — (బిగ్గరగా అరుస్తూ వెళ్ళాడు.)

[మరొక క్షణం మళ్లా కుక్క మొరుగుతూంది. చెవిటయ్య నెత్తురు కారుకుంటూ వచ్చాడు. పడుతూ లేస్తూ, "చిన్నయ్యా, చిన్నయ్యా !" అంటూ అరిచాడు. కుక్కే బదులు చెప్పింది మళ్లా. "చిన్నయ్యా ! పోలీసులు కాల్చేశార్రా! కాల్చేస్తుండార్రా" అంటూ పడిపోయాడు. కుక్క అలిసిపోయి మూలుగుతూంది. సుబ్బన్న తొందర తొందరగా వచ్చాడు. కుక్క మొరగలేదు, మూలుగుతూంది.]

సుబ్బ : వెంకటాద్రీ ! వెంకటాద్రీ ! (ఇటటు చూశాడు. చెవిటయ్య అగుపించాడు. దగ్గరకెళ్ళి చూచి) చెవిటిగా ! చెవిటిగా !

చెవి : (కదిలాడు.)

సుబ్బ : నెత్తురు ! అరె !

చెవి : (పోతున్నానని సైగచేసి) ఏమిటి ? (అని అడిగాడు)

సుబ్బ : వెంకటాద్రి ఎక్కడ ?

చెవి : (అక్కడ అని సైగచేసి) "పోలీసులు, తుపాకులు!" (అన్నాడు మెల్లగా.)

సుబ్బ : రామయ్య గుట్టంతా ఆనందయ్యకు చెప్పేశాను. వెంకటాద్రి రావాలి.

[చెవిటయ్య తల వాల్చేశాడు.]

సుబ్బ : పోయాడు.....(వెళ్లాడు.)

(మరొక నిమిషం దూరంగా ఆహా కారాలు. మెల్లమెల్లగా దగ్గరగా వినిపిస్తున్నవి. కొన్ని ఆస్థిపంజరాలు ఒక మంచంమీద వెంకటాద్రిని మోసుకొచ్చినవి. కుక్క- లేనిపీకతో లేచి వాళ్ళ కాళ్ళచుట్టూ తిరిగి పడిపోయింది. నుంచాన్ని తిన్నెమీద పెట్టారు. చిన్నయ్య వెంకటాద్రిని తాకిచూచి తల వంచేశాడు. మూరంలో కారు హారన్ చప్పుడు. అందరూ ఆటు చూశారు]

1. అదిగో మంత్రి కారు!

2. పదండి! ఆపండి! అడ్డం పడండి!

3. పారిపోతుండాడు! పట్టుకోండి!

(దూరంనుంచి) ఆగండి! ఆగండి!

1. సత్యం!

2. సత్యంగారే!-

సత్యం : (వచ్చాడు) ఆగండి! మీరు మంత్రికోసం వెళ్ళి ప్రయోజనం లేదు. వెంకటాద్రి ఎక్కడ? (అందరి ముఖాలు దీనంగా మంచంవైపు తిరిగాయి.

ఆఁ—వెంకటాద్రి! (దగ్గరకెళ్ళి తాకి చూచి) వెంకటాద్రీ!-(తల వంచేశాడు) చిన్నయ్యా! నా పాకలో వున్న జెండా పట్టుకురా! (చిన్నయ్య వెళ్ళిడు.) ఇదిగో—ఆనందయ్య నాకు వ్రాసిపంపిన జాబు! మీరందరూ వినవచ్చు:—

సత్యానికి—

చెప్పుడు మాటలువిని కొన్ని చేశాను, స్వయంకృతాలు కొన్ని. అన్నీ పొరబాట్లే. తొందర పని మీద వెళ్తున్నాను. మళ్ళానచ్చి అన్నీ విచారిస్తాను. క్షమించాలి, వెంకటాద్రికి నా నమస్కారాలు!

—ఆనందం.

(ఆ జాబు వెంకటాద్రి కళ్ళకద్దుకొని పెట్టాడు. చిన్నయ్య తెచ్చిన జెండా తలవైపు పెట్టాడు. పైనున్న పంచె వెంకటాద్రికి కప్పినాడు)

పదవులు, పార్టీలు ఎరగని నిర్మల ప్రజాసేవకుడు!

మనకు ధృవతార!

మనల్ని విడిపోయాడు!

(అందరూ అతని పాదాలు కళ్ళకద్దుకొని వెళ్తున్నారు. సత్యంకూడా.)

కేవలం నిశ్శబ్దం, ప్రశాంతత.

(తెర వ్రాలుతుంది.)

www.vaaradhionline.com

www.vaaradhionline.com

www.vaaradhionline.com

www.vaaradhionline.com

www.vaaradhionline.com